7-8Pg1exHMNWJQE.qxd:7-8Pg1exHMNWJQE.qxd 1/1/02 6:56 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 189 పేజీలు: 12 వెల: 6.50

బ్రిటన్‌లో నిరసనలు.. భారతీయులకు
## కేంద్రం సూచనలు
5లో

## ట్రంప్‌ను చిక్కుల్లోకి నెట్టిన బహుమతులు

# వర్కింగ్ హబ్‌గా ఎపి

## లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పారదర్శక పాలన


## నేర పరిశోధనలో సిసి కెమెరాలు కీలక పాత్ర

### క్షేత్రస్థాయి నుంచి అందరూ భాగస్వాములు కావాలి: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర అభ్యున్నతిలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత అధికారుల వరకు కీలక భాగస్వామ్యం తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేసారు.ప్రభుత్వం అమలు చేస్తామన్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ఉద్యోగులు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలన్నారు.శాంతి భద్రతల అంశంలోను, భూముల దురాక్రమణ, వైద్యం, విద్యా,జలనవరుల అంశాల్లో అత్యంత శ్రద్ధను చూపిస్తూ దృష్టి పెట్టాలన్నారు.'ఎక్స్' వేదికగా ఆయన వివిధంశాలపై తన స్పందన వ్యక్తం చేసారు.ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై కలెక్టర్లతో సమీక్షించిన విషయాన్ని వెల్లడించారు.నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.నేరపరిశోధనలో సిసి కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయి. లా అండ్ ఆర్డర్ అంటే తనకు గౌరవమని,తాను తప్పు చేయను, చేయనివ్వను, మొదటి నుండి తాను ఇదే అనుసరిస్తున్నానన్నారు. ఆయా అంశాలపై అప్పటికప్పుడు స్పందించేందుకు తగిన సాంకేతిక మనం వినియోగించుకోవా లన్నారు. ఎపిని వర్చువల్ వర్కింగ్ హబ్‌గా మారుద్దాం అని సూచించారు.5 ఏళ్ల క్రితం వందలకోట్లు ఖర్చు చేసి 15000కెమెరాలను ఏర్పాటు చేశాం.డేటా సేకరణ కోసం కంట్రోల్ రూమ్‌లుపెట్టాం. జిల్లాల్లోకూడా కంట్రోల్ రూమ్‌లు పెట్టాం. ఎక్కడ వేసినవి అక్కడ వదిలిపెట్టారు. జిల్లాలకు వెళ్లాల్సిన సాఫ్ట్ వేర్‌లు అక్కడికి వెళ్లనీయకుండా పై డేటా సెంటర్‌లో పెట్టారు. అక్కడికి వెళ్లిన తర్వాత డేటాను కలెక్టర్, ఎస్పీలు వినియోగించుకొని సెంట్రల్ సర్వర్‌కు ఇంటిగ్రేట్ చేస్తే ఏది కావాలన్నా సర్వీస్ చేయవచ్చని ఆరోజు ముందుకు వెళ్లాం. డిపార్ట్‌మెంట్‌లో ఎవ్వరు కూడా డిజికి సమాచారం ఇచ్చే పరిస్థితిలో లేరు. లా అండ్ ఆర్డర్ కరెక్ట్ గా ఉంటేనే గుడ్ గవర్నెన్స్, కలెక్టర్, ఎస్పీ వెళ్లి చూస్తే ప్రైవేట్ ఇళ్లలో వందల కొద్ది ఫైళ్లు పెట్టుకుని సెటిల్‌మెంట్లు చేశారు. ఎమ్మార్వో సంతకాలను కూడా ఫోర్జరీలు చేసేశారు. 22 ఏ చుక్కల భూముల విషయంలో అక్రమాలు చేశారు సెటిల్ మెంట్‌కు వస్తే 22 ఏ తొలగించడం, లేదంటే 22ఏ పెట్టడం జరిగింది.

లా అండ్ ఆర్డర్ సక్రమంగా ఉంటే సమర్థవంతమైన ప్రభుత్వం ఉన్నట్లు. లిక్కర్ పాలసీపై అధ్యయనం చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యం, రాష్ట్ర భవిష్యత్ గురించి ఆలోచించి కొత్త పాలసీ తీసుకొస్తున్నాం. నేషనల్, ఇంటర్నేషనల్ సహా అన్ని రకాల లిక్కర్ బ్రాండ్లను ఎపిలోకి అనుమతిస్తున్నాం. అన్ని బ్రాండ్లు అందుబాటులోకి వస్తే >>2



# బంగ్లాదేశ్ పార్లమెంట్ రద్దు

## తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

### జైలు నుంచి విడుదలైన మాజీ ప్రధాని ఖలీదా జియా

**ఢాకా, ఆగస్టు 6:** బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి వెదొలగి దేశాన్ని వీడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దేశ పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ప్రకటించారు. దీంతో దేశంలో త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. 'త్రివిధ దళాల అధిపతులు, పలు రాజకీయ పార్టీల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యమ నాయకులతో అధ్యక్షుడు షహబుద్దీన్ చర్చలు జరిపారు. అనంతరం ఏ యేడాది జనవరిలో ఎన్నికైన పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు' అని అధ్యక్ష కార్యాలయం ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేగాక, ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్, మాజీ ప్రధాని ఖలీదా జియా కూడా జైలు నుంచి విడుదలైనట్లు ఈ ప్రకటనలో వెల్లడించారు. ఇక, ఆందోళనల నేపథ్యంలో జులై 1 నుంచి ఆగస్టు 5 వరకు అరెస్టయిన వారిని విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు అధ్యక్ష కార్యాలయం తెలిపింది. ఇప్పటికే చాలా మందిని జైలు >>2

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు నోటిఫికేషన్

### 13వరకు నామినేషన్ల స్వీకరణ, 14 నుంచి 16వరకు నామినేషన్ల ఉపసంహారణ

### 30న పోలింగ్

### సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 13 వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 14 నుంచి 16వరకు నామినేషన్లు ఉపసంహారణ, నెల30న పోలింగ్ జరుగుతుంది, సెప్టెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపడతారు.విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఉన్న చెన్నుబోయిన వంశీకృష్ణ వైకాంగ్రెస్ నుంచి జనసేన పార్టీలో చేసారు. వైకాంగ్రెస్ ఆయనపై చేసిన ఫిర్యాదుతో మండలి చైర్మన్ మోషేన్‌రాజు వంశీపై అనర్హత వేటు వేసింది.

దాంతో విశాఖ స్థానిక సంస్దల ఎమ్మెల్సీ స్థానానికి ఉప ఎన్నిక నిర్వహిస్తున్నారు. వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణను ఇక్కడ నుంచి పోటీకి దింపుతున్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ ఇప్పటికే ప్రకటించారు.కూటమి అభ్యర్థి ఎవరన్నది ఇంకా నిర్ణయం కాలేదు. సిఎం చంద్రబాబు కూటమి పక్షాలతో చర్చించి అభ్యర్దిని ప్రకటించే అవకాశం ఉంది.



దివ్యాంగుడినుంచి వినతిపత్రం అందుకుంటున్న మంత్రి లోకేష్

# 'ప్రజా దర్బార్'తో భరోసా

## మంత్రి లోకేష్‌కు ఫిర్యాదుల వెల్లువ

**మంగళగిరి,ఆగస్టు 6,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో ఏ ఒక్కరిని కదిలిం చినా కష్టాలు, కనీ ళ్లే ఎదురవుతున్నాయి.విధ్వంస పాలనలో తాము ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లభించక ప్రజలు ఎంతో ఆవేదన చెందారు.కూటమి ప్రభుత్వం రాగానే 'ప్రజాదర్బార్' ద్వారా తొలి నుంచీ విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వారికి అండగా నిలుస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో 21వ రోజు 'ప్రజాదర్బార్'కు ప్రజల నుంచి విన్నపాలు వెల్లువెత్తాయి.తమ భూములు కబ్జాకు గురయ్యా యని,ఏ ఆధారం లేని తమకు శాశ్వత నివాసం కల్పించాలని,గత ప్రభుత ంలో అర్హత ఉన్నా వృద్ధాప్య, వితంతు,వికలాంగ,పెన్షన్ తొలగించా రని, అనారోగ్యంతో బాధపడుతున్న తమకు వైద్య సాయం అందించాలని,వివిధ వృత్తి,వ్యక్తిగతమైన సమస్యలను పరిష్కరించాలంటూ బాధితులు మంత్రిని కలసి విన్నవించారు. సమస్యల సత్వర పరిష్కారానికి నారా లోకేష్ భరోసా ఇవ్వడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళగిరి నియోజకవర్గం ఆత్మకూరులోని శ్రీనివాసకాలనీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నారా లోకేష్‌ను కలిశారు. 25ఏళ్లక్రితం ఉడా ఆమోదం పొందిన లే అవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేశామని,ఆ లేఅవుట్లలో రోడ్డు,డ్రైనేజీ తాగునీటి వసతి లేక ఇబ్బందులు పడుతున్నామని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని విజ్ఞప్తిచేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తన తండ్రికి పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లికి చెందిన ఎస్.నవ్య భారతి మంత్రి లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు.భర్త చనిపోయిన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని దుగ్గిరాల మండలం చుక్కపల్లి వారి పాలెంకు చెందిన మంద్రు కుమారి మంత్రిని కలసి కోరారు.నిరుపేదలైన తమకు సొంతిల్లు లేదని,టిడ్కో ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లికి చెందిన జయలక్ష్మి లోకేష్‌ను కలసి విజ్ఞప్తిచేశారు. 2016- 18మధ్య పిజీ పూర్తిచేసిన తనకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక సర్టిఫికేట్లు కాలేజీలోనే నిలిచిపోయాయని, సర్టిఫికేట్లు అందేలా చర్యలు తీసుకోవాలని విజయవాడ వాంబే కాలనీకి చెందిన కె.మాధవి విజ్ఞప్తి చేశారు.ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.



ఫిజీ పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆదేశ అత్యున్నత పురస్కారం అందజేస్తున్న దేశ అధ్యక్షుడు రతు విలియమ్ వైవలిలీ

# రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఫిజీ అత్యున్నత పౌరపురస్కారం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 :** ఫిజీ దేశ అత్యున్న పౌర పురస్కారమైన 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజ్జీని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు రతు విలియమ్ మైవలిలీ కటోనివేర్ ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. ప్రస్తుతం ఫిజీ దేశ పర్యటన ఉన్న ఆమె ఈ అవార్డును అందుకున్నట్లు రాష్ట్రపతి కార్యాలయం అధికారిక ఎక్స్‌లో పేర్కొంది. ఫిజీ పార్లమెంటును ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ, ఫిజిని బలమైన సంపన్నమైన దేశంగా మార్చేందుకు భారత్ అండగా నిలుస్తుందన్నారు. దీంతో రెండు దేశాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ఫిజీ పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడిన మాటలను గుర్తు చేశారు. ద్వీపదేశమైన ఫిజీలో భారతదేశ రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి.

అంతకు మందు గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించిన భారతీయ సోలరైజేషన్ ఆఫ్ స్టేట్ రెసిడెన్స్ ప్రాజెక్టు పురోగతి ముర్ము పరిశీలించారని రాష్ట్రపతి కార్యాలయం వెల్లడించింది. ముర్ము ఫిజీ పర్యటన అనంతరం న్యూజీలాండ్, తిమోర్ లెస్టేలలో పర్యటించనున్నారు.

## జమాన్ గురించి హసీనాను ముందే హెచ్చరించిన భారత్

5లో



మంగళవారం డిప్యూటీ సిఎం పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైఎస్సార్సీ కార్పొరేటర్లు

# జనసేన పటిష్టతపై ఫోకస్

## పార్టీలో చేరిన కార్పొరేటర్లతో డి.సిఎం పవన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల్లో తనకు వ్యక్తిగతంగా ఎవ్వరు శత్రు వులు లేరని డిప్యూటీ సిఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు.ప్రభుత్వ కార్యక్రమాలు అలవాటై రాజకీయ కార్యక్రమాలు కొత్తగా కన్పిస్తున్నాయి.జనసేన పటిష్టత, నిర్మాణంపై ఇక దృష్టి పెడతానని తెలిపారు. విశాఖపట్టంలోను వైఎస్సార్ కాంగ్రెస్‌కు గట్టి దెబ్బతగిలింది.ఆ పార్టీకి చెందిన అయిదుగురు కార్పోరేటర్లుతో పాటు పలువురు నేతలు మంగళవారం జెఎస్పీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు.వారందరిని కండువా కప్పి పార్టీలోకి పవన్ కల్యాణ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన మంచి విజయాలను సాధిస్తుందన్న దీమాను వ్యక్తం చేసారు.

నేను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఇదే తొలి రాజకీయ చేరికల కార్యక్రమన్నారు. నాకు ఇష్టమైన వైజాగ్‌తో మొదలైంది.ఇటీవల ప్రభుత్వ కార్యక్రమాలు అలవాటై పోయాయి.ప్రజలతో నేరుగా ఇంట్రాక్ట్ అవుతున్నాం, రాజకీయ సమా వేశాలు కొత్తగా అనిపిస్తాయి. మన రాష్ట్రం బాగుం డాలన్నారు.విభజన తరువాత నుంచి రాష్ట్రం ఆర్థికంగా నిలద్రొక్కుకోవాలనే ఉద్దేశంతో మనం నిలబడ్డామన్నారు.మనతో భావసారుప్యం ఉన్న టిడిపి, బిజెపిలతో కలిసి ప్రయాణం >>2



# భద్రతపై జగన్ డ్రామా

### - హోంమంత్రి అనిత

**విజయవాడ, ఆగస్టు 6, ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి నిబంధ నలను అనుసరించి సరిపడా భద్రతను కల్పిస్తు న్నామని హోంమంత్రి వంగలపూడి తెలిపారు. జగన్‌కు 980 మందితో భద్రత అవసరమా? అని ప్రశ్నించారు. మంగళవారం టిడిపి కార్యాల యంలో ఆమె ప్రజలనుంచి అభ్యర్దన పత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా,వ్యక్తిగత భద్రతపై రాజకీయ లబ్ది కోసమే జగన్ హైకోర్టులో పిటిషన్ వేసారన్నారు. తనకు వచ్చిన >>2

## రెవెన్యూ కార్యాలయాల భద్రతపై దృష్టి పెట్టాలి

### రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా



**విజయవాడ, ఆగస్టు6, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూ కార్యాలయాలపైన,రికార్డుల భద్రతపైన దృష్టి పెట్టాలని రెవెన్యూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా అన్నారు. కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి అందుతున్న ఈ భూ వివాదాల అర్జీల పరిష్కారానికి కలెక్టర్లందరూ మొదటి ప్రాధాన్యమివ్వాలని కోరారు.. గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో భూ వివాద సంబంధిత ఫిర్యాదులు, అర్జీలు వచ్చేవి కావని తెలిపారు. అంటే గత ఐదేళ్లలో ఏదో తప్పు జరిగిందనే అభి ప్రాయం ఇది కలిగిస్తోందని, ఇప్పుడు ఆ ఫిర్యా దులన్నీ పరిష్కరించాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు.

చాలా చోట్ల అసైన్డ్ భూములు, ఇనామ్ భూముల విషయంలో అక్రమాలు జరిగాయి, గత ఐదేళ్ల లో తమ భూమిని కబ్జాచేశారని దౌర్జన్యంగా ఆక్రమించు కున్నారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి కుప్పలు తెప్పలుగా వస్తున్నాయని చెప్పారు.చాలా చోట్ల డి పట్టాలను కూడా గిఫ్ట్‌గా ఇచ్చేశారని వీటన్నిటిపైనా విచారణ జరిపి రికార్డులు పునఃపరిశీలించాలన్నారు. తిరుపతి, చిత్తూరు, కడప, అన్నమయ్య, ప్రకాశం, సత్యసాయి జిల్లాల్లో ఇలాంటి >>2

## ఖలీదాజియాకు అధికార పగ్గాలు?

5లో



### అధికార పార్టీ అరాచకాలను

# ధైర్యంగా ఎదుర్కొందాం

### - మాజీ సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ కుటిల,హింసాత్మక రాజకీయాలను ధైర్యంగా ఎదుర్కొందామని వైఎస్సార్సీ అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులకు తెలిపారు.ఎవ్వరు అధైర్యపడవద్ద మీతో నేను ఉంటానన్నారు. బెంగళూరు నుంచి మంగళవారం ఉదయం ఆయన ప్రత్యేక విమానంలో విజయ వాడ విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన నేరుగా రైజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎన్టీఆర్ జిల్లా నవాబుపేటకు చెందిన పార్టీ నేత గింజుపల్లి శ్రీనివాస్‌ను పరామర్శిం చారు. వైఎస్సార్‌కుటుంబానికి సన్నిహితంగా ఉండే కుటుంబానికి చెందిన గింజుపల్లి శ్రీనివాస్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ >>2



మంగళవారం హిమాచల్ ప్రదేశ్‌లో వరదబాధితులను పరామర్శిస్తున్న ఎంపీ కంగనా రనౌత్

# జనసేన పటిష్టతపై ఫోకస్

>>సాధించాం. ఎన్ని ఇబ్బందులు పెట్టినా అనుహ్య ఫలితాలు సాధించామన్నారు. వైకాంగ్రెస్ పార్టీ, జగన్‌తో నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు. ఇది చాలా సందర్భాల్లో చెప్పాను, ఒక్కోసారి నేతలు మాట్లాడే విధానం, నమ్ముకున్న వారికి నష్టం చేస్తాయన్నారు. జనసేన మీ అందరికి బలాన్నిచ్చి ఎదగాలని కోరుకునే వాతవరణం కల్పిస్తుందన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. అందుకు మీరంతా సహకరించాలన్నారు. విశాఖలో కాలుష్యం సమస్య చాలా ఎక్కువగా ఉందన్నారు. దీని నివారించేందుకు మీరంతా బాధ్యతతో పనిచేయాలన్నారు. విశాఖ కాలుష్య నియంత్రణకు త్వరలో కార్యచరణ ప్రారంభిస్తామన్నారు. జనసేన ఒక నిబద్ధతతో కూడిన పార్టీ. ప్రజలకు చేసిన ప్రతి వాగ్దానం అమలు చేయాలన్నది తమ లక్ష్యమన్నారు. కార్పోరేటర్లు పుర్రె పూర్ణశ్రీ, పెద్దిశెట్టి ఉషశ్రీ, కంటిపాము కామేశ్వరి, ఆళ్ళలీలావతి, భట్టు సూర్యకుమారి వైకాంగ్రెస్ నుంచి పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వారిలో ఉన్నారు.

# వర్కింగ్ హాబ్‌గా ఎపి

>> మద్యం అక్రమ రవాణా తగ్గుతుంది. విజిబుల్ పోలీసింగ్ ఇన్ విజుబుల్ పోలీస్ అనే విధానం ఉండాలి. ప్రజాసమస్యల పరిష్కారం మీద ఒక యాప్ తీసుకొస్తున్నాం. పాఠశాలల్లో ఎక్కడా ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యా నాణ్యత దెబ్బతినకూడదు. ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయో అన్నింటికీ వాలంటీర్లను తీసుకోండి. మొదట అందరూ పాఠశాలకు రావడం నేర్చుకుంటే ఆ తర్వాత ప్రభుత్వ బడులకు తీసుకురావడం ఎలా అనేది ఆలోచించొచ్చు. విద్యార్థులకు శాశ్వత అకడమిక్ నంబరు ఇచ్చేలా చూడాలి అని తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పాం. ప్రస్తుతం వర్చువల్ ఉద్యోగాలకు డిమాండ్ ఉంది. ప్రైవేటు వ్యక్తుల నిర్వహణలో వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలి. నైపుణ్యాలు అందించి మరో స్థాయికి ఉద్యోగులను తీసుకెళ్తే అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలి. తద్వారా 5-10 లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. దేశంలో ముఖ్యమైన 100మందిని పిలిచి ముందు వర్క్ షాపు పెడదాం. అందరూ ఆమోదం తెలిపిన తర్వాత పాలసీ తయారుచేద్దాం. త్వరలోనే శాఖలతో స్పష్టత తీసుకొని పోలీసులకు ఏమేం కావాలి. ఇతర శాఖలకు ఏమేంకావాలి అనేది చెబితే ప్రపంచం మొత్తం యూజర్ అప్లికేషన్స్ అన్నీ తెప్పిస్తాం. లేకపోతే దాన్ని ఇన్నోవేట్ చేసుకుంటూ ముందుకు పోదాం. ఇది నిరంతర ప్రక్రియ. ఇప్పుడున్న కెమెరాలు ఎంత వరకు ఉపయోగపడతాయి? అని పరిశీలించాక కొత్త కెమెరాలు తీసుకొస్తాం. రెడ్ లైట్ వైలేషన్ డిటెక్షన్, రాంగ్‌వే, నో పార్కింగ్, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ డిటెక్షన్, ఫేషియల్ రికగ్నిషన్ సొల్యూషన్, క్రౌడ్ గ్యాథరింగ్, అబాండన్ ఆబ్జెక్ట్, లైటరింగ్, జోన్ మానిటరింగ్, ఫెయిన్ సీర్వయలెన్స్ తదితర ఘటనలన్నీ రికార్డింగ్ చేయాలి. పాట్ హోల్స్‌ను కూడా రికార్డింగ్ చేయగలగాలి. రోడ్ల మీద మొక్కలకు నీళ్లు పెట్టారా లేదా లేక మొక్కలు ఎండిపోతున్నాయా అన్న దాన్ని కూడా రికార్డింగ్ చేయాలి. స్ట్రాటజిక్ లోకేషన్‌లలో ఈ కెమెరాలు పెట్టాలి. అనలిటిక్స్‌ను తయారుచేయాలి. రెవెన్యూ పోలీసింగ్ వ్యవస్థతో జాయింట్ మీటింగ్ పెట్టాం. ఐదేళ్లలో జరిగిన ల్యాండ్ రికార్డ్సుపై చర్చించాం. వారు అనేక అంశాలు ప్రస్తావించారు. భూ సమస్యల విషయంలో ప్రజల్లో చాలా తీవ్ర అసంతృప్తి, ఆందోళన ఉన్నాయి, ఎపిలో ల్యాండ్ రికార్డ్సు వెల్ సెటిల్డ్ అంశం. బ్రిటిష్ రూల్‌లో చాలా సిస్టమెటిక్‌గా ల్యాండ్ రికార్డులు మెయింటెన్ చేశారు. రెవెన్యూ కలెక్టర్‌గా ఉన్నప్పుడు ల్యాండ్ రికార్డులే ఫస్ట్ డ్యూటీగా ఉండేది. ఆ తర్వాత అడ్మినిస్ట్రేషన్, వెల్ఫేర్ వచ్చింది. ఎప్పుడో రద్దు చేసిన ఇనామ్ ల్యాండ్స్, ఎస్టేట్ ల్యాండ్స్ అవి గవర్నమెంట్‌కు రావాల్సినవి. కానీ కొత్త చట్టాలను వక్రీకరించి పట్టాలు ఇచ్చే పరిస్థితి వచ్చింది. పుంగనూరులో 950 ఎకరాలు ఇచ్చే పరిస్థితి వచ్చింది. మదనపల్లి ఫైల్స్ ఒక కేస్ స్టడీ. మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీస్ షార్ట్ సర్క్యూట్ అయి ఫైర్ యాక్సిడెంట్ అయిందంటూ చాలా తేలికగా తీసుకుంటున్నారు. అలా అయితే ఇన్వెస్టిగేషన్‌తో పనేముంది అన్నారు.



మంగళవారం పార్లమెంట్ ఆవరణలో బీమా ఉత్పత్తులపై జిఎస్‌టిని రద్దు చేయాలని కోరుతూ జరిగిన నిరసన ప్రదర్శనలో ఇండియాకూటమి నేతలతో రాహుల్ గాంధీ

# భద్రతపై దృష్టి పెట్టాలి

>> వివాదాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ జిల్లాల్లో భూ వివాదాలు పరిష్కరించడానికి డిప్యూటీ కలెక్టర్ నేతృత్వంలో ఒక కమిటీ వేసి పరిష్కరించాలన్నారు. ముందుగా ఈ జిల్లాల్లో ఒక మండలాన్ని ఎంపిక చేసుకుని ఈ కమిటీ అక్కడ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ఈ ఫిర్యాదులను పరిష్కరించాలని, నెల రోజుల్లోపు ఇది పూర్తి కావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లపైన ఎంతో నమ్మకంతో ప్రజలు అర్జీలు ఇవ్వడానికి వస్తారని, వాటి పరిష్కారమే తమ ప్రథమ కర్తవ్యంగా కలెక్టర్లు పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వ పనితీరుకు ప్రతీకగా నిలుస్తారని చెప్పారు. ప్రజలిచ్చే ఫిర్యాదులు పరిష్కరించకుండా ఉదాసీనత ప్రదర్శిస్తే వారిలో ప్రభుత్వం పట్ల నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించనప్పుడే ప్రజలు సచివాలయానికి, ప్రజా ప్రతినిధులు, మంత్రులు చుట్టూ తమ సమస్య పరిష్కారం కోసం ప్రదక్షిణలు చేస్తుంటారని చెప్పారు. కలెక్టర్ కార్యాలయం అగ్ని ప్రమాద సంఘటన రెవెన్యూ కార్యాలయాల వద్ద భద్రతా వైఫల్యాలను తెలియజేసిందన్నారు. అక్కడ 56 సంవత్సరాల వీఆర్ ఏను రాత్రి పూట కాపలా ఉంచారని, అలాగే సీసీ కెమారాలు కూడా పనిచేయలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ కార్యాలయాలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు ఈ భద్రతాపరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగిన కలెక్టర్లు సమావేశంలో ప్రస్తావించిన అంశాలను ఆయన మీడియాకు విడుదల చేసారు.

## 'ఆల్ - ఖైద్గా పేరుతో బీహార్ సిఎంకు

# బాంబు బెదరింపు!

**పాట్నా,ఆగస్టు 6 :** బీహార్ సిఎం నితీష్‌కుమార్ కార్యాలయానికి బాంబు బెదిరింపు మెయిల్ పెట్టిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కార్యాలయాన్ని పేల్చివేస్తామని నిషిద్ధ ఉగ్రవాద సంస్థ 'అల్-ఖైద్గా పేరుతో అధికారులకు బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో పోలీసులు తనిఖీ చేయగా ఎటువంటి పేలుడు పదార్థాలు లభించ లేదు. దీనిపై కేసు నమోదు చేసుకొని మెయిల్ పంపిన వ్యక్తి కోసం గాలింపు చర్యలు చేపట్టగా అనుమానితుడిని కోల్‌కత్తాలో అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడిని గాలింపు చర్యలు చేపట్టగా అనుమానితుడిని కోల్‌కతాలో అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడిని బీహార్‌లోని బెగుసరాయ్‌కు చెందిన మొహమ్మద్ జాహిద్(51)గా గుర్తించారు. కోల్‌కత్తాలోని పాన్‌షాప్ నడుపుకుంటూ జీవిస్తున్నాడన్నారు. కాగా అతడు బెదిరింపు మెయిల్ ఎందుకు పంపాడనే విషయం ఇంకా తెలియరాలేదని, దీనిపై విచారణ కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. గత కొద్దికాలంగా దేశంలో బాంబు బెదిరింపు ఘటనలు ఎక్కువయ్యాయి. కాగా మెయిల్ ఆధారంగా దర్యాప్తు చేస్తుండగా ఓ ఇంట్లో భారీ మొత్తంలో బాంబు తయారీ సామాగ్రి లభ్యమైంది. ఈ కేసులో పవన్ మహ్తో అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. దీని వెనుక పెద్ద కుట్ర దాగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తం చేశారు. కాగా తాజాగా బీహార్ సీంఎంఒకు బాంబు బెదిరింపు కాల్ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.

## దహనం చేస్తామని చెప్పి 190 శవాలు దాచేసిన సంస్థకు

# రూ.7.9 వేల కోట్ల ఫైన్

**వాషింగ్టన్, ఆగస్టు 6:** మృతదేహాలకు అంత్యక్రియలు చేస్తామంటూ స్థాపించిన ఓ సంస్థ పలువురి నుంచి భారీగా సొమ్ములు తీసుకుంది. చాలామంది తమ ఆత్మీయుల మృతదేహాలను సంస్థకు అప్పగించగా, వాటిని ఓ ఇంట్లో దాచేసి ఏదో బూడిద తెచ్చి అదే వారి చితాభస్మం అని చెప్పి పంచేసింది. ఈ విషయం బయటపడి బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సదరు సంస్థకు ఏకంగా రూ.7.9 వేల కోట్ల ఫైన్ విధించారు. అమెరికాలోని కొలరాడోలోని 'రిటర్న్ టూ నేచర్' అనే సంస్థకు కొలరాడో స్ప్రింగ్స్‌లో 2016లో ప్రారంభించారు.

దీనిని 2021లో జాన్, క్యారీ హాల్‌ఫోర్డ్‌లు కొనుగోలు చేశారు. ఆ తర్వాత ఈ సంస్థపై పలు కేసులు నమోదయ్యాయి. 2023 అక్టోబర్‌లో ఈ సంస్థ ప్రాంగణాన్ని తనిఖీ చేయగా 190 మృతదేహాలు కుళ్లిన స్థితిలో అధికారుల కంట పడ్డాయి. అక్కడి నుంచి వాటిని వేరేచోటుకు తరలించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. పరారీలో ఉన్న జాన్, క్యారీ హాల్‌ఫోర్డ్‌లను నవంబర్‌లో ఓక్లహామాలో అరెస్టు చేశారు. దీంతోపాటు బాధితుల కుటుంబాల నుంచి 1,30,000 డాలర్లు సొమ్ము వసూలు చేసినట్లు గుర్తించారు. వారిపై పన్ను ఎగవేత నేరాలు కూడా ఉన్నాయి. దీనికితోడు కొవిడ్ సమయంలో 9,00,000 డాలర్ల సహాయనిధిని కూడా వీరు దుర్వినియోగం చేసినట్లు గుర్తించారు. కార్లు, ఖరీదైన ట్రిప్పులకు ఈ సొమ్మును వెచ్చించినట్లు గుర్తించారు.

చివరికి క్రిప్టోల్లో కూడా పెట్టుబడులు పెట్టారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం బాధితుల బంధువు వేసిన సివిల్ కేసును విచారించి 950 మిలియన్ డాలర్ల ఫైన్ విధించింది. తమ వారి చితాభస్మంగా భావించి ఉంచుకొన్న ఆస్తికల విషయంలో బాధితు లను మానసిక క్షోభకు గురిచేసినందుకు ఈ మొత్తాన్ని ఫైన్‌గావిధించింది. నిందితులు చాలా మంది నుంచి వారి ఆత్మీయుల మృతదేహా లకు అంత్యక్రియలు చేస్తామని తీసుకొని వాటిని పక్కన పడేసి, చితాభస్మం కింద ఏదో బూడిదను వారికి ఇచ్చేవారు. చాలా మంది బాధితుల అది తమ ఆత్మీయులవే అనుకుని ఇంట్లో ఏళ్ల తరబడి భద్రపరచుకొన్నారు.

# భద్రతపై జగన్ డ్రామా

>> వినతుల్లో గత ప్రభుత్వ హయంలో జరిగిన భూదోపిడి, దాడులు, అక్రమాలపైనే పెద్ద సంఖ్యలో ఫిర్యాదులున్నట్లు తెలిపారు. జగన్ బాధితులు, పులివెందుల నుంచి ప్రజాదర్బర్‌కు వస్తున్నారని అనిత వెల్లడించారు. జగన్ భద్రత విషయంలో హైకోర్టును ఆశ్రయించడం ఆశ్యర్యం కలిగిస్తోందన్నారు.

సిఎంగా ఉన్నప్పుడు ఉన్నంత భద్రత ఇవ్వాలని అడుగుతున్నారు. అంత భద్రత ఎలా ఇస్తామన్నారు. భద్రత గురించి కోర్టులో పిటిషన్ వేసుకొండి. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేయడం తప్పు. కోడి కత్తి దాడి జరిగిందని ఐదేళ్ల తరువాత జగన్‌కు గుర్తొంచిందా? సిఎంగా జగన్ ఉన్నప్పుడు ఆ కేసును ఎందుకు పరిష్కరించుకో లేకపోయారు. ఎన్ని సార్లు కోర్టు విచారణకు పిలిచినా. ఏదో వంకతో హాజరు కాలేదు.

దీన్ని బట్టే ఆయనదంతా డ్రామా అని అర్థమవుతుంది. ప్రతిపక్ష హోదా కావాలంటే పది శాతం అసెంబ్లీలో సీట్లు ఉండాలనే విషయం జగన్‌కి తెలియదా? అని నిలదీసారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత అరెస్టు!

**తిరువనంతపురం,ఆగస్టు 6:** ఆర్థిక మోసం కేసులో పద్మశ్రీ అవార్డు గ్రహీత అరెస్టయిన ఘటన చోటు చేసుకుంది. కేరళకు చెందిన వ్యాపారవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత సుందర్ సి.మీనన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆర్థిక మోసం కేసులో ఆయనపై ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు. కోర్టు రిమాండు అనంతరం జైలుకు తరలించినట్లుపేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పలు సంస్థలకు డైరెక్టర్‌గా వ్యవహరించే సుందర్ సి. మీనన్, మరికొందరు తమ సంస్థల పేరుపై 62 మందికిపైగా ఇన్వెస్టర్ల నుంచి రూ.7.78 కోట్ల డిపాజిట్లు తీసుకొని, స్కీమ్ మెచ్యురిటీ వ్యవధి తర్వాత డబ్బులు చెల్లించకుండా మోసం చేశారని ఆరోపించారు. కాగా వివిధ సెక్షన్ల కింద 18 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. క్రైమ్ బ్రాంచ్ అధికారులు కేసును దర్యాప్తు చేస్తారని పేర్కొన్నారు. కాగా సుందర్ సి. మీనన్ 2016లో పద్మశ్రీ అవార్డు అందుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
తదియ రా.10.06
పుబ్బ రా.8.29
వర్జ్యం తె.4.37-6.25
దు.ఉ.11.56-12.47
శుభసమయం : ఉ.9.15-9.40,
సా.6.00-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఊహించని విధంగా ఆహ్వానాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**వృషభం :** సంతానం నూతన అవకాశాలు పొందుతారు. తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి.

**కర్కాటకం :** రుణబాధలు ఎక్కువై చికాకులు పెడతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** వాహనాలు, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు. కీలకనిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు సోదరుల సాయంతో పరిష్కరించుకొంటారు. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ప్రయాణాలు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్త్రాలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

# బంగ్లాదేశ్ పార్లమెంట్ రద్దు

>> నుంచి విడుదల చేసినట్లు పేర్కొంది. పార్లమెంట్ రద్దుతో త్వరలోనే దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ నేతృత్వంలో ఈ ప్రభుత్వం ఏర్పడనుంది. కొద్ది నెలల్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.

ఈ యేడాది జనవరిలో జరిగిన ఎన్నికలను బిఎన్‌పి, దాని మిత్రపక్షాలు బహిష్కరించిన సంగతి తెలిసిందే. తీవ్ర ఆందోళనల నడుమ జరిగిన ఆ ఎన్నికల్లో షేక్ హాసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌పార్టీ మరోసారి విజయం సాధించింది. దీంతో ప్రధానిగా హాసీనా బాధ్యతలు చేపట్టారు. అయితే, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారాయి. ఈక్రమంలోనే ఆమె రాజీనామా చేయాలని సైన్యం అల్టిమేటం ఇచ్చింది. దీంతో పదవి నుంచి దిగిపోయిన హాసీనా దేశాన్ని వీడారు. లండన్‌లో ఆమె ఆశ్రయం కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె భారత్‌లోనేఉన్న సంగతి తెలిసిందే.

**బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారుడిగా నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్**

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశం ఏకంగా ప్రధానమంత్రి పీఠానికే ఎసరు పెట్టింది. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హాసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్రమంలోనే సైనిక నియంత్రణలోకి వెళ్లిన బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. కొత్త ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడిగా నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్‌ను నియమించనున్నట్లు తెలుస్తోంది. నూతన ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడిగా మహమ్మద్ యూనస్‌ను నియమించాలంటూ నిరసనలు చేస్తున్న విద్యార్థి సంఘాల సమన్వయకర్తలు ప్రతిపాదన తీసుకొచ్చారు. దీనిపై సైనికాధిపతి జనరల్ వకార్-ఉజ్-జమాన్ నిరసన నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. కాగా.. హింసాత్మకంగా మారిన బంగ్లాదేశ్‌లో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. షేక్ హాసీనా దేశాన్ని వీడిన అనంతరంసైనికాధిపతి జనరల్ వకార్-ఉజ్-జమాన్ నేతృత్వంలో అక్కడ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. షేక్ హాసీనా రాజకీయ శరణార్థిగా యుకెలో ఆశ్రయం కోరినట్లు తెలుస్తోంది.

**యుకె ఆశ్రయం ఇచ్చేదాకా.. భారత్‌లోనే షేక్ హాసీనా!**

రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనతో బంగ్లాదేశ్‌లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ ప్రధాని షేక్ హాసీనా ప్రస్తుతం భారత్‌కు రాగా మరి కొంతకాలం ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హాసీనాకు భారత ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. షేక్ హాసీనా రాజకీయ శరణార్థిగా యుకెలో ఆశ్రయం కోరినట్లు సమాచారం. దీనిపై బ్రిటన్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో యుకె ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు ఆమె భారత్‌లో ఉండేందుకు న్యూఢిల్లీలో తాత్కాలిక అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో హాసీనాకు భారత్ సంస్థాగతంగా పూర్తి సహకారం అందించింది. హాసీనా సోదరి రెహానా యుకె పౌరురాలు. ఆమె కుమార్తె తులిప్ సిద్దిఖీ ప్రస్తుతం లేబర్ పార్టీ తరఫున పార్లమెంట్ సభ్యురాలిగా ఉన్నారు. ఈ క్రమంలోనే హాసీనా బ్రిటన్ ప్రభుత్వాన్ని ఆశ్రయం కోరినట్లు తెలుస్తోంది.

# ధైర్యంగా ఎదుర్కొందాం

>> సామినేని ఉదయభానుకు కీలక అనుచరునిగా ఉన్నారు. పాతకక్షల కారణంగా టిడిపికి చెందిన కొంత మంది ఆయనపై హత్యాయత్నం చేసారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్ రెండు కాళ్లు దెబ్బతిన్నాయి. దాంతో ఆయన విజయవాడ రైజ్ ఆస్పత్రిలో చేర్చారు. ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్న శ్రీనివాస్ విషయం తెలుసుకున్న జగన్ బెంగుళూరు నుంచి వస్తునే శ్రీనివాస్‌ను పరామర్శించారు. టిడిపి దాడులకు బెదిరిపోవద్దని, ప్రతీకార చర్యలు వద్దని ఈ సందర్భంగా ఆయన జగన్ వ్యాఖ్యానించారు. అత్యంత దారుణంగా మన పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యలు జరుగుతున్నాయి. పోలీసు స్పందించడంలేదు. ప్రభుత్వం ఘటనలకు వక్ర భాష్యం చెబుతుంది. ప్రజలమధ్యకు వెళ్దాం అన్నారు. తరువాత ఆయన తాడేపల్లిలోని తన నివాస గృహానికి చేరుకున్నారు. తరువాత జగన్ క్యాంపు కార్యాలయంలోనే ఏర్పాటు చేసిన వైఎస్సార్సీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యాలయం నుంచి పార్టీ కార్యకలపాలను జగన్ నిర్వహిస్తారు. అక్కడనుంచే ప్రజలకు పూర్తి అందుబాటులో జగన్ ఉంటారు. జగన్ రేపు నంద్యాల వెళ్తారు. అక్కడ హత్యకు గురైన వైఎస్సార్సీ నేత సుబ్బారాయుడు కుటుంబాన్నిజగన్ పరామర్శిస్తారు.


THE GOVERNMENT OF BODOLAND
Results of 06/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 715335
2nd Prize Rs.7000/- 20896
3rd Prize Rs.3500/-
07158 16131 25517 27439 36320
48894 76621 83870 87278 92833
4th Prize Rs.200/-
1657 2185 3261 4007 4114
4232 4604 8064 9006 9057
5th Prize Rs.100/-
0813 0834 1551 2468 2985
4067 4476 4510 4742 4767
6th Prize Rs.50/-
0007 1949 3692 4942 6885 8775
0034 2026 3705 5055 6887 8946
0105 2208 3728 5311 6952 9012
0139 2444 3804 5318 7020 9093
0193 2454 4093 5355 7157 9197
0257 2470 4236 5368 7164 9446
0336 2741 4244 5713 7199 9462
0521 2746 4252 5950 7599 9533
0523 2803 4270 6016 7960 9671
0626 2835 4293 6060 8123 9698
1081 2961 4312 6164 8195 9723
1484 3040 4339 6213 8224 9796
1488 3374 4421 6302 8239 9811
1588 3577 4456 6346 8240 9901
1638 3619 4485 6411 8484 9971
1854 3649 4752 6721 8506
1876 3652 4810 6848 8709

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 131250
2nd Prize Rs.7000/- 05016
3rd Prize Rs.3500/-
02148 25958 39652 40146 47867
69139 69803 77120 93349 98348
4th Prize Rs.200/-
0358 0634 0816 1607 3548
4933 5228 7124 8462 9296
5th Prize Rs.100/-
0111 0242 2003 3573 4559
5330 6356 6370 7208 9211
6th Prize Rs.50/-
0013 1545 2479 4234 5954 8387
0031 1562 2512 4548 6233 8417
0316 1662 2702 4661 6575 8504
0451 1703 2803 4766 6617 8611
0458 1721 3050 4849 6619 8794
0493 1751 3372 4899 6674 8849
0598 1775 3391 5095 6720 8852
0604 1808 3479 5125 6983 8944
0637 1863 3505 5239 7034 8967
0931 1998 3558 5321 7158 9464
0998 2001 3561 5411 7197 9540
1050 2040 3571 5508 7430 9565
1123 2096 3589 5673 7453 9567
1222 2179 3843 5727 7684 9585
1354 2201 3977 5847 7709 9704
1359 2227 4006 5856 8018
1395 2450 4153 5883 8371

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 841238
2nd Prize Rs.7000/- 07857
3rd Prize Rs.3500/-
00313 03595 10867 15462 16211
17739 32969 50407 64036 69110
4th Prize Rs.200/-
2247 3248 3477 5189 5319
5325 7565 7987 8180 9501
5th Prize Rs.100/-
1382 3692 3935 4685 4761
4909 5068 5676 5912 6600
6th Prize Rs.50/-
0182 1343 3930 5249 6703 8527
0233 1622 3943 5336 6742 8570
0271 1625 4099 5376 6767 8596
0381 1760 4182 5381 6928 8717
0435 2179 4288 5562 6978 8811
0469 2200 4290 5800 7028 8943
0546 2402 4347 5850 7605 9160
0679 2412 4381 5931 7611 9257
0776 2451 4394 6055 7762 9263
0797 2655 4443 6086 7801 9522
0819 2757 4656 6129 7992 9605
0908 2787 4680 6193 8001 9752
1057 3090 4768 6230 8064 9816
1120 3247 4898 6248 8084 9848
1152 3327 5145 6287 8226 9951
1194 3505 5216 6390 8321
1195 3759 5235 6487 8436

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 228301
2nd Prize Rs.7000/- 25648
3rd Prize Rs.3500/-
16279 28300 33291 44768 53819
65933 88414 91676 92917 98031
4th Prize Rs.200/-
0196 2018 2108 3674 4546
4875 6430 7661 7852 8255
5th Prize Rs.100/-
2712 2963 3152 4031 5604
5722 6633 7978 9467 9917
6th Prize Rs.50/-
0035 1421 3731 5276 7012 9090
0061 1561 3787 5324 7203 9092
0107 1970 3904 5558 7219 9220
0135 2158 4161 5659 7249 9337
0322 2292 4259 5743 7294 9421
0505 2363 4295 5832 7350 9440
0528 2458 4346 5883 7516 9496
0628 2555 4356 5896 7560 9543
0803 2670 4379 5980 7973 9645
0824 2725 4406 6120 8019 9688
1047 2787 4572 6175 8119 9703
1069 2914 4584 6242 8197 9857
1128 2929 4593 6428 8693 9929
1157 3244 4594 6453 8905 9935
1158 3368 4606 6707 9039 9957
1328 3435 4827 6748 9065
1332 3518 5035 6756 9081

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 993830
2nd Prize Rs.7000/- 04906
3rd Prize Rs.3500/-
19176 25013 25442 30552 41295
50658 56376 74086 82721 92753
4th Prize Rs.200/-
0241 0708 0823 1475 2900
4568 5177 6273 7722 9236
5th Prize Rs.100/-
2157 2767 3905 4678 4698
6550 7423 7704 9418 9743
6th Prize Rs.50/-
0045 1765 3773 5341 7006 8573
0076 1846 3820 5393 7244 8674
0268 1847 3863 5499 7371 8779
0282 1880 3920 5646 7398 8833
0288 1926 3929 5743 7437 8948
0375 2398 3933 5767 7525 9044
0416 2486 4051 5807 7679 9172
0464 2532 4159 5936 7698 9193
0491 2609 4204 6155 7730 9331
0492 2646 4336 6218 7743 9356
0973 2699 4352 6505 7769 9400
1030 2953 4363 6757 8006 9404
1177 3099 4464 6801 8048 9789
1214 3147 4475 6837 8227 9815
1264 3229 4686 6865 8283 9856
1460 3552 4865 6924 8302
1576 3725 4934 7004 8426

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 215144
2nd Prize Rs.7000/- 84919
3rd Prize Rs.3500/-
01515 04769 08077 10496 12499
20931 31604 59701 70842 81909
4th Prize Rs.200/-
2488 4203 5212 5320 6268
6627 7634 8836 9174 9367
5th Prize Rs.100/-
0167 1010 3762 4553 4618
5241 5481 7632 8893 9417
6th Prize Rs.50/-
0043 1780 2878 4583 7059 8695
0079 1815 2960 4636 7102 8709
0133 1859 3007 4668 7107 8734
0274 1955 3211 4708 7180 8754
0359 1964 3379 4825 7207 9006
0440 2049 3517 5096 7356 9047
0882 2117 3580 5329 7357 9191
0964 2259 3793 5426 7484 9277
1060 2277 3906 5452 7589 9348
1221 2285 3943 5473 7944 9415
1364 2310 4244 5548 8006 9461
1439 2367 4307 5720 8109 9502
1527 2424 4317 5947 8208 9644
1600 2712 4423 5989 8222 9662
1607 2758 4512 6105 8382 9759
1644 2791 4554 6583 8518
1665 2811 4564 6679 8585

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 422495
2nd Prize Rs.7000/- 43662
3rd Prize Rs.3500/-
02843 22085 24394 25923 27957
43720 55363 64404 67969 91462
4th Prize Rs.200/-
0520 1581 3843 5274 5728
6201 6929 7254 8162 9560
5th Prize Rs.100/-
0086 1084 1708 1920 2905
3660 3847 6456 7757 8824
6th Prize Rs.50/-
0047 1233 2739 4151 5250 7117
0126 1268 2744 4303 5275 7229
0336 1343 2998 4387 5332 8059
0374 1436 3058 4390 5340 8069
0393 1629 3144 4399 5400 8742
0410 1894 3176 4462 5730 8792
0436 2003 3226 4495 5774 8891
0476 2070 3231 4599 5957 9012
0483 2262 3525 4928 6003 9034
0522 2365 3744 5004 6016 9086
0614 2424 3759 5135 6159 9461
0639 2428 3900 5164 6506 9465
0823 2467 3983 5181 6532 9622
0889 2518 4034 5182 6658 9904
1002 2526 4047 5193 6887 9960
1006 2590 4050 5220 6923
1089 2667 4134 5230 6979

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 543767
2nd Prize Rs.7000/- 17987
3rd Prize Rs.3500/-
01631 23511 26203 46806 47904
49951 53004 86861 87329 91654
4th Prize Rs.200/-
0316 2543 2770 4014 4479
4835 5642 6184 7639 8449
5th Prize Rs.100/-
1842 2078 2169 3379 4214
4543 4926 5443 7514 9559
6th Prize Rs.50/-
0026 1633 3948 5193 6799 8153
0078 1708 3978 5207 6803 8257
0215 2227 4013 5246 6930 8302
0337 2248 4031 5360 7141 8528
0421 2267 4087 5427 7263 8746
0425 2270 4230 5703 7264 8946
0465 2532 4263 5863 7389 9052
0546 2713 4489 5930 7550 9110
0822 2818 4548 6014 7584 9155
1005 3344 4562 6055 7625 9249
1040 3455 4771 6101 7644 9363
1317 3488 4808 6112 7682 9365
1360 3581 4883 6253 7752 9574
1427 3638 4923 6275 7821 9738
1467 3795 4943 6497 7978 9900
1522 3796 5064 6709 8029
1595 3869 5118 6725 8065

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 672713
2nd Prize Rs.7000/- 94252
3rd Prize Rs.3500/-
15154 15503 26592 37673 48373
48744 59494 61114 72186 83200
4th Prize Rs.200/-
2679 3104 3311 3560 4772
4809 6590 6900 7853 9802
5th Prize Rs.100/-
0457 1541 2680 3254 3680
3782 4824 4974 5223 5607
6th Prize Rs.50/-
0042 1125 2843 4730 6729 8631
0150 1196 2922 4739 6877 8783
0169 1425 2936 5108 6974 8855
0299 1546 2984 5111 7140 8990
0357 1675 3578 5287 7184 8994
0380 1741 3730 5308 7206 9051
0468 1805 3841 5441 7291 9409
0500 1985 3861 5461 7311 9429
0566 2030 3909 5736 7348 9499
0594 2049 4091 6042 7488 9732
0728 2096 4111 6140 7682 9753
0730 2111 4226 6290 7726 9812
0876 2479 4319 6294 7744 9898
0884 2503 4320 6475 8347 9930
0979 2575 4538 6486 8382 9939
0995 2711 4548 6630 8388
1012 2742 4654 6667 8574

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 469834
2nd Prize Rs.7000/- 93399
3rd Prize Rs.3500/-
14204 25340 25922 36696 47606
58144 58833 69515 71199 82788
4th Prize Rs.200/-
0324 2141 2529 4088 6488
8205 8365 8692 9126 9591
5th Prize Rs.100/-
1502 1773 1961 2176 4720
5359 7967 8158 8977 9106
6th Prize Rs.50/-
0204 1616 3591 4905 6090 8024
0209 1688 3665 4960 6151 8113
0219 1832 3670 5187 6231 8209
0245 1896 3731 5255 6326 8960
0246 1956 3781 5259 6501 8998
0381 2085 3816 5283 6539 9034
0509 2108 3835 5384 6613 9153
0711 2233 3907 5425 6867 9157
0948 2525 3958 5642 6901 9248
1092 2894 4003 5675 7176 9372
1135 2907 4163 5742 7184 9610
1198 3119 4228 5751 7274 9713
1257 3130 4275 5806 7451 9879
1346 3205 4631 5950 7498 9927
1382 3433 4654 5988 7749 9944
1556 3478 4732 6017 7873
1591 3492 4898 6046 7974

7-8Pg3exHMNWJQE.qxd:7-8Pg3exHMNWJQE.qxd 1/1/02 5:59 AM Page 1



# మదనపల్లి ఫైళ్ల దగ్ధం కేసులో పెద్దిరెడ్డి అయినా అరెస్టు తప్పదు

## - రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**తిరుపతి,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మదనపల్లి లోని రెవెన్యూకార్యాలయంలో ఫైళ్ళ దగ్ధం కేసులో ఎవరు పాత్రధారులో అందరికి తెలుసునని, ఆధారాలు బయటపడితే పెద్దిరెడ్డి అయినా అరెస్టవ్వక తప్పదని రాష్ట్రరవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పెద్దిరెడ్డి జైలుకెళ్ళకతప్పదని అన్నారు. 70ఏళ్ళ పెద్దిరెడ్డిని చూసి ఇప్పుడు ఎవరూ భయపడటం లేదని వ్యాఖ్యనించారు. అధికారంలో ఉన్నపుడు ఆయన చేసిన అన్యాయాలు, అక్రమాలు అంతాఇంతా కాదని, రెడ్‌బుక్‌లో పేర్లు తొలగించలేదని, మమ్మల్ని ఇబ్బంది పెట్టిన వారిని ఎవరినీ వదలిపెట్టబోమని మంత్రి ఘాటుగా స్పందించారు. ఎవరు ఎక్కడకు పారిపోయినా రాష్ట్రానికి పట్టుకు వస్తామని, పుంగనూరు నియోజకవర్గంలోని మూడు రిజర్వాయర్ల నిర్మాణంపై అధికారులతో చర్చిస్తామన్నారు. రిజర్వాయర్ల నిర్మాణం పేరుతో కోట్లరూపాయల ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తి పెద్దిరెడ్డి అన్నారు. గత ఐదేళ్ళులో జగన్ రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తీవ్రంగా ఆరోపించారు.తిరుపతి అలిపిరిలో మంగళవారం ఉదయం ఆర్టీసి డిపో ప్రాంగణంలో వెంకటగిరి డిపోకు చెందిన తిరుపతి-విజయవాడ మధ్యనడిచే రెండు ఆర్టీసి అద్దె ఎక్స్‌ప్రెస్‌బస్సులను మంత్రి ప్రారంభించారు. తిరుపతి నుండి రోజూ విజయవాడకు నూతన బస్సుసర్వీసులు నడుస్తాయన్నారు. ప్రతిరోజూ ఉదయం తిరుపతిలో 10.15 గంటలకు బయలుదేరుతాయని, విజయవాడలో ఉదయం 6గంటలకు మరొక బ స్సు బయలు దేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి టి.చెంగల్‌రెడ్డి, డిప్యూటీ సిటిఎం ఎం.భాస్కర్, డిసిఎంఇ నరసింహులు ,డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

# 8న టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం

**విజయవాడ,ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం ఈ నెల 8న సమావేశం ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు ,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పలు అంశాలు చర్చిస్తారు.రాష్ట్రంలో గత రెండు నెలలుగా పార్టీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు,అమలు చేసిన కార్యక్రమాలపై చర్చిస్తారు.దాంతో పాటు శ్వేత పత్రాల విడుదల అంశంలోను చర్చ జరుగుతుంది.విడుదల చేసిన ఏడు శ్వేత పత్రాల్లోని కీలక విషయాన్ని ప్రజల దగ్గరకు తీసుకుని వెళ్ళేందుకు తీసుకోవాల్సిన అంశంపై చర్చిస్తారు.ఇదే సమయంలో నామినేటెడ్ పదవులు, పార్టీ సంస్థాగత, వ్యవహారాలు, విశాఖ స్థానిక సంస్థల కోట ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చిస్తారు.సార్వత్రిక ఎన్నికల సందర్భంలో పొత్తుల నేపథ్యంలో ఎంఎల్ఏ పదవులు వదులుకున్న నేతలకు నామినేడ్ పదవుల్లో ఏ స్థాయి పదవిని కల్పించాలనే అంశాన్ని ఈ సమావేశంలో ప్రస్తావి స్తారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్,.దేవినేని ఉమామహేశ్వరరావు వంటి నేతలకు సంబంధించి ఏ పదవి కట్టబెట్టాలనే అంశంపై చర్చ జరిగే అవకాశం ఉందంటున్నారు. రాష్ట్రంలో టీడీపీ కార్యకర్తలపై జరిగే దాడుల గురించి సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.ఈ ఏడాది మహానాడు నిర్వ హించనందున పార్టీ పక్షాన ఆ స్థాయిలో విస్తృత కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందంటున్నారు.

# టీచర్లు మరుగుదొడ్ల ఫొటోలు అప్‌లోడ్ చేయాల్సిన పని లేదు :మానవ వనరుల మంత్రి లోకేశ్

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాలలో ఉపాధ్యాయులకు ఇకపై ఉదయాన్నే మరుగుదొడ్ల ఫోటోలు తీసి అప్‌లోడ్ చేయాల్సిన పని లేదని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి లోకేశ్ స్పష్టం చేసారు. ఆ విధానాన్ని ఆపేశామని యాప్ నుంచి ఆ ఆప్షన్‌ను కూడా తొలగించామని చెప్పారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి పోస్ట్ చేశారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను పిల్లలకు అందించాలని లోకేశ్ సూచించారు. క్రమశిక్షణ, ఉన్నత విలువలతో విద్యార్థులను తీర్చి దిద్దాలన్నారు. టీచర్ల సమస్యలన్నింటినీ ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. మరోవైపు సౌదీ అరేబియాలో చిక్కుకున్న మదనపల్లె ప్రాంత మహిళ షేక్ హసీనాబీను రాష్ట్రానికి తీసుకొస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. ఆమెను స్వస్థలానికి చేర్చే బాధ్యత తీసుకుంటామని పేర్కొన్నారు. తాను పడుతున్న బాధలను తెలుపుతూ ఎక్స్‌లో హసీనా పోస్ట్ చేసిన వీడియోపై మంత్రి స్పందించారు.ఇక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రతి మూడు నెలలకోసారి నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రెసిడెన్షియల్, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీ విద్యార్థులను సీబీఎస్ఈ పదోతరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలి. మొదటిసారి సీబీఎస్ఈ పరీక్షలకు వెళ్తున్నారు. పొరపాటున పిల్లవాడు ఫెయిల్ అయితే జీవితాంతం బాధపడతారు. వారిని పరీక్షలకు జాగ్రత్తగా సన్నద్ధం చేయాలి అని మంత్రి తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్థిరంగా ఒక ప్రదేశంలో ఉద్యోగ మేళాలు ఏర్పాటుచేస్తామని, విద్యార్థుల వివరాలను ఆధార్‌తో లింకు చేసి, ప్రత్యేక నంబరు ఇస్తామని పేర్కొన్నారు.



# ప్రజా యుద్ధనౌక గద్దర్ చిరస్మరణీయుడు

## - ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



గద్దర్‌తో పవన్(ఫైల్ ఫొటో)

**విజయవాడ.ఆగస్టు6, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజా యుద్ధనౌక గద్దర్ చిరస్మరణీయుడని ఏపీ డి.సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.గద్దర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు పవన్ కల్యాణ్ నివాళిని అర్పించారు.గద్దర్ తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిన గొప్ప ప్రజా చైతన్య వాగ్గేయకారుడని శ్లాఘించారు.పీడిత వర్గాల గొంతుకగా గద్దర్ నిలిచారు.తన పాటనే అస్త్రంగా చేసుకుని గద్దర్ ప్రజా పోరాటాల్లో ఒక అధ్యాయాన్ని లిఖించారు.నక్సల్ పోరాటం నుంచి తెలంగాణా ఉద్యమం వరకు గద్దర్ తన గానంతో చైతన్యాన్ని రగిల్చారు.పాటనే తూటాలుగా మలచి,తను నమ్మిన సిద్దాంతాన్ని ,ప్రజలు కష్టాలను తన రచనతో,తన గానంతో ఎలుగెత్తి చాటారు.బడుగు బలహీన వర్గాల కోసం గద్దర్ పోరాడారని గుర్తుచేసారు.తుది శ్వాస విడిచే వరకు ప్రజాహక్కుల గురించే గద్దర్ ఆలోచించారని తెలిపారు.నెల్లూరు టౌన్ హాల్‌లో గద్దర్‌ని తొలిసారి కలిసినప్పటి నుంచి ఆయన తుది శ్వాస విడిచే వరకు ఆయనతో అనుబంధం కొనసాగిందన్నారు.గద్దర్ అనే పేరు తలుచుకోగానే కాలికి గజ్జెకట్టి ఆడిపాడిన పాట గుర్తుకొస్తుందన్నారు.ప్రజల గురించిన పాట బతికనంత కాలం గద్దర్ పేరు చిరంజీవిగానే ఉంటుందని పేర్కొన్నారు.గద్దర్‌కు పవన్ నివాళిని అర్పిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసారు.పార్టీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు.

# టిడిపి కార్యాలయంపై జరిగిన దాడి కేసులో హత్యాయత్నం సెక్షన్ చేర్చడం సరైనదే

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై వైకాంగ్రెస్‌పార్టీ దాడి చేసినట్లు అభియోగించిన కేసుదర్యాప్తులో ఐపీసీ సెక్షన్ 307, సెక్షన్ 326 లను చేర్చడాన్ని హైకోర్టు సమర్థించింది. కేసు ప్రాథమిక దశలో అప్పటి ఐఓ విస్మరించిన వివరాలను తర్వాత దశలో సరిచేయడాన్ని తప్పుపట్టలేమంది. దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన వివరాల ఆధారంగా అదనపు సెక్షన్లు చేర్చవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. 307,326 సెక్షన్లను చేరుస్తూ ఐఓ దాఖలు చేసిన మెమోను తిరస్కరించాలన్న పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. మరోవైపు పిటిషనర్లు జులై 3 నుంచి జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారని, ఈ సమయంలో దర్యాప్తులో పురోగతి ఉందని గుర్తుచేసింది. పిటిషనర్లకు బెయిలిస్తే దర్యాప్తునకు అవరోధం కలగదని అభిప్రాయపడింది. షరతులతో బెయిలు మంజూరు చేసింది. ఘటనకు సంబంధించిన వాస్తవాలు ఎఫ్ఐఆర్‌లోనే ఉన్నాయని, 307, 326 సెక్షన్లను చేర్చకపోవడం అప్పటి ఐఓ అసమర్థత అని ఆక్షేపించింది. . హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కే కృపాసాగర్ సోమవారం ఈ మేరకు తీర్పు చెప్పారు. 2021 లో తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో గుంటూరుకు చెందిన ఎ.వెంకటరెడ్డి, బత్తుల దేవానంద్, షేక్ ఖాజా మోహియుద్దీన్, షేక్ మస్తాన్‌వలీలను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిన విషయం తెలిసిందే. తమకు బెయిలు మంజూరు చేయాలని వారు చేసిన అభ్యర్థనను దిగువ కోర్టు తిరస్కరించింది. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించారు.

# బ్రహ్మోత్సవాలకు అందుబాటులోకి వసతి సముదాయం

## - మరో ఆరువేల మందికి అత్యాధునిక వసతి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సామాన్యభక్తులకు మరింతగా వసతి సదుపాయం కల్పించేందుకు కొండపై నిర్మాణంలో ఉన్న యాత్రికుల వసతి సముదాయం-5(పిఎసి)అక్టోబర్‌లో అందుబాటులోకి రానుంది. ఈ భవనంలో మరో ఆరువేలమంది వరకు యాత్రికులకు వసతి సదుపాయం లభిస్తుంది. ఇప్పటికే తిరుమలలో ఆర్టీసి బస్టాండుకు సమీపంలోనే యాత్రికుల వసతి సముదాయలు పిఎసి 1,2,3 ఉన్నాయి. ఈ సముదాయాల్లో రోజువారీగా 15వేలమంది వరకు ఉచిత లాకర్లు, విశాలమైన హాళ్ళు, బాత్‌రూమ్‌లు,వేడినీటి సౌకర్యం ఉంది. ఇప్పుడు తిరుమలలో వసతి కోసం భక్తులు నానాతంటాలు పడుతుండటంతో 2022వ సంవత్సరంలో అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దృష్టికి పిఎసి 5 అవసరాన్ని "వార్త"దినపత్రిక తీసుకెళ్ళింది. దీంతో అప్పుడు జరిగిన బోర్డు సమావేశంలో పిఎసి 5 భవనాన్ని నిర్మించేందుకు 98కోట్ల రూపాయలతో రివైజ్డ్ టెండర్లకు ఆమోదించారు.నాలుగు అంతస్థులు వరకు భవనం ఉంటుంది. ఇప్పటికే దాదాపు యాభైశాతం భవన నిర్మాణం పూర్తయ్యింది. ఈ వసతిసముదాయాన్ని అక్టోబర్‌కు అందుబాటులోకి తీసుకువచ్చి శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించేందుకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ప్రస్తుతం తిరుమలలో అందుబాటులో ఉన్న అతిథిగృహాలు, విశ్రాంతి గృహాలు,కాటేజీల గదులు 7,200వేలవరకు ఉన్నాయి. వీటిల్లో 35-40వేలమంది భక్తులు మాత్రమే వసతి పొందడం సులభమవుతుంది. ఆ పై భక్తులు రద్దీ పెరిగినా యాత్రికుల వసతి సముదాయలు -(పిఎసి1,2,3లలో) మరో 15వేలమంది వరకు మాత్రమే భక్తులకు విశ్రాంతి తీసుకునేందుకు, తమ లగేజీలను ఉచితంగా భద్ర పరచుకునే అవకాశం వుంది. పిఎసి 4 పూర్తిగా కమాండ్ కంట్రోల్ కేంద్రం, లగేజీలు తీసుకోవడం, తిరిగి ఇచ్చే కేంద్రంగా సేవలందిస్తోంది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య ప్రస్తుతం అనహ్యంగా పెరిగింది. రోజువారీగా సరాసరి 90వేలమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు.ఈనేపథ్యంలో పిఎసి 5ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భావిస్తున్నారు. రానున్న దసరా సెలవులు, గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భక్తులకు పిఎసి 5 సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# అంతరిక్ష కేంద్రంలో స్పేస్ డే సంబరాలు

### - వివిధ పాఠశాలల విద్యార్థుల మధ్య పోటీలు

### - 13న డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌చే బహుమతి ప్రదానం

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 6 ప్రభాతవార్త** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో మంగళవారం వందలాది మంది విద్యార్థులు సందడి చేశారు. శ్రీహరికోట, సూళ్లూరుపేట అంతరిక్ష కేంద్రీయ పాఠశాలలతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాల విద్యార్థులకు అంతరిక్షం గురించి శాస్త్రవేత్తలు వివరించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలతో పాటు ఆరు రౌండ్లలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి ఈ నెల 13న బహుమతులు అందజేయనున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాక భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగుతున్న వివిధ స్పేస్ డే కార్యక్రమాలలో ఈ నెల 13న ముగింపు సభ శ్రీహరికోటలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరు కానున్నట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి షార్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆగస్టు 23న చంద్రయాన్-3 చంద్రుని ఉపరితలం మీద దిగిన సమయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ రోజును జాతీయ స్పేస్ దినోత్సవంగా ప్రధానమంత్రి ప్రకటించి ఉన్నారు. అంతకుముందు నెలరోజుల పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 8, 9న తిరుపతిలోనూ ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ముగింపు ఉత్సవాలు షార్‌లో జరుపుతున్నారు. ఇస్రోకు చెందిన వివిధ కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు, జాతీయస్థాయి నాయకులు, ముఖ్యంగా ఎన్‌డిఏ ప్రభుత్వ పెద్దలు, ఏపీకి చెందిన ముఖ్యులు హాజరవుతున్నట్లు తెలిసింది.

# దుర్గమ్మను దర్శించుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్



రాష్ట్ర ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో



ధర్మపథం వేదికపై గాత్ర కచేరి చేస్తున్న కళాకారులు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థమై రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ దంపతులు, అలాగే నంధ్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా రాగా, వారిని ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం ప్రసాదములు అందచేశారు.

**- ధర్మపథంలో అలరించిన గాత్ర కచేరి :** ఆలయంలో ధర్మపథం వేదికపై మంగళవారం విజయవాడకు చెందిన శ్రీరామ సంగీత అకాడమీ వారి బృందం భజమానస విఘ్నేశ్వర, అంబవాణి, శ్రీహరి హృదయాలయే, జయజయ దుర్గే, భోశంభో శివ శంభో, చక్కని తల్లికి, నిత్య పూజలివిగో, జనని జనని జననీ, సామగానలోలనే, నమోనమో లక్ష్మీ నరసింహ, పాహిమాం శ్రీ రాజరాజేశ్వరి, భాగ్యదా లక్ష్మీ, ఇతడే అతడు కాబోలు, బంధాల మహాలక్ష్మీ, ప్రణవంలో కొలువైన కీర్తనలను వినుల విందుగా గాత్ర కచేరి నిర్వహించారు.

**- ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనుల పరిశీలన :** ఇంద్రకీలాద్రి శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలనలో ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ ఇంజనీరింగ్ అధకారులు ఈఈ లింగం రమాదేవి మరియు సిబ్బందితో కలిసి కొండ క్రింద జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల స్టేటస్ అడిగి తెలుసుకుని భక్తుల సౌకర్యార్ధం పనులు త్వరగా పూర్తి చేయవలసినదిగా సూచించారు.

# చింతూరు మన్యంలో చిన్నారుల వరస మరణాలు

## నేటికి రహదారి సౌకర్యానికి నోచుకోక అవస్థలు

**చింతూరు ఆగష్టు6 ప్రభాతవార్త** చింతూరు మన్యంలో చిన్నారుల వరస మరణాలు హడలెత్తిస్తున్నాయి.మారుమూల గ్రామాల్లో వైద్యం అందని ద్రాక్షగా మారింది.వారం రోజుల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతిచెందటం సంచనలం రేపుతుంది.మృతి చెందిన చిన్నారులంతా ఎగ ఊపిరి(డొక్కలు లాగటం) సమస్యతోనే మృత్యువాత పడటం గమనార్హం.పాలక ప్రభుత్వాలు మన్యం గ్రామాల్లో కోట్లు వెచ్చించినా మన్యం ప్రాతాల్లో పరిస్థితులు మాత్రం మారటం లేదు. మారుమూల పల్లెల్లో కూడా వైద్యం అందుబాటులో ఉండాలని చేస్తున్న ప్రణాళికలు గాలిలో మేడలుగానే మిగులుతున్నాయి తప్ప గిరిజనులకు ఒరిగేది మాత్రం శూన్యం.రహదారి సౌకర్యం ఉన్న ప్రాంతాలు తప్ప మిగత గ్రామాల్లో వైద్యం అందే పరిస్థితి లేదు.ఆన్‌లైన్ రిపోర్టులకు ,క్షేత్రస్థాయిలో వాస్తవాలకు భూమికి ఆకాశానికి ఉన్నంత తేడా ఉంది.పసిపిల్లలు మృత్యువాత పడుతుంటె వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు విమర్శలకు తావు ఇస్తుంది.పసరు మందులు వాడటం వల్ల చిన్నారులు మృతిచెందారని చెపుతున్నారు తప్ప ,అసలు పసరు మందులు ఎందుకు వాడాల్సి వచ్చింది అనే దానిపై దృష్టి పెట్టకుండా ఉన్నతాధికారులను తప్పుద్రోవ పట్టిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.

# తిరుమల సమాచారం

## లడ్డూకౌంటర్లలో భక్తులకు సంతృప్తికర సేవలు

### - ముడిసరుకుల ఉగ్రాణం తనిఖీ

### - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి ప్రియమైన స్వామివారి లడ్డూప్రసాదం విక్రయించే కౌంటర్లలో భక్తులకు సంతృప్తికర సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు. లడ్డూకౌంటర్లలో సేవలందించే సిబ్బంది, సేవకులు భక్తిభావంతో విధులు నిర్వహించాలన్నారు. కౌంటర్లకు వస్తున్న లడ్డూట్రేలను సరిగ్గా పరిశీలించుకోవాలని, భక్తులకు నాణ్యతగా, పరిమాణం తగ్గకుండా లడ్డూలు అందించాలన్నారు. అనంతరం కౌంటర్లలో లడ్డూట్రేలను, కల్యాణం లడ్డూలను, వడ ప్రసాదాల విక్రయాలను అదనపు ఇఒ పరిశీలించారు. అలాగే లడ్డూప్రసాదాల తయారీకి సంబంధించి ముడిసరుకుల నిల్వ ఉన్న ఉగ్రాణం కూడా ఆయన తనిఖీ చేశారు.జీడిపప్పు, చక్కెర ,ఇతర పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించడం విశేషం. ఈ తనిఖీల్లో అదనపు ఇఒ వెంట విఎస్ఒ నందకిశోర్, పోటు ఎఇఒ శ్రీనివాసులు, ఆలయ అధికారులు ఉన్నారు.

# పూర్తి ప్రణాళికలతో త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### - మాజీ సిఎంల భద్రతపై గత ప్రభుత్వంలా వ్యవహరించం

### - రాష్ట్ర రవాణా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు పూర్తిగా ఉచిత బస్సుప్రయాణంపై పక్కాప్రణాళికలతో ఉన్నామని, ఎలాంటి తప్పులు జరగకుండా ఉచిత బస్సుప్రయాణం అమలుచేస్తామని రాష్ట్ర రవాణాశాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చెప్పారు. అతిత్వరలో రాష్ట్రంలో అమలుచేస్తున్నామాన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణంపై తమిళనాడు, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల్లో అద్యయనం చేశామన్నారు. ఈనెల 15వతేదీ అన్నాక్యాంటీన్లు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ముఖ్యమంత్రుల భద్రతపై గత ప్రభుత్వాలు చేసిన తప్పులను తాము చేయబోమని రాంప్రసాద్ అన్నారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆయన తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** దేవుళ్ళపై భక్తివిశ్వాసాలతో తిరుమల ఆలయంతోబాటు టిటిడి అనుబంధ ఆలయాల్లో భక్తులు కానుకలుగా సమర్పించిన సెల్‌ఫోన్లు, వాచీలు టిటిడి ఈనెల12,13తేదీల్లో టెండర్‌కమ్ వేలం నిర్వహిస్తున్నారు. ఇందులో ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న సెల్‌ఫోన్లు 22 లాట్లు, పలు కంపెనీలు ఉన్నాయి. అలాగే వాచీలు 13లాట్లు ఉన్నాయి. ఆసక్తి కలిగిన వారు తిరుపతిలోని టిటిడి జనరల్ మేనేజర్ (వేలం), ఎఇఒ(వేలం),హరేకృష్ణమార్గ్,తిరుపతిలోనేరుగా గానీ, 0877-2264429ఫోన్ నంబర్‌లో గానీ, "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి" ద్వారా సంప్రదించాలని టిటిడి తెలిపింది.

## ప్రజలు సంతోషంగా ఉండాలి - అల్లుఅర్జున్ కుటుంబం



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీనటుడు అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పిల్లలలో కలసి ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామివారిని దర్శించుకుని, కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు



**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు సంతోషంగా ఉండాలని, అందరికీ శ్రీవారి ఆశీస్సులు మెండుగా కలగాలని ప్రార్థించినట్లు సినీగేయరచయిత రామజోగయ్యశాస్త్రి, తమిళనాడు మంత్రి కెకెఎస్‌ఆర్ రామచంద్రన్ తెలిపారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరిపాలనలో సమాచార, పౌర సంబంధాలు కీలకం

## - సంచాలకులు హిమాన్షు శుక్లా

**విజయవాడ.ఆగస్టు 6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పరిపాలనలో సమాచార, పౌర సంబంధాల శాఖ మీడియా కీలక పాత్ర వహిస్తున్నాయని సమాచార, పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా తెలిపారు.ఏపీ సచివాలయంలో ముగిసిన జిల్లా కలెక్టర్ల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుడ్ గవర్నెన్స్‌లో ప్రభుత్వానికి సాయం చేయడంలో ఐ అండ్ పీఆర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను, నిర్ణయాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా వాటిపై సంపూర్ణ అవగాహన కల్పించడంలో ఉపయోగ పడుతుందన్నారు. అలాగే జిల్లాల్లో జరిగే కార్యక్రమాలను, ప్రమాదాలను, సమస్యలను, వైరల్ అయ్యే వార్తలను ముందుగానే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే జరిగే అనర్థాలను తగ్గించడానికి, అడ్డుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. ప్రభుత్వ పరిపాలనలో మీడియా స్ట్రాటెజీగా కౌంటర్ ఫాల్స్ ప్రోపగాండా, ఫీడ్ బ్యాక్ లూప్ ఫర్ ఇంప్రూవింగ్ గవర్నెన్స్, ఎడ్యుకేటింగ్ పబ్లిక్, బ్రాండ్ బిల్డింగ్ అంశాలను వివరించారు. కలెక్టర్లు, ఎస్పీలందరూ మీడియా, ఈవెంట్ మానిటరింగ్ టీమ్ క్రియేట్ చేసుకోవాలని సూచించారు. 24న7 ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా మెకానిజం తయారచేయాలన్నారు. వైరల్ అయ్యే వార్తలను వెంటనే నిర్ధారణ చేసుకోవాలన్నారు. అందరికంటే ముందుగా స్పందించాలని, ఈ విషయంలో సీఎంవో, ఐ అండ్ పీఆర్ లతో సమన్వయం చేసుకో వలన్నారు. ఫలితాలు సాధించిన స్టోరీలను వెంటనే ఐడెంటిపై చేయాలన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఈ మేరకు ఎఐ టూల్ తయారు చేయడం జరిగిందన్నారు. ఇది గౌరవ ముఖ్యమంత్రి మానస పుత్రిక అని అభివర్ణించారు. ఎఐ టూల్ ఉపయోగించి మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ఈ మేరకు ఒక డాష్‌బోర్డును తయారుచేసి ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని చెప్పారు.

7-8Pg6exHMNWJQE.qxd:7-8Pg6exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1



# 883 అడుగులుగా శ్రీశైలం రిజర్వాయర్



10 గేట్లతో శ్రీశైలం డ్యాం

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు06,ప్రభాతవార్త** శ్రీశైలం నీలం సాగర్ డ్యాం నీటిమట్టం బుధువారం సాయంత్రం 6గంటల సమయానికి 883.20 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్ధ్యం 205.6627 టియంసిలుగా నమొదు అయింది.ఎగువ జూరాల నుండి స్పిల్‌వే ద్వారా 2,38,276 క్యూసెక్యులు,విధ్యుత్‌ఉత్పత్తి ద్వారా 22,467 క్యూసెక్యులు,సుంకేసుల నుండి 60,354 క్యూసెక్యు నీరు,మొత్తం శ్రీశైలం జలాశయంకు ఇన్‌ఫ్లోగా 3,21,097 క్యూసెక్యుల నీరు వచ్చిచేరుతుంది. ఈ క్రమంలోనే శ్రీశైలం డ్యాం 10 రెడియల్ క్రస్ట్‌గేట్లను ఒకొక్క క్రస్ట్‌గేటు 12 అడుగుల ఎత్తుమేరకు తెరచి స్పిల్‌వే గుండా 3,11,790 క్యూసెక్యూల నీటిని, కుడిగట్టు విధ్యుత్ కే ంద్రంలో ఉత్పత్తి అనంతరం 22,406 క్యూసెక్యుల నీరు, ఎడమగట్టు విధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అనంతరం 37,857 క్యూసెక్యుల నీరు దిగువకు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతున్న ఇన్‌ఫ్లో స్వలంగా తగ్గుముఖం పట్టింది.

# నేటి నుంచి ఉరుకుంద శ్రావణమాసం ఉత్సవాలకై ప్రత్యేక రైళ్లు



ఉరుకుంద ఈరన్న స్వామి దేవాలయం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 06 ప్రభాతవార్త** ప్రతి ఏటా పవిత్రమైన శ్రావణ పవిత్ర మాసంలో రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలోని తాలూకాలో వెలసిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న స్వామి శ్రావణ మాసం ఉత్స వాలకై దక్షిణాది రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్, గుంతకల్లు-రాయచూరు-గుంతకల్లుల మధ్య నేటి నుంచి ( ఈనెల 06 నుంచి సెప్టెంబర్ 03 వరకు) నెలరోజులపాటు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయ చూరు వెళ్లే నెంబర్02024 ప్రత్యేక పాసింజర్ రైలు గుంతకల్లు నుంచి ఉదయం 5:30 గంటల బయ ల్దేరి, నంచెర్ల 5:47/49, నెమకల్లు 05:54/56, మొలగవల్లి 6:03/16, ఆస్పరి 06:25/27, నగరూరు 06:37/30, ఆధోని 06:48/50, ఇసివి 06:58/07:00, కుప్పగల్లు 07:08/10, కోసిగిరి 07:21/23, ఐదునగల్లు 07:30/50, మంత్రాలయం 07:58/08:00, హనుమపుర 08:05/06, మట్మారి 08:12/14, మ్రిచెట్బాల్ 08:22/24, రాయచూరుకు 08:50 గంటలకు చేరు కుంటుంది. తిరుగు ప్రయాణంలో రాయ చూరు నుంచి గుంతకల్లువెళ్లే నెంబర్ 02023 ప్రత్యేక పాసింజర్ రైలు అదే రోజు మధ్యాహ్నం 03:30 గంటలకు రాయచూరు నుంచి బయల్దేరి, మ్రిచెట్బాల్ 03:39/41, మట్మారి 03:47/49, హనుమపుర 03:54/55, మంత్రాలయం 04:03/05, ఐరనగలు 04:13/15,కోసిగి 04:22/24, కుప్పగల్లు 04:34/36, ఇసివి 04:45/47, ఆధోని 04:55/57, నగరూరు 05:06/08, ఆస్పరి 05:18/20, మొలగవపల్లి 05:30/32, నెమ కల్లు 05:38/40, నంచెర్ల 05:45/47, గుంత కల్లుకు సాయంత్రం 6:40 గంటలకు చేరుకుందని తెలిపారు.

# ప్రజావిరాళాలతో 'అన్నా' క్యాంటీన్‌లకు భారీ నిధి: సీఎం చంద్రబాబు

## - ఇదే అంశంపై మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్పరెన్స్ నిర్వహించిన పురపాలక మంత్రి పి.నారాయణ



**విజయవాడ,ఆగస్టు6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను స్వయం సమృద్ధితో నిర్వహించే దిశలో కార్యచరణ ఉండాలని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. రాష్ట్రంలో ఈ నెల15 నుంచి 100 వరకు అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నారు.అన్న క్యాంటీన్ల నిర్వహణకు దాతల నుంచి విరాళాలు సేకరించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. అన్నా క్యాంటీన్ల ప్రారంభం ,నిర్వాహణ ఏర్పాట్లపై ఆయన పురపాలక శాఖ అధికారులతో సమీక్షించారు. ఏపీ సచివాలయంలో రాత్రి పొద్దుపోయేంత వరకు జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ అంశాన్ని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.అన్న క్యాంటీన్లకు విరివిగా దాతలు విరాళాలు ఇవ్వాలంటే, అవి వారికి స్ఫూర్తి కలిగించే రీతిలో క్యాంటీన్ల నిర్వహణ ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి రూ.1000 కోట్లుతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసారన్నారు.అదే రీతిలో అన్న క్యాంటీన్ల భారీ నిధిని ప్రజల విరాళాలతో ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంత పేదల ఆకలి ఇబ్బందులు తీర్చేందుకు ఈ నెల15న 100 క్యాంటీన్లు ప్రారంభించాలన్నారు. మరో 83 క్యాంటీన్లు సెప్టెంబరు 23న అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పక్కన పెట్టిన క్యాంటీన్ల భవనాలకు మరమ్మత్తులు చేయడంతో పాటు కొత్తగా 20 చోట్ల క్యాంటీర్లుకు కొత్త భవన నిర్మాణాల పనులు రూ.5.20 కోట్లుతో పూర్తి చేయాలన్నారు.ఇదే సందర్భంలో మురుగు నీటిని శుద్ధి చేసేందుకు పట్టణాల్లో నీటి శుద్ధి ప్లాంట్లు(ఎస్‌టీపీ) ఏర్పాటుకు అవసరమైన భూసేకరణకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.317 కోట్లు పనులు వేగవంతం చేసి సాధ్యమైనంత వేగంగా అమృత్,అమృత్ 2,.0 పథకాల కింద ఎస్‌టీపీలు నిర్మించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఘన వ్యర్ధాలతో కాకినాడ, అనకాపల్లి,కడప,కర్నూలు,నర్సాపురం, నెల్లూరు,రాజమహేంద్రవరంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే కంప్రెస్ బయోగ్యాస్ ప్లాంట్లుకు సహకరించాలన్నారు. పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా 30వేల స్వయమ సహాయక సంఘాల్లోని 3లక్షల మంది సభ్యులకు జాతీయ పట్టణ జీవనోపాధులు కార్యక్రమంలో రూ.3వేల కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఇక ఇదే అంశంపై పురపాలకశాఖా మంత్రి పి, నారాయణ మంగళవారం అన్ని మున్సిపల్ కమీషనర్లుతో వీడియో కాన్పరెన్‌లో మాట్లాడారు. నిర్దేశిత నమునాల్లో అన్న క్యాంటీన్లు ఉండాలన్నారు. నగరాలు, పట్టణాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగు పర్చాలని ఆదేశించారు.డ్రైన్లల్లో పూడికను తీసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఏపీలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు దిశలో చర్యలు ప్రారంభించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో చర్చలు జరిపినట్లు "ఎక్స్" వేదిక పోస్టు చేసిన సమాచారంలో ఆయన వివరించారు.యూట్యూబ్ గ్లోబల్ సీఈవో నీల్ మోహన్,గూగుల్ ఎపీఏసీ హెడ్ సంజయ్ గుప్తాలతో తాను సమావేశంలో పలు విషయాలు చర్చించినట్లు వివరించారు. స్థానిక భాగస్వా ములతో కలిసి యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఆహ్వానించామనానరరు. కంటెంట్, స్కిల్ డెవలప్‌మెంట్‌హ,ఏఐ, సర్టిఫికేషన్ ప్రోగామ్స్ వంటి వాటిపై ప్రత్యేకంగా అకాడమీని ఏర్పాటు చేయాలని తెలిపారు.

# పాఠశాల విద్యలో ఏపి మోడల్ రూపకల్పనకు చర్యలు

## - కెజిబివి స్కూళ్లలో ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ
## - పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



**గుంటూరు - ప్రభాతవార్త ప్రతినిధి** పాఠశాల విద్యలో దేశంలోనే అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ ఏపి మోడల్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ కేవలం పాఠ్యాంశాల్లో మాత్రమే కాకుండా స్పోర్ట్స్ ,కల్చరల్, ఈవెంట్స్‌లో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుదలను తల్లి దండ్రులు, స్కూల్ కమిటీ భాగస ఆవమ్యంతో మోడల్ పేరెంట్ టీచర్స్ సమా వేశాలు నిర్వహించాలని అన్నారు. కెజిబివి స్కూళ్లలో టీచింగ్ పోస్టుల భర్తీని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని నూరు శాతం ఎకడమిక్ ప్రతిభ ఆధారంగా టీచర్లను సర్దుబాటు చేయాలని సూచించారు. అతిత్వరలో స్కూల్ ఎక్రిడేషన్ ఫ్రేమ్ వర్క్ సిద్దం చేయాలని ఇందులో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో మౌళిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాలని కోరారు. ప్రతి స్టూడెంట్‌కి ఒక యూనిక్ ఐడి కోడ్ ఇవ్వాలని ,దీని ద్వారా విద్యార్థులకు అకడమిక్ ట్రాక్ రికార్డును అధ్యయనం చేసి వారికి నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ 5న గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వందమందికి పైగా ఉత్తమ ఉపాధ్యాయును సత్కరించాలని నిర్ణయించారు. ఉపాధ్యాయుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు పంపిణీ చేసే అక్స్‌ఫర్డ్ డిక్షనరీలో గతంలో దొర్లిన తప్పులపై సమీక్షించి సరిచేయాలని సూచించారు. ఎక్స్ పీరియన్స్ లెర్నింగ్‌లో భాగంగా పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు . రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న 6 మైనర్ మీడియం విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంతో పాటు వారి మాతృభాషపై కూడా పట్టు సాధించేలా పాఠ్యాంశాల రూపకల్పనకు చర్యలు చేపట్టాలని మంత్రి లోకేష్ అదేశించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి కోన శశిధర్ ,డైరెక్టర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్ కృతికాశుక్లా ,రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# శిశువు పుట్టిన మూడు గంటలకే గుండె ఆపరేషన్

## - కర్నూలు కిమ్స్ కడల్స్ ఆసుపత్రి వైద్యుల ఘనత



పుట్టిన బాబుకు యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్స చేసిన దృశ్యం

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 6, ప్రభాతవార్త:** సాధారణంగా పిల్లలు పుట్టిన మాత్రమే ఏమైన ఆరోగ్య సమస్యలు బయటపడతాయి. కానీ పుట్టకముందే సమస్యను గుర్తించడం ఆ సమస్యను పరిష్కరించడం చాల అరుదు. ఒకవేళ అలా ముందుగా గుర్తించలేకపోతే పుట్టిన కొద్ది సమయానికి పిల్లలకు పరిస్థితి భాగ విషమించి వైద్యం అందించేలోపు ప్రాణపాయం సంభవించేప్రమాదం కూడ ఉంటుంది. ముందుగా గుర్తించడం వల్ల సమయానికి వైద్యం అందించి ప్రాణాలు కాపాడగలరు. సరిగ్గా అలాంటి ఘటనే కర్నూలు కిమ్స్ కడల్స్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఆసుపత్రికి చెందిన ప్రముఖ చిన్న పిల్లల గుండె వైద్యులు డా.కె మహమ్మద్ ఫరూక్ తెలిపారు. కర్నూలుకు చెందిన ఓ మహిళ గర్భవతిగా ఉండగా నెలలు నిండిన తరువాత బయట ఆసుపత్రిలో స్కానింగ్ చేయించినప్పుడు శిశువు గుండెలో ఏదో సమస్య ఉన్నట్లుగా అనుమానించారు. అక్కడి నుండి వారు కిమ్స్ కడల్స్ ఆసుపత్రికి పంపారు. ఇక్కడ శిశువుకు గర్భంతో ఉండగా "2డి-ఇకో" స్కానింగ్ తీసి చూడగా బృహధమని ద్వారం సన్నబడి రక్తసరఫరా సరిగా జరగడం లేదని అందువల్ల గుండె పనితీరు దారుణంగా దెబ్బ తిందని తెలిసింది. అప్పటికే మహిలకు నెలలు నిండడంతో ముందు జాగ్రత్తగా సిజెరియన్ చేసి బయటకు తీశా. పుట్టిన వెంటనే బాబును వెంటిలెటర్ మీద పెట్టి మరోసారి "2డి-ఇకో" స్కానింగ్ ఇతర పరీక్షలు చేశాం. ముందు అనుకున్నట్టుగానే గెండెలో అతిపెద్ద ధమని అయిన బృహధమని ముఖద్వారం సన్నబడి దాదాపుగా మూసుకుపోయింది. దానివల్ల గుండె నుండి శరీర అవయవాలకు రక్త సరఫరా సరిగ్గా జరగని పరిస్థితి ఏర్పడి దానివల్ల గుండె సరిగా పనిచేయడం లేదని గుర్తించాం. బాబు పుట్టిన మూడు గంటలకు బెలూన్ యాంజియోప్లాస్టి చేయాలని నిర్ణయించాం. ఇంత చిన్న పిల్లలకు ఇలాంటి ప్రక్రియలు చేయడం అరుదైతే. పుట్టడానికి ముందే గుర్తించి చేయడం మరీ అరుదు. అత్యంత జాగ్రత్తగా బెలూన్ యాంజియోప్లాస్టీ చేయడంతో గెండె సాధారణంగా పనిచేయడం ప్రారంభించింది.

# అర్హులైన పేదలందరికీ గృహాలు అందిస్తాం

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ పట్టణంలో అర్హులైన పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తామని పౌరసర ఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న సింగిల్ బెడ్‌రూం మోడల్ కాలనీ ఇండ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదర్శ కాలనీలో 112 ఎకరాలలో 2,160 సింగిల్ బెడ్‌రూం ఇండ్లు దసరా నాటికి పూర్తి చేసి పేదలకు అందిస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవానికి ఇండ్లు ఇవ్వకుండా మాటలతో కాలం గడిపారని అన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజక వర్గంలో 3,500 ఇండ్లు మొత్తం గా 4.05లక్షల ఇంది రమ్మ ఇండ్లు ఇచ్చేం దుకు ఈ ప్రభుత్వం ముందకు వెళుతుందని అన్నారు. మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధి కారు లను ఆదేశిం చారు. అనంతరం ఐటిఐ కళాశాల, ఏటిసి సెం టర్ నిర్మాణ పనులకు భూ మి పూజ చేసి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గకేంద్రంలో ఐటిఐ కళాశాల, ఎటిసి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హౌసింగ్ అధికారులు, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మన్ గెల్లి అర్చన రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రాఖీ అవెన్యూస్ పక్కా మోసం!

## - చంద్రిక అవంతిక ఫేజ్-2 బాధితుల ఆవేదన - తమకు న్యాయం చేయాలని డిమాండ్





**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 6, (ప్రభాతవార్త) :** రాజానగరం మండలం చక్రద్వార బంధం గ్రామంలో రాఖీ అవెన్యూస్ సంస్థ చంద్రిక అవంతిక ఫేజ్-2 పేరుతో తమ వద్ద డబ్బులు కట్టి ంచుకుని నిలువునా మోసం చేసిందని బాధితులు లబోదిబో మంటున్నారు. రాఖీ అవెన్యూస్ పేరుతో మొదటి వెంచర్ విజయవంతంగా చేయడంతో తాము రెండో వెంచర్‌లో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సుమారు 15 కోట్ల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామన్నారు. ఇప్పటికీ నాలుగో సంవత్సరం వచ్చినా కనీసం పనులు పూర్తి చేయకుండా సంస్థ నిర్వాహకుడు వేణు రామయ్య తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో సంస్థలో పెట్టుబడి పెట్టిన బాధితులు మాట్లాడారు. ధవళేశ్వరానికి చెందిన మెండా మృత్యుంజరావు, చెన్నైకి చెందిన శ్రావణి, భీమవరానికి చెందిన నటరాజ్, మోహన్‌రావు తదితరులు మాట్లాడుతూ మూడేళ్ల కాలంలో చంద్రిక అవంతిక ఫేజ్-2లో అపార్ట్‌మెంట్లు పూర్తి చేసి ఇస్తామని చెప్పారన్నారు. ఇప్పుడు నాలుగో ఏడాది కూడా పూర్తవుతోందని అయినా నిర్మాణాలు చాలా వరకు ప్రారంభం కాలేదన్నారు. రాజమహేంద్రవరం ఎవి అప్పారావు రోడ్‌లో ఉన్న రాఖీ అవెన్యూస్ కార్యాలయానికి వెళ్లినా తమకు సరైన విధంగా సమాధానం చెప్పడం లేదన్నారు. సంస్థ యజమాని వేణు రామయ్య ఎక్కడ ఉన్నారో తెలియడం లేదని, స్పందనలో ఫిర్యాదు చేశామన్నారు. దాన్ని రాజానగరం పోలీస్ స్టేషన్‌కు పంపారని, పోలీసులు అతడి ఆచూకీ లేదన్నారు. ఆ కేసును పక్కన పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధంగా సుమారు 35 మంది బాధ్యులు 95 లక్షల నుంచి 10 లక్షల రూపాయలు తక్కువ కాకుండా తమ కుటుం బ సభ్యుల పేరుతో ప్లాట్లు రిజి స్ట్రేషన్లు చేయిం చుకున్నా మ న్నారు. తాము కట్టిన డబ్బులకు సంబంధించి సంస్థ ఇచ్చిన అన్ని రసీదులు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. తమ ద్వారా డబ్బులు కట్టించుకున్న దళారులు ఇదిగో పూర్తి చేస్తాం.. అదిగో పూర్తి చేస్తాం అంటూ ప్రలోభాలకు గురి చేస్తున్నారన్నారు. అందమైన బ్రోచర్లు, ప్రముఖ యాంకర్‌తో విస్తృతంగా రెండో ఫేజ్‌కు ప్రచారం చేస్తే అంతా నిజమని తాము డబ్బులు కట్టి ఇప్పుడు పూర్తిగా మోసపోయామన్నారు.అయితే ఈ విధంగా డబ్బులు కట్టిన వారు సుమారు 130 మంది వరకు ఉన్నట్టు సమాచారం ఉందన్నారు. తమ వద్ద వసూలు చేసిన డబ్బుతో హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టి ఫామ్ ల్యాండ్స్ వ్యాపారం చేస్తున్నట్టుగా తెలుస్తోందన్నారు. రిటైరైన తర్వాత కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనం గడుపుతామనే ఉద్దేశ్యంతో చక్రద్వార బంధంలో ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు. కొంతమంది ప్లాట్లకు పూర్తిగా డబ్బులు చెల్లించేశారని, మరికొంతమంది బ్యాంకుల ద్వారా రుణం తీసుకుని మూడేళ్ల నుంచి ఇఎంఐలు కడుతున్నారని వివరించారు.

# పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశిక తొలగింపు నిర్ణయాన్ని ఎన్‌సిఇఆర్‌టి వెనక్కి తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశికను తొలగించాలనే నిర్ణయాన్ని జాతీయ విద్యా,శిక్షణా మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 3, 6 తరగతుల పాఠ్య పుస్తకాలపై ఉన్న రాజ్యాగ ప్రవేశికను తొలగిం చాలని ఎన్‌సీఈఆర్‌టీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ ప్రవేశిక మన దేశాన్ని సర్వసత్తాక, సోషలిస్టు, లౌకిక ప్రజాస్వామ్య, రిపబ్లిక్‌గా ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో నివసిస్తున్న పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం లభించేలా చూడడమే దీని లక్ష్యమన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలని ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలని రాజ్యాంగ ప్రవేశ కోరుతుందన్నారు. ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు.

# ధూల్‌పేట అడ్డాగా గంజాయి విక్రయం

## 1,000 కిలోల సరకు పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఆపరేషన్ ధూల్‌పేటలో భాగంగా ఓల్డ్ సిటీలో జరిగిన తనిఖీల్లో భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది. 1,128 కిలోల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గప్పానగర్‌కు చెందిన దీపక్ ధూల్‌పేట అడ్డాగా నగరంలో వివిధ ప్రాంతాలకు గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీల్లో భాగంగా అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మంగళవారం ధూల్‌పేటలోని రహీంపురా దగ్గర ఖబర్‌స్తాన్, గాంధీచౌక్, పురానాపూల్ ప్రాంతాల్లో ఎస్‌టీఎఫ్ బృం దాలు గంజాయి కోసం తనిఖీలు నిర్వహించి పెద్ద ఎత్తున గంజాయిని సీజ్ చేశారు. ఈ క్రమంలో గంజాయిని విక్రయిస్తుండగా నిందితుడు దీపక్‌ను పట్టుకున్న పోలీసులు, 10 గ్రాముల గంజాయికి రూ.500 ఫోన్‌పే ద్వారా తీసుకుంటుండగా గమనించి అరెస్ట్‌చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసు కున్న దర్యాప్తు చేపట్టారు. నగరంలోని ఇందిరానగర్ వంటి పలు ప్రాం తాలకు నిందితుడు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.

# తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద ఉద్రిక్తత

## కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య తుమ్మిళ్ల నీళ్ల పంచాయితీ
## అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అరెస్ట్.. ఆందోళనకు దిగిన ఇరువర్గాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జోగుళాంబ గద్వాల జిల్లా తుమ్మిళ్ల లిఫ్ట్ స్విచ్ ఆన్ కార్య క్రమంలో కాంగ్రెస్- బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద మంగళవారం యుద్ధ వాతావరణం నెలకొన్నది. తుమ్మిళ్ల లిఫ్ట్ నుంచి నీటి విడుదల చేయడానికి అధికారులు స్థానిక ఎమ్మెల్యే విజయుడును ఆహ్వానించారు. అయితే ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ వచ్చే వరకు ఆగాలంటూ అధికారులు తెలుపడంతో తానేందుకు వేచి ఉండాలని అధికారులను నిలదీసీ మోటార్ల ద్వారా నీటిని విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు. మోటార్లను ఆన్ చేసి అనంతరం అటు నుంచి వెనుతిరిగారు. సుమారు 3గంటలైనా నీళ్ల రాకపోవడంతో ఆగ్రహించి సంపత్‌కుమార్ ఉద్దేశపూర్వకంగానే మోటార్లను ఆఫ్ చేయించారంటూ ఎమ్మెల్యే ఆరోపించారు. ఇదిలా ఉండగా లిఫ్ట్ వద్దకు చేరుకున్న సంపత్‌కుమార్ తాను రాకుండా ఎందుకు మోటార్లను స్విచ్ ఆన్ చేశారంటూ అధికారులపై ఫైర్ అయ్యారు. ఈక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమని తుమ్మిళ్ల లిఫ్ట్ కోసం తాను ఎంతో కృషి చేసినట్లు అధికారులతో మండిపడ్డారు. ఇదిలా ఉండగా మోటార్లను ఆపివేశారంటూ ఎమ్మెల్యే డెలివరీ పాయింట్ వద్దకు చేరుకొని అక్కడే కార్యకర్తలతో బైఠాయించారు. ప్రొటోకాల్ ప్రకారం ఎవరు ఆన్ చేయాలంటూ అధికారులను ప్రశ్నించారు. ఆన్ చేసిన మోటార్లను ఎలా ఆఫ్ చేస్తారని అధికారులను నిలదీశారు. టెక్నికల్ సమస్య వల్ల మోటార్లు ఆఫ్ అయినట్లు అధికారులు చెబుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. నీళ్లను విడుదల చేసే వరకు వెనక్కి వెళ్లేది లేదని ఎమ్మెల్యే అక్కడే బైఠాయించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. అనంతరం శాంతినగర్ పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. సంపత్ కుమార్ తీరుపై ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. రైతుల కోసం తాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ నాయకులు గేట్లు మూసివేయం దుర దృష్టకరమన్నారు. విషయం తెలుసుకున్న సంపత్ కుమార్ అధికారులతో మాట్లాడి తిరిగి మోటార్లను ఆన్ చేయాలని అధికారు లను కోరారు. రైతులకు నీళ్ల వదిలి న్యాయం చేసే వరకు ఇక్కడ నుంచి కదలని లిఫ్ట్ పైలాన్ వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. వెంటనే కలెక్టర్ సంబధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి చర్చించి వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి సంపత్ కుమార్ అధికారులతో కలిసి ఎట్టకేలకు మోటర్లను ప్రారంభించి నీటికి కిందకు వదిలారు. దాంతో రైతులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఇదే విషమై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ప్రజాప్రతి నిధులను అవమా నించడ మేనా ప్రజాపాలనా అంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే విజయుడుపై అధికారుల వ్యవహారించిన తీరును తప్పుబట్టారు.

7-8pg5.qxd:7-8pg5.qxd 1/1/02 5:58 AM Page 1



# బంగ్లా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం

## రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులు భారత్ నిశితంగా పరిశీలిస్తోందని అక్కడున్న భారతీయ విద్యార్థులు జులైలోనే స్వదేశానికి వచ్చేశారని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఢాకాలోని అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి వివరాలు తెలుసుకుంటున్నామన్నారు. బంగ్లా రాజకీయ పరిస్థితులు, భారత ప్రభుత్వ వైఖరికి సంబంధించి జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. 'భారత్-బంగ్లాదేశ్ మధ్య దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉన్నాయి. జనవరిలో ఎన్నికలు జరిగినప్పటినుంచి బంగ్లా రాజకీయాల్లో ఉద్రిక్తతలు, విభజనవాదం నెలకొన్నాయి. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ దేశానికి సూచించాం. అక్కడి రాజకీయ పార్టీలకు ఇదే విషయం చెప్పాం. బంగ్లాదేశ్‌లోని ఆయా చోట్ల మైనారిటీ వర్గాల ఆలయాలు, వ్యాపార కేంద్రలపైనా దాడులు జరగడం ఆందోళనకరం. రాజీనామా అనంతరం భారత్‌కు వచ్చేందుకు అనుమతి కోరుతూ షేక్ హసీనా విజ్ఞప్తి చేశారు. ఫ్లైట్ క్లియరెన్స్‌కోసం బంగ్లాదేశ్ 19 వేలమంది భారతీయులు ఉన్నారు. వారిలో తొమ్మిదివేల మంది విద్యార్థులే. ఇప్పటికే పెద్ద మొత్తంలో విద్యార్థులు జులైలోనే భారత్‌కు తిరిగి వచ్చేశారు. దౌత్యవేత్తల ద్వారా అక్కడున్న భారతీయులతో టచ్‌లో ఉన్నాం. మైనారిటీల పరిస్థితి గమనిస్తున్నాం. భారత దౌత్యకార్యాలయాలకు అవసరమైన భద్రత కల్పించాల్లి అని కేంద్ర మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

### భారతీయుల తరలింపు అవసరం లేదు!

బంగ్లాదేశ్‌లో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాల గురించి విదేశాంగ మంత్రి అన్ని పార్టీల నేతలకు వివరించారు. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించే ప్రమాదకరంగా అక్కడి పరిస్థితుల లేవని వెల్లడించారు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్ 12-13 వేలమంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం్ఞ అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వం చర్యలో భాగంగా ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ, షేక్ హసీనాను గద్దె దింపడం వెనుక విదేశీ కుట్ర ఏమైనా ఉందా , అనిప్రశ్నించారు. దీనిపై ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదు లిచ్చారు. 'అయితే, పాకిస్తాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనకు మద్దతుగా తనప్రొఫైల్ పిక్‌ను మార్చుకున్నార్ఞు అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలా ఉంటే. హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వదిలి వెళ్లిపోవడం వెనుక అమెరికా హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు ఆమె కొన్నినెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధానకారణమనే భావిస్తున్నారు.

### ఒకే హోటల్‌లో 24 మంది సజీవదహనం

**ఢాకా, ఆగస్టు 6:** బంగ్లాదేశ్‌లో విధ్వంసం కొనసాగుతోంది. విద్యార్థి సంఘాల ఆందోళనలతో దేశం అట్టుడుకుతోంది. సైన్యం పాలన కొనసాగుతున్న బంగ్లాలో హింసాత్మక ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా జషోర్ జిల్లాలో అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్‌కు చెందిన జబీర్ ఇంటర్నేషనల్ హోటల్‌కు



అల్లరిమూకలు నిప్పు పెట్టాయి. ఈ ఘటనలో 24 మంది సజీవ దహనమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇందులో ఒకరు ఇండోనేషియా పౌరుడు కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో బంగ్లాలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. 21 రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల కారణంగా వందలాది మంది మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మరణాల సంఖ్య 440 కి చేరుకుంది. పరిస్థితిని అదు పులోకి తెచ్చేందుకు సైన్యం తీవ్రంగా యత్నిస్తోంది. షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వీడిన తర్వాత కొన్ని గంటల్లోనే 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. హోటల్‌కు నిప్పు పెట్టిన ఆందోళన కారులు అగ్నిమాపక సిబ్బంది రాకుండా అడ్డుకు న్నారు. హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దేశంలో పరిస్థితి అదుపులోకి వచ్చే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. హసీనాకు వ్యతిరేకంగా నిరసన కారణంగా కొన్ని రోజులుగా మూసివేసిన పాఠశాలను తిరిగి తెరిచినట్లు సమాచారం. దుకాణాలు, కార్యాలయాలు తెరుచుకున్నాయి. దీంతో పరిస్థితి కాస్త అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, రిజర్వేషన్లకు స్వస్తి పలికి ప్రతిభకు పట్టం కట్టాలని మొదలైన ఆందోళనలు పిఎం పీఠాన్ని కూల్చేశాయి. పదవిని వీడి భారత్‌కు చేరుకున్న షేక్ హసీనా త్వరలో శరణార్థిగా లండన్‌కు వెళ్లనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈక్రమంలోనే హింసాత్మక ఘటనలు పెరగకుండా సైనిక ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది.



# బ్రిటన్‌లో నిరసనలు.. భారతీయులకు కేంద్రం సూచనలు

**లండన్, ఆగస్టు 6:** వలస వ్యతిరేక గ్రూపులు బ్రిటన్‌లోని పలు నగరాలు, పట్టణాల్లో చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. అవి దేశమంతా విస్తరించాయి. ఈ తరుణంలో అక్కడున్న భారతీయులను కేంద్రం అప్రమత్తం చేసింది. ఈ మేరకు లండన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీని జారీ చేసింది. యుకెలోని పలు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అల్లర్ల గురించి భారత ప్రయాణికులకు తెలిసే ఉంటుంది. లండన్‌లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. భారత్ నుంచి వచ్చే పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తు న్నాం. స్థానిక మీడియా సంస్థలు, భద్రతా ఏజెన్సీలు ఇచ్చే సూచనలు అనుసరించాలి. నిరసనలు జరుగతోన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి అని హైకమిషన్ సూచిం చింది. ఇంగ్లాండ్‌లో కొద్దిరోజుల క్రితం ఓ డ్యాన్స్ క్లాస్‌పై దుండగులు చిన్నారులపై కత్తులతో దాడి చేయడం సంచలనం రేపింది. ఆ ఘటనలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దారితీసింది. అది కాస్త వలస వ్యతిరేక నిరసనలకు దారి తీసింది. మాంచెస్టర్, నాటింగ్‌హం, బెల్‌ఫాస్ట్, స్టోక్ ఆన్ ట్రెంట్, బ్లాక్‌పూల్, లీడ్స్, బ్రిస్టల్, హల్, లివర్‌పూల్‌లలో నిరసన సందర్భంగా ఆందోళనారులు పోలీసులతో ఘర్షనకు దిగారు. రాళ్లు రువ్వడం, బాణసంచా వెలిగించి విసరడం వంటి చర్యలతో పాటు శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న హోటల్‌పై దాడిచేశారు. ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకోవాలిన ఆదేశించినప్రధాని కీర్ స్టార్మర్ అధికారులకు పూర్తి మద్దతు తెలిపారు. శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న హోటల్‌పై దాడిని ఖండించారు. హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్న వారు భారీమూల్యం చెల్లించాల్సి ఉంటుందని హోంమంత్రి కూపర్ హెచ్చరించారు.

# ట్రంప్‌ను చిక్కుల్లో నెట్టిన బహుమతులు

## గిఫ్ట్‌గా గోల్డెన్ రోలెక్స్, టెస్లా సైబర్ ట్రక్..

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఓ ఆన్‌లైన్ స్ట్రీమర్ ఇచ్చిన ఖరీదైన గిఫ్టులు చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ మార్ ఏ లాగో ఎస్టేట్‌లో అడిన్ రోస్ అనే ప్రముఖ స్ట్రీమర్‌తో కలిసి లైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంటించిన స్టిక్కర్ ధర 4,000 డాలర్లు ఉంటుంది. ఇక రోలెక్స్ వాచ్ 5,000 డాలర్లు. వాస్తవానికి ప్రతి ఎలక్షన్ ప్రచార విడతలో ఫెడరల్ క్యాంపెయిన్ కాంట్రిబ్యూషన్ పరిమితి కేవలం 3,300 డాలర్లు మాత్రమే. దీంతో ట్రంప్‌కు న్యాయపరమైన చిక్కులు ఉంటాయని



అతడు ట్రంప్‌కు బంగారంతో చేసిన రోలెక్స్ వాచ్, టెస్లా సైబర్ ట్రక్‌ను బహూకరించాడు. ఈ సైబర్ ట్రక్‌పై ట్రంప్ దాడి తర్వాత తీసిన ఫొటో, మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అనే స్లోగన్ రాయించాడు. దీనిపై ట్రంప్ కూడా సంతోషం వ్యక్తం చేశాడు. అద్భుతమైన బహుమతిగా దీనిని అభివర్ణించాడు. దీంతోపాటు ఓ కస్టమ్ ప్లేలిస్ట్‌ను కూడా అందించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ట్రంప్ ఆ గిఫ్టలను చూసి స్టెప్పులేశారు. టెస్లా వెబ్‌సైట్ ప్రకారం ఓ బేస్ మోడల్ సైబర్ ట్రక్ ఖరీదు 60,990 డాలర్లు. దీనికి హైఎండ్ హంగులు సమకూరిస్తే 1,00,000 డాలర్లకు చేరుతుంది. దీనిపై నిపుణులు అంటున్నారు. మరోవైపు డాక్యుమెంటెండ్ అనే పరిశీలన సంస్థ నిపుణుడు బ్రెండెన్ ఫిషర్ మాట్లాడుతూ ఇవి చట్ట విరుద్ధం కావచ్చన్నారు. మరోవైపు ట్రంప్ ప్రచార బృందానికి చెందిన కారోలిన్ లెవిట్ మాట్లాడుతూ ఈ గిఫ్ట్‌లు ఏం చేయాలనే అంశంపై ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కోరతామని పేర్కొంది.

మరోవైపు యువతను ఆకట్టుకోవ డానికి ట్రంప్ స్ట్రీమర్ అడిన్‌రోస్‌తో కలిసి ఇం టర్వ్యూలో పాల్గొన్నారు. అతడికి ఆన్‌లైన్‌లో లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. వీరంతా ఎక్కువగా రైట్‌వింగ్ ఓటర్లే.

# ఖలీదాజియాకు అధికార పగ్గాలు?



**ఢాకా, ఆగస్టు 6:** షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఆమె రాజకీయ ప్రత్యర్థి ఖలీదాజియా మళ్లీ అధికారాన్ని చేపట్టే అవకాశాలు లేకపోలేదు. ఇటు హసీనా దేశాన్ని వీడారో లేదో ఆ వెంటనే విదేశీ విరాళాల దుర్వినియోగం కేసులో పదిహేడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న ఖలీదాజియా విడుదలకు అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఆదేశాలతో విడుదలయ్యారు. మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఖలీదా అవిభాజ్య భారత్‌లోని పశ్చిమబెంగాల్‌కు చెందిన జల్‌పాయిగుడీలో ఆగస్టు 15, 1945లో బేగం ఖలీదా జియా జన్మించారు. ఆమె భర్త లెఫ్టినెంట్ జనరల్ జియావుర్ రెహమాన్. అత్యంత క్రూరమైన మిలిటరీ అధికారిగా పేరు గాంచిన ఆయన 1977 నుంచి 1981 వరకు బంగ్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన 1981లో హత్యకు గురికావడంతో బేగం రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుంచి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. 1991లో బంగ్లాదేశ్‌కు తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పుడు దేశంలో తీవ్ర అస్థిరపరిస్థితులు నెలకొన్ని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దేశాన్ని నడిపించేందుకు పూర్తిస్థాయి మెజారిటీ కోసం మిత్ర పక్షాల మద్దతు తీసుకున్నారు. 1996లో రెండో దఫా ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే అక్రమాలు చోటుచేసుకున్నాయని అవామీ లీగ్‌తో సహా పలు ప్రతిపక్షపార్టీలు ఆ ఎన్నికలను బాయ్ కాట్ చేశాయి. దాంతో ఆమె ప్రభుత్వం కేవలం 12 రోజులకే పడిపోయింది. తర్వాత జరిగిన ఎన్నికల్లో అవామీ లీగ్ గెలుపొందడంతో షేక్ హసీనా తొలిసారి, రెండో మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత అయిదేళ్లకు మళ్లీ జియా అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. 2001నుంచి 2006 వరకు దేశాన్ని పాలించారు. అనంతరం అవినీతి కేసులో ఆమె అరెస్టయ్యారు. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవంటూ ఆరోపణలు తోసిపుచ్చారు. ఇక 2018లో విదేశీ విరాళాల దుర్వినియోగం కేసులో పదిహేడేళ్ల జైలుశిక్ష పడింది. ఆ శిక్షతో ఆమె ఎన్నికల్లో పోటీకి అనర్హురాలిగా మారారు. ప్రస్తుతం 78 ఏళ్ల జియా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మా నాయకురాలు ఖలీదా జియాకు సరైన వైద్యం అందక ఆమె పరిస్థితి విషయమంగా మారటం మా దురదృష్టం. ప్రస్తుతం అధికారంలో ఉన్న నిరంకుశ ప్రభుత్వ అణచివేత ధోరణి కారణంగా ఖలీదా జియా చాలాకాలం జైలులో ఉన్నారు అంటూ ఇటీవల హసీనాపై బిఎన్‌పి తీవ్ర ఆరోపణలు చేసింది. ఇదిలా ఉంటే జమాతే ఇస్లామీ వంటి అతివాద గ్రూపులతో సత్సంబంధాలున్న బిఎన్‌పి భారత వ్యతిరేక వైఖరి అనుసరిస్తుందన్న ముద్ర ఉంది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చి అయిదోసారి పదవి చేపట్టిన షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోవడానికి కారణమయ్యాయి. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఉన్నారు. లండన్‌లో రాజకీయ ఆశ్రయం పొందుతారని ప్రచారం జరుగుతోంది.

# జమాన్ గురించి హసీనాను ముందే హెచ్చరించిన భారత్



**ఢాకా, ఆగస్టు 6:** బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళన రాజకీయ రంగు పులుముకుంది. హింసను ఆపలేక షేక్ హసీనా గద్దె దిగాల్సి వచ్చింది. ఫలితంగా బంగ్లాదేశ్ సైన్యం పాలనలోకి వెళ్లింది. సైనికాధిపతి జనరల్ వకార్-ఉజ్- జమాన్ నేతృత్వంలో అక్కడి తాత్కాలిక ప్రభు త్వం ఏర్పాటు కానుంది. మరి ఈ అల్లకల్లోలానికి కారకులెవరు? నిరసనలను అరికట్టాల్సిన సైన్యాధిపతే అల్టిమేటమ్ ఎందుకిచ్చారు?

**విపక్షాలకు జమాన్ మద్దతు?**

ఆందోళనలు హింసాత్మక రూపు దాల్చడంతో రాజీనామా చేయాలంటూ సైన్యం హసీనానకు 45 నిమిషాల సమయాన్ని ఇచ్చింది. దీంతో ఆమె పదవి నుంచి దిగిపోయి సోదరు షేక్ రెహానాతో కలిసి దేశాన్ని వీడారు. ఈ పరిణామాలు జరిగిన కాసేపటికే హసీనాకు ప్రధాన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ప్రధాని ఖలీదా జియా (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ)ను జైలు నుంచి విడుదల చేస్తూ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ ఆదేశాలు జారీ చేయడం చర్చనీయాంశమైంది. ఇవన్నీ చూస్తుంటే రిజర్వేషన్లపై విద్యార్థుల చేస్తున్న ఆందోళనలను హసీనా ప్రత్యర్థులు తమకు అనుకూలంగా మార్చు కున్నట్లు స్పష్టమవుతోంది. బిఎన్‌పి, దాని మిత్రపక్షమైన జమాత్-ఎ-ఇస్లామీ వంటి పార్టీలు ఈ ఆందోళనల వెనుక ఉన్నట్లు తెలుస్తోంది.

**నాడు భారత్ మాట విని ఉంటే..**

కాగా వకార్-ఉజ్-జమాన్ ఈ యేడాది జూన్ 23న బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా నియమితులయ్యారు. అయితే, అతడి గురించి హసీనాను భారత్ యేడాది ముందే హెచ్చరించినట్లు సమాచారం. జమాన్ చైనా అనుకూల వ్యక్తి అని, అతడితో జాగ్రత్తగా వ్యవహరించాలని భారత జాతీయ భద్రతా మండలికి చెందిన కొందరు ఉన్నతస్థాయి అధికారులు హసీనాను అప్రమత్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయినప్పటికీ హసీనా ప్రభుత్వం అతడి నియామకానికే మొగ్గుచూపింది.

**అయిష్టంగానే ఎన్నికల్లో పోటీ..**

ఇదిలా ఉండగా.. ఈ యేడాది జనవరిలో జరిగిన బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు హసీనా తొలుత విముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మద్దతుదారుల బలవంతం మేరక అయిష్టంగానే ఆమె బరిలోకి దిగారు. ఐదోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు కానీ, సైన్యం కుతంత్రాలతో అనూహ్యంగా పదవీచ్యుతురాలు కావడంతోపాఉట దేశాన్ని కూడా వీడాల్సిన పరిస్థితి ఎదురైంది.

**ఎవరీ జమాన్?**

58 యేళ్ల వకార్-ఉజ్-జమాన్ నాలుగు దశాబ్దాల పాటు మిలిటరీలో ఉన్నారు. డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్స్ పూరినత చేశారు. గతంలో ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ విభాగంలో ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా పనిచేశారు. చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా విధులు నిర్వర్తించారు. ఆర్మీని ఆదునికీకరించడంతో కీలక పాత్ర పోషించిన అతడి సేవలను గుర్తించి ఈ యేడాది జూన్‌లో మూడేళ్ల పదవీ కాలానికి గానూ సైన్యాధిపతిగా హసీనా నియమించారు. అయితే, బాధ్యతలు చేపట్టిన నెల రోజులకే హసీనాను గద్దె దింపి పాలనా పగ్గాలు అందుకోవడం గమనార్హం. మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. మాజీ సైన్యాధిపతి ముస్తఫిజుర్ రెహమాన్ కుమార్తెను జమాన్ వివాహం చేసుకున్నారు. షేక్ హసీనాకు ముస్తఫిజుర్ రెహమాన్ వరుసకు మామయ్య అవుతారు.



# బీమాపై జిఎస్టీని నిరసిస్తూ ఇండియా కూటమి ప్రదర్శన

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఇండియా కూటమి పార్టీలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శనకు దిగారు. జీవితబీమా, ఆరోగ్యబీమా ఉత్పత్తులపై 18శాతం జిఎస్టీ విధించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ జీఎస్టీని రద్దుచేయాలని డిమాండ్‌చేసారు. టిఎంసి, కాంగ్రెస్, ఆప్, ఎన్సీపీ వంటి పార్టీలు ఈ నిరసనలో పాల్గొన్నాయి. పార్లమెంటు మకర్‌ద్వారం వద్ద ఉన్న మెట్లపై ఈ నిరసన ప్రదర్శననిర్వహించారు. పన్ను ఉగ్రవాదం పేరిట రాసి ఉన్న ప్లకార్డులు చేతపట్టి నిరసనకారులు ప్రదర్శనలో నినాదాలు చేసారు. బీమా ఉత్పత్తులపై జీఎస్టీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. టిఎంసి ఎంపిలు ఈ అంశాన్ని పార్లమెంటులో కూడా లేవనెత్తారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈ విషయమై ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖకూడా రాసారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా సీతారా మన్‌కు లేఖరాసి బీమా ఉత్పత్తులపై జీఎస్టీ విధించడాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. దీనివల్ల వ్యక్తుల జీవితాలపై అనుకోని ప్రభావం పడుతుందని, అలాగే బీమారంగంలో అనిశ్చితి కూడా పెరుగుతుందని, వృద్ధి మందగిస్తుందని ఆయన చెప్పారు.

# ఒక రోజు మా సీట్లో ఉంటే ఒత్తిడి తెలుస్తుంది..

## న్యాయవాదులపై సుప్రీం చీఫ్ జస్టిస్ అసహనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** న్యాయవాదులపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. న్యాయవాదులు ఒక రోజు తమ స్థానంలో కూర్చుంటే అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలుస్తుందని ఘాటుంగా బదులిచ్చారు.ఒకేసులో న్యాయవాది విచారణ ఆలశ్యం అవుతోందని, ముందుగా విచారణ చేపట్టాలని, తేదీని చెప్పాలని కోరడంతో సిజై మండిపడ్డారు. కోర్టుకు ఆదేశాలు జారీచేయొద్దంటూ హెచ్చరించారు. మంగళవారం సుప్రీంకోర్టులో మహారాష్ట్రలో శివసేన ఎమ్మెల్యేలు,ఎన్సీపీ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన పిటిషన్లపై విచారణజరిగింది. ఎమ్మెల్యే అనర్హత కేసులో శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు నిరాకరించారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ శివసేన యుబిటి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈకేసు విచారణ మంగళవారం సుప్రీంకోర్టులో విచారణకు రాగా త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోకేసు విచారణను సత్వరమే చేపట్టాలని కోర్టును కోరారు. ఎన్నికలు సమీపిస్తున్నందున విచారణ తేదీని నిర్ణయించాలని కోరారు. ప్రతివాదులు డాక్యుమెంట్లు పరిశీలనకోసం కొంత సమయం కావాలని కోరారు. దీనితో కోర్టు గురువారం వరకూ సమయం ఇచ్చింది. దీనితో శివసేన యుబిటి తరపున ఆయ్యవాది అంతకన్నా ముందే విచారణజరపాలని కోరారు. ఈ క్రమంలో అసహనానికి గురైన సిజెఐ సదరు న్యాయవాదిపై మండిపడ్డారు. న్యాయయమూర్తులకు ఆదేశాలు ఇవ్వవద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టం వచ్చిన తేదీ కావాలని డిమాండ్ చేస్తున్నారని కోర్టుపై ఎంత ఒత్తిడి ఉందో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. న్యాయవాదులు ఒకరోజు తమ స్థానాల్లో కూర్చోవాలని అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలుస్తుందన్నారు. కోర్టుపై ఒత్తిడి తేవద్దని, ప్రతికేసును విచారిస్తామన్నారు. తమపై ఉన్న పని ఒత్తిడి అర్థంచేసుకోవాలని చెప్పారు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలో శివసేన ఎమ్మెల్యేలు పలువురు ఉద్ధవ థాక్రేకు వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. దీనితో



ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ థాక్రే వర్గం స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే శరద్ పవార్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కూడా తిరుగుబాటు చేసి ప్రభుత్వంలో చేరిన సంగతి తెలిసిందే. దాంతో రెండుపార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ విషయంలో అజిత్‌పవార్ గ్రూప్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు పంపించింది. విచారణ సందర్భంగా అజిత్‌వర్గం సమాధానంచెప్పేందుకు మూడువారాలు గడువు కోరింది. అందుకు కోర్టుకూడా అనుమతినిచ్చింది.

# అద్వానికి మరోసారి అస్వస్థత: ఆసుపత్రిలో చేరిక

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బిజెపి వృద్ధ నేత,మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వాని మరోసారి అస్వస్థతకు గురికావడంతో మంగళవారం ఆయన్ను ఢిల్లీలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. 96 యేళ్ల అద్వాని అవిభాజ్య భారత్‌లో పుట్టారు. జులై మొదటి వారంలో కూడా అద్వాని అస్వస్థతకు లోనుకావడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్చిన సంగతి తెలిసిందే. ఇపుడు మళ్లీ అస్వస్థతకు గురికావడంతో ఢిల్లీ అపోలో ఆసుపత్రిలో చేర్చారు.



ఆయన్ను రెండు రోజులపాటు పర్యవేక్షణలో కొనసాగిస్తామని అపోలో వైద్యులు చెప్పారు. నరాల వ్యాధిని పుణులు సీనియర్ కన్సల్టెంట్ డా.వినీత్ సూరి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఆయన్ను పర్య వేక్షిస్తుంది.అంతకుముందుఆయనున్న అఖిల భారత వైద్యవిజ్ఞానసంస్థ (ఎయిమ్స్)లో చేర్చారు. ఒక రోజు మొత్తం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న అద్వానిని తదనంతరం డిశ్చార్జి చేసారు. ప్రస్తుతం మరోసారి ఆయన్ను ఆసుపత్రిలో వైద్యనిపుణులు బృందం నిశిత పర్యవేక్షణలో ఉంచింది.



## ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరణ పక్కాగా జరగాలి

### జీవీఎంసీ కమిషనర్ పి సంపత్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ పక్కాగా జరగాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 28వ వార్డు పరిధిలని రామనగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు ఈ సందర్భంగా జివిఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నివాసిత ప్రాంతాలలో ప్రతిరోజు క్లాప్ వాహనాల ద్వారా చెత్త సేకరణ జరపాలని కాలువలలో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కారి ్మకులచే నిత్యం వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్మికులచే నిత్యం వ్యర్థాలను తొలగించి మురుగునీరు సాఫీగా పోయే విధంగా చూడాలని జోనల్ కమిషనర్ ప్రసాద్ రావును ఆదేశించారు. వాణిజ్య సముదాయములు దుకాణదారులు కాలువల లో చెత్త వేయకుండా డస్ట్ బిన్ల ఏర్పాటు చేసుకొని జివిఎంసీ చెత్త తరలించే వాహనానికి నేరుగా అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు కాలువలలో బహిరంగ ప్రదేశాలలో నివాసితులు వ్యర్థాలు వేయకుండా వారంలో పెరిగిపోయినందున దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని అందుకు కాలువలలో పూడికలతో పాటు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని నెహ్రూ నగర్ ధోబి ఖానాను ఆనుకున్న ప్రధాన కాలువలలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వారంలో ఒకరోజు కాలువలఓ పూడికలు తొలగించాలని ఏఎమ్ఓహెచ్ డా.రాజేష్, కమిషనర్లు ఆదేశించారు. నె హ్రూ నగర్ ప్రధాన కాలువను ఆనుకొని వున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క పిల్లర్లకు మరమ్మత్తులు చేపట్టాలని కాలువలపై వున్న పలకలను పూర్తిగా మూసివేయకుండా చెత్త తీసేందుకు వీలుగా పలకలను అమర్చాలని కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషిని ఆదేశించారు. పలుచోట్ల కాలువగుండా తాగునీరు పైపులను గమనించి మంచినీరు పైపులు లోని నీరు కలుషితం కాకుండా నీటి పైపులు క్రమ పద్ధతిలో మార్పు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈపర్యటనలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ యూన్నీ టిపిఓ వినయ్ ప్రసాద్, సహాయక ఇంజినీర్ జాన్సన్ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొత్సకుటుంబం మొత్తాన్ని ప్రజలు ఓడించారు : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖపట్నం ఆగస్టు 6, ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో కుటుంబంతో సహా ఓడిపోయిన బొత్స సత్యనారాయణ తిరిగి ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ ప్రశ్నించారు. అసలు అతను ఏ విధంగా గెలుస్తారో, గెలిచే అర్హత ఏ విధంగా ఉందో 48 గంటల్లోగా చెప్పాలని సవాల్‌చేశారు. ఇదే అంశమై భీమిలిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామ్ మాట్లాడుతూ ప్రజల ప్రత్యక్షంగా ఓట్లు వేసి గెలిపించే ఎన్నికల్లో కనీసం ప్రభావం చూపలేకపోయిన బొత్స కుటుంబం ఇక రాజకీయాల నుంచి కనుమరుగైందన్నారు. అయినప్పటికీ కూడా తగుదునమ్మా అంటూ మళ్ళీ ఎన్నికలకుసిద్ధం అవుతుండడం హాస్యాస్పద oగా ఉందన్నారు. విశాఖలో వైసీపీ తగిన నాయకులు లేనందువల్లే పక్క జిల్లా నుంచి బొత్సను దిగుమతి చేసుకున్నారని రామ్ ఎద్దేవా చేశారు. ఇదిలా ఉండగా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజలు నేరుగా ఓటు వేయరని కానీ ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు, జడ్పిటీసీలు, ఎంపిటీసీలు, కార్పొరేటర్లు ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ప్రజల మనోభావాలను వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు గమనించే ప్రజా వ్యతిరేక పాలనతో విసిగి వేసారి పోయిన ప్రజలు గతంలో 151 అసెంబ్లీ స్థానాలను ఇచ్చిన వైసీపీకి తాజా సార్వత్రిక ఎన్నికలలో కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేసి వైయస్ జగన్ పార్టీని పాతాళానికి తొక్కారన్నారు. దీనిని బట్టి ప్రజల మనోభావం ఏమిటో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో నిజంగా సాధారణ ప్రజలకే గనుక ఓటు వేసే అవకాశం ఉంటే మరోసారి బొత్సకు గట్టిగా బుద్ధి చెప్పేవారన్నారు.ఈ కార్యక్రమంలో గండి బోయిన పోలిరాజు టీడీపీ సీనియర్ నాయకులు, కొరాడ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్డంగి లూథరన్ ఎయిడెడ్ పాఠశాలను డిఇఓ ఆకస్మిక తనిఖీ

### లూథరన్‌లో బోగస్ హాజరుపై విచారణ చేయాలని ఉన్నతస్థాయి అధికారులు ఆదేశాలు : జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు

రాజవొమ్మంగి, ఆగస్టు 6, ప్రభాతవార్త



జెడ్డంగి గ్రామంలో గల లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం అల్లూరి జిల్లా విద్యాధికారి బ్రహ్మాజీరావు మంగళవారం ఆక స్మిక తనిఖీ చేసారు. విద్యార్థులు బోగస్ హాజరుతో ఉపాధ్యాయులు పోస్టు లు కోరడంపై ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాలు ప్రకారం ఈతనిఖీని నిర్వ హించినట్టు డిఇఓ అన్నారు. జిల్లాలో 18 లూథరన్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయన్నారు. జెడ్డంగి లూథరన్ ఎయిడెడ్ పాఠశాలలో రికార్డులను తనిఖీలు చేసి విద్యార్థుల హాజరును పరిశీలించారు. త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్డు, కిచెన్‌షెడ్ వంటి కనీస సౌకర్యాలు లేవని ఉపాధ్యాయులు సుహాసిని చెప్పిన వివరాలను పరిశీలించి నమోదు చేసుకున్నారు. విద్యార్థుల పఠనాశక్తిని ఆయన పరిశీలించారు. పాఠశాల భవనం శిథిలావస్థకి చేరిందన్నారు. వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు పంపుతామన్నారు. జిల్లావిద్యాధికారి బ్రహ్మాజీరావు, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, ఆదివాసీ నేత తెల్ల రాంబాబు, ఉపాధ్యాయురాలు సుహాసిని పాల్గొన్నారు.

## వరద మండలాలలో రైతులకు 200 టన్నుల పశుగ్రాసం పంపిణీ



కూనవరం, ఆగస్టు 6, (ప్రభాతవార్త)

వరదల కారణంగా పశువులకు మేత కొరత ఏర్పడటంతో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో వరద మండలాలలో 200 టన్నుల పశుగ్రాసం రైతులకు పంపిణీ చేశారు. అల్లూరి జిల్లా కూనవరం మండలంలో 50 టన్నులు, ఎటపాక మండలంలో 50 టన్నులు, చింతూరు మండలంలో 25 టన్నులు, విఆర్‌పురం మండలంలో 75 టన్నుల పశుగ్రాసాన్ని మంగళవారం రోజున పంపిణీ చేశారు. కూనవరం మండలం లోని ప్రతీ సచివాలయంలోనూ, పశువుల ఆసుపత్రుల వద్ద రైతులకు పశుగ్రాసాన్ని పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక పశువైద్యాధికారిణి డాక్టర్ మాధవీలత, స్థానిక ప్రజా ప్రతినిధులు, తెలుగుదేశం నాయకులు ఎడవల్లి భాస్కర్, చెలకాని ఉమ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండారు సాంబశివ, హెచ్ రాము, కూటమి నాయకులు, రైతులు, పశుసంవర్ధకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతూరు మన్యంలో చిన్నారుల వరస మరణాలు

### సకాలంలో వైద్యం అందక-పసరు మందులే దిక్కు - మారుమూల మన్యం గ్రామాల్లో అందని వైద్యం - నేటికి రహదారి సౌకర్యానికి నోచుకోక అవస్థలు

చింతూరు ఆగస్టు6 ప్రభాతవార్త





చింతూరు మన్యంలో చిన్నారుల వరస మరణాలు హడలెత్తిస్తు న్నాయి. మారుమూల గ్రామాల్లో వైద్యం అందని ద్రాక్షగా మారింది. వారం రోజుల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతి చెందటం సంచలనం రేపుతుంది. మృతి చెందిన చిన్నారులంతా ఎగ ఊపిరి (డొక్కలు లాగటం) సమస్యతోనే మృత్యువాత పడటం గమనార్హం. పాలక ప్రభుత్వాలు మన్యం గ్రామాల్లో కోట్లు వెచ్చించినా మన్యం ప్రాంతాల్లో పరిస్థితులు మాత్రం మారటం లేదు. మారుమూల పల్లెల్లో కూడా వైద్యం అందుబాటులో ఉండాలని చేస్తున్న ప్రణాళికలు గాలిలో మేడలుగానే మిగు లుతున్నాయి తప్ప గిరిజనులకు ఒరిగేది మాత్రం శూన్యం. పసిపిల్లలు మృత్యువాత పడుతుంటే వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు విమర్శలకు తావు ఇస్తుంది.పసరు మందులు వాడటం వల్ల చిన్నారులు మృతిచెందారని చెపుతున్నారు తప్ప, అసలు పసరు మందులు ఎందుకు వాడాల్సి వచ్చింది అనే దానిపై దృష్టి పెట్టకుండా ఉన్నతాధికారులను తప్పుద్రోవ పట్టిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తమ బిడ్డ ప్రాణాలను పసరు మందు అయినా కాపాడక పోతుందా? అన్న చిన్న ఆశతో పసరు మందు వైపు ఆ తల్లిదండ్రులు మొగ్గు చూపాల్సిన పరిస్థితి అక్కడ దాపురించింది. రహదారి సౌకర్యం లేని గ్రామాల్లో వర్షాకాలం వస్తె అక్కడి పరిస్థి తులను ముందుగానే అంచనా వేసి వారానికి ఒకరు చొప్పున ఎయన్‌యంలను అందుబాటులో ఉండేలా చూడాల్సిన అధికారులను పట్టీపట్టనట్లు వ్యవహరించటం గమనార్హం. రెండు రోజులు అయినా ఆ గ్రామం వైపు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కాని అధికా రులు కాని కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నడుముల లోతు వరదనీటిలో మీడియా బృందం వాగుదాటి బాధిత కుటుంబం వద్దకు వెళ్ళితె మృతిచెందిన బాలుడి తల్లి రమ్య నడవలేని స్థితిలో ఉంది. ఆమెకు తక్షణం వైద్యం అవసరం. ఎటువంటి కమ్యూనికేషన్ లేని కుగ్రామం అది.అత్యవసరమైనా అక్కడ ఏదిక్కులేదు. కనీసం 2కి.మీ.వరకు అంబులెన్స్ వెళ్ళే పరిస్థితి కూడా లేదు.పైగా నడుముల లోతు వాగుదాటాల్సిందే. అంటె పరిస్థితి ఎంత ధారుణంగా ఉందో అనటానికి ప్రత్యక్ష ఉధాహరణ ఇది.చింతూరు మండలం వంకగూడెం గ్రామానికి చెందిన కారం మహేష్,రమ్య దంపతులు కుమారుడు నాలుగు నెలల పసిబిడ్డకు గత బుధవారం రాత్రి శ్వాస ఆడక ఎగూపిరి పీలుస్తున్నాడు.తమ బిడ్డకు వచ్చిన సమస్యను తీర్చటానికి ఆ గ్రామములో వైద్యం చేయటానికి కనీసం ఎయన్‌యం,ఆశా ఎవరు అందుబాటులో లేక,రహదారి లేక,వాగు పొంగి ప్రవహిస్తుంటె, పసిబిడ్డ గురకపెడు తుంటె తల్లడిల్లిన ఆ తల్లిదండ్రులు గత్యంతరం లేని పరిస్థితిలో పసరుమందు పోయాల్సి వచ్చింది. బాబుకు పసరుమందు పోయటంతో పాటు తల్లికూడా ఆ పసర మందును సేవించింది.తన పాలద్వారా ఆ పసరమందు తన బిడ్డను కాపాడుతుందని ఆ తల్లిభావించింది. సోమవారం వాగు తగ్గుముఖం పట్టడంతో అతికష్టం మీద పీకలలోతు వాగును దాటి ఏడుగురాళ్ళపల్లి పిహెచ్‌సికి బాబును తరలించారు.అక్కడి నుండి చింతూరు సిహెచ్‌కి తరలించారు.అప్పకే పరిస్థితి విషమించిందని పసిగట్టిన వైద్యులు భద్రాచలం తరలించాలని చెప్పటంతో అంబులెన్స్‌లో భద్రాచలం తరలిస్తుండగా మార్గ మధ్యలో ఆ పసికందు ప్రాణాలు విడిచాడు. సోమవారం మృతదేహాన్ని తమ గ్రామానికి తరలించిన ఆ కుటుంబం మంగళవారం కార్యక్రమాలను పూర్తి చేసింది. వాగులో నడుములోతు నీరు ఉంది. వందలమంది బంధువులు వాగుదాటి కార్యానికి హాజరై వెనుతిరిగారు. కాని వైద్యఆరోగ్యశాఖ నుండి ఆ గ్రామానికి వెళ్ళటానికి వచ్చిన బృందం మాత్రం వాగు వద్ద నుంచి వెనక్కు తిరిగివెళ్ళిపోయింది. మన్యం గ్రామాల్లో అత్యవసర పరిస్థితి ఉన్నా తక్షణం స్పందించాల్సిన వైద్యఆరోగ్య శాఖ తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్క చింతూరు మండలానికి చెందిన ఐదుగురు చిన్నారులు వారం రోజుల వ్యవధిలో ఒకే కారణంతో మృతిచెందారు. అంటె చదలవాడకు చెందిన సొందల దేవిరెడ్డి-భద్రామ్మ బిడ్డ (3నెలలు), సింగన్నగూడెం గ్రామానికి చెందిన సవలం కన్నారావు-స్వాతిల కుమారుడు(3నెలలు), బోడ్డుగూడెం గ్రామానికి చెందిన సమ్మక్క కుమార్తె (13నెలల) చిన్నారి, గంగన్న మెట్ట గ్రామానికి చెందిన సున్నం దుర్గయ్య కుమారుడు (2నెలలు), సోమవారం ఒంకగూడెం గ్రామానికి చెందిన కారం మహేష్-రమ్యల కుమారుడు (4నెలలు) ఇలా వారం వ్యవధిలో ఐదుగురు చిన్నారులు మృతిచెందారు. ఈ అన్ని గ్రామాల పరిధిలో ఆశా, హెల్త్‌వర్కర్స్, ఎయన్‌యం,సూపర్ వైజర్స్,హెల్త్ అసిస్టెంట్ వీరిపై పర్యావేక్షణకు వైద్యాధికారులు,వారిపై ఉన్నతాధికారులు ఇలా వ్యవస్థలు ఉన్నా ఎక్కడ లోపం ఉందో తెలియదు కాని జరగాల్సిన నష్టం మాత్రం జరుగుతుంది. ఐదుగురు చిన్నారుల ప్రాణాలు మాత్రం గాలిలో కల్సిపోయి వారి తల్లిదండ్రులకు మాత్రం పుట్టెడు దుఖా:న్ని మిగిల్చాయి. ఆ గ్రామాన్ని సందర్శించిన ప్రభాతవార్తకు ఆ గ్రామస్తులు కన్నీటితో విన్నవించిన యదార్ధ ఘటన ఇది.అధికారులు ఏమేరకు స్పందిస్తారో వేచి చూడాలి.

## సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో ఆధ్వర్యంలో ఎనేబ్లింగ్ పీపుల్

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఒలింపిక్ పారాలింపిక్ గేమ్స్ అభిమానులతో సమా ప్రజల కోసం ఒక కొత్త డిజిటల్ కమ్యూనిటీని ప్రారంభించడానికి ప్రోత్సహించడానికి ప్రపంచ వ్యాప్త ఒలింపిక్ పారాలింపిక్ స్మార్ట్‌ఫోన్ భాగస్వామి సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ జూలై 31 న పారిస్‌లో అంతర్జాతీయ ఒలిపింక్ కమిటీ తో కలసి టుగెదర్ ఫర్ టుమారో ఎనేబ్లింగ్ పీపులు అతనే కార్యక్రమాన్ని నిర్వహించింది. మల్టీ యూజ్ ఎగ్జిబిషన్ స్పేస్ స్మాట్ 24లో జరిగింది.

## కూటమి కుట్రలన్ని తిప్పికొడతాం

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

కొంత మంది వైసిపి జెండాతో గెలిచిన కార్పొరేటర్లును కూటమి తీసుకున్నా, తమ ప్రణాళిక తమకు ఉందని వైసిపి సీనియర్ నాయకులు వై.వి.సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం ఆశీలుమెట్ట వద్ద గల ఓహోటల్లో వైసిపి నాయకులతో సమావేశంను ఏర్పాటు చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖలో జరగనున్న స్టాండింగ్‌కమిటి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు వైసి పి ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు,కార్పొరేటర్లతో సమావేశం ఏర్పాటు చేసామయ్యామని తెలిపారు. తప్పకుండా అందరూ గెలిపిస్తారని ఆశాభావాన్ని వ్యక్తంచేసారు. ఇప్పటికే జగన్మోహనరె డ్డి కూడా వారిని కోరినట్టు తెలిపారు.రాజకీయ నాయకులు విలువలతో కూడిన రాజకీయాలు చేయాల ని, తిరిగి వైసిపి అధికారంలోకి వచ్చాక కూటమి నాయకులు చేస్తున్న అక్రమాలను ఎండగడతామన్నా రు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 శాతం ఓటింగ్ తమ పార్టీకి ఉన్నా, వాళ్ళ అభ్యర్థులను నిలబెడు తున్నారంటే వారు ఏ స్థాయిలో రాజకీయాలు చేస్తున్నారో అర్థమవుతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో జగన్మోహనరెడ్డి ఆశయాల మేరకు విజయం సాధిస్తామని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.

## వేడెక్కుతున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

అనకాపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎమ్మెల్సీ ఉప ఎన్నిక అధికార ప్రతిపక్ష పార్టీలలో కాక పుట్టిస్తుంది. ఇరు పార్టీలు ఈ ఎన్నికను ప్రతిష్టత్మకంగా తీసుకున్నాయి. కూటమి సభ్యుల కంటే వైసీపీ సభ్యులు రెండితలు ఉన్నప్పటికి వైసీపీలో గుబులు కనిపిస్తుంది తమ పార్టీ అధికారంలో ఉన్నప్పటికి ఉత్సవ విగ్రహాలుగా గుర్తింపు లేకుండా ఉన్నామని అధికారం పోయాక ఇంకా ఆ పార్టీలో కొనసాగడం దండగ అనే అభిప్రాయం అధిక శాతం వైసీపీ సభ్యులలో వ్యక్తం అవుతోంది. అయితే కూటమి పార్టీల తలుపులు బార్లాగా తెరలిచిలేని కారణంగా వైసీపీ సభ్యులు డోలాయమానంలో ఉన్నారు. ఈ ఉప ఎన్నికను పురస్కరించుకుని కొంతమంది ప్రజా ప్రతినిధులు డబ్బులు కూడా డిమాండ్ చేస్తుండడం వైసీపీ నాయకులకు మింగుడు పడటంలేదు. దీనికి తోడు వైసీపీ విజయానికి ఇద్దరు. ముగ్గురు నాయకులు మినహా మిగిలిన వారు ఈ ఎన్నికను సీరియస్‌గా తీసుకోవడం లేదు. అలాగే మరికొందరు కోవర్ట్‌లుగా మారడంతో అవసరమైన బలం ఉన్నప్పటికి వైసీపీని ఓటమి భయం వెంటాడుతుంది.

### గెలుపు బాధ్యతలు పల్లా భజస్కంధాలపై....

కూటమి పార్టీల నుంచి ఆశావాహుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికి కేవలం నాలుగు పేర్లను మాత్రమే అధిష్టానంకు పంపించారు. మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జీ పీలా గోవిందసత్యనారాయణ, టీడీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు మాడుగుల నుంచి పీవీజీ కుమార్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు. వీరి పేర్లు అధిష్టానంకు ఫ్యాక్స ద్వారా పంపారు. కూటమి అభ్యర్థి పేరు బుధవారం వెలువడే అవకాశం ఉంది. అభ్యర్థి ఎవరైనప్పటికి గెలుపు బాధ్యతలు మాత్రం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భుజస్కంధాలపై ఉంచారు. పల్లాకు ఇటు విశాఖ సిటీతో విశాఖ రూరల్ జిల్లాలో మంచి పరిచయాలు ఉన్నాయి. అలాగే గెలుపుకు అవసరమైన వ్యూహ రచనలో పల్లా దిట్ట అనే చెప్పాలి. సోమవారం తన గృహంలో కూటమి నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి గెలుపు వ్యూహాలు రచించారు. కొందరు నాయకులకు కీలక బాధ్యతలు అప్పగించినటుల తెలిసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి ఎన్నిక కనుక గెలుపు కూటమి ప్రభుత్వానికి ఇవ్వాలనే తపన పల్లా శ్రీనివాసరావులో కనిపిస్తుంది.

### జగన్‌ను కలవనున్న వైసీపీ ప్రజా ప్రతినిధులు...

వైసీపీకి భారీ సంఖ్యలో సభ్యులు ఉన్నప్పటికి ఓటమి భయం వారిని ఎంటాడుతుంది చోడవరం మాడుగల నియోజకవర్గాల ప్రజాప్రతినిధులతో బొత్స సత్యనారాయణ చోడవరంలో సమావేశం నిర్వహించారు., కూటమి అభ్యర్థికి గెలతిచేంతా సంఖ్యా బలం లేనప్పటికి బరిలోకి దిగుతున్నారని వైసీపీ సభ్యులపై ప్రలోభాల వల విసిరే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని బొత్స సూచించారు. జరిగిన ఎన్నికల్లో అల్లూరి జిల్లా మినహా ఉత్తరాంధ్రలో ఉనికి కోల్పొయిన వైసీపీకి ఇప్పుడు గెలుపు అనివార్యంగా మారింది. అందుకే సీనియర్ నేత బొత్సాను జగన్ బరిలోకి దించారు. బొత్సాకు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు భోగట్టా కాగా వైసీపీసభ్యులందరినీ బస్సులలో జగన్ దగ్గరకు తీసుకువెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రతి సభ్యునితో జగన్ మాట్లాడుతారని అందుకే బస్సులలో తీసుకువెడుతున్నట్లు వైసీపీ నాయకులు చెబుతున్నారు. అయితే కేవలం సమావేశం కోసమా.? లేక ఎన్నికల తేదీ వరకూ వారిని క్యాంపు కార్యాలయంలో ఉంచుతారా? అనే సందేహాలు వైసీపీలోనే వ్యక్తం అవుతున్నాయి.ఎందుకంటే కూటమి నాయకులు ప్రలోభాల ఎరవిసిరి తమ సభ్యులను లాక్కుంటారనే భయం వైసీపీని వెంటాడుతుంది.

## విశాఖలో ఐదు సంవత్సరాల్లో కేవలం ఒక్కటే పరిశ్రమ

7వ పేజీ తరువాయి..

మరిన్ని చేయించాలి కేంద్రానికి శ్రీ భరత్ విజ ్ఞప్తి చేశారు. కాన్సర్ స్క్రీనింగ్, దానిఆవశ్యకత గురించి కీలకమైన అంశాలను లోకసభలో ప్రస్తావించారు. గత ఐదేళ్లలో దేశంలో క్యాన్సర్ కేసులు 13శాతం పెరిగాయిని 2025నాటికి 1.57మిలియన్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని పరిశోధనా సంస్థలు చెబుతున్నాయిని ఆయన వివరించారు. క్యాన్సర్ లాంటి ప్రమాదకరమ వ్యాధులను ముందస్తుగా గుర్తించడం వల్ల ఎక్కువ మంది ప్రాణాలను కాపాడుకోవచ్చని శ్రీభరత్ గుర్తు చేశారు. అమెరికాతో పోలిస్తే భారతదేశంలో స్క్రీనింగ్ రేట్లు చాలా తక్కువగా ఉన్నాయని ఈ విషయంలో మెరుగులు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. స్క్రీనింగ్ టెస్టులను మరిన్ని చేయించడం కాన్సర్ పరిశోధనలను మరిన్ని నిధులు కేటాయించడం ఆర్టిసిఫికల్ ఇంటలిజెన్స్ ద్వారా కాన్సర్ గుర్తింపు, ఇతర చికిత్సలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కేంద్రానికి శ్రీభరత్ విజ్ఞప్తి.

## సమస్యలపై బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు వినతి

నర్సీపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బిఆర్ అంబేదక్కర్ గురుకుల పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న పురుష ఔట్ సోర్సింగ్ సిబ్బందిని నియమించాలని అదేవిధంగా బాయ్స్ హాస్టల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని తొలగించి అక్కడ పురుషులను నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కొంతమంది కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారికి వారి స్వస్థలంలోనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో కాని సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో కాని సర్ధుబాటు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## మాకు బలం ఉంది గెలుస్తాం... ప్రయత్నాలు మానుకోండి

నక్కపల్లి, ఆగస్టు 6, ప్రభాతవార్త

మాకు సంపూర్ణమైన బలం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో విజయం సాదించడం ఖాయమని బలం లేనివారు అధికారం ఉంది కదా అని పక్క మార్గాలు పట్టవద్దని రాష్ట్ర మాజీ మంత్రి ప్రస్తుత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ అన్నారు మంగళవారం సాయంత్రం ఎస్ రాయవరం మండలం అడ్డురోడ్డులో మైక్రోపేట నియోజకవర్గానికి చెందిన వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ జడ్పిటిసి సభ్యులతో బొత్స భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డబ్బుతో ఓట్లు కొనాలని ప్రయత్నాలు మొదలుపెట్టారని ఓట్లు కొనడం ప్రజా స్వామ్యంలో మంచి పద్దతి కాదని ఎద్దేవా చేశారు. వైసీపీ 600పైగా సభ్యుల బలం ఉందని కూటమికి 200మంది సభ్యుల బలం మాత్రమే ఉందని బొత్స పేర్కొన్నారు. ఎంపీటీసీ జెడ్పీటీసీల గౌరవాన్ని కాపాడే బాధ్యత మాపై ఉందన్నారు. ఒకరేమో చెత్త నుంచి సంపద సృష్టిస్తాము అంటారు. మరొకరు ఎలాగైనా సంపద సృష్టస్తానని ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఎన్నికల తరువాత రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఇప్పటి వరకూ ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా చంద్రబాబు చెపుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో తెలిసి కూడా తెలిసి కూడా ఇన్ని పథకాలను ఇస్తామని ఎలా చెప్పారని ప్రశ్నించారు. ప్రజలు అమాయకులు పిచ్చోళ్ళు కాదు విషయాన్ని తెలుసుకుని మాట్లాడాలని ఆశా జీవులు అని తెలిపారు. ఏ ప్రభుత్వం అయినా ప్రజల సంక్షేమం కోసమే పాటుపడాలని అన్నారు. ఐక్యంగా పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో స్థానిక సంస్థల కోటా నుంచి ఎమ్మెల్సీగా విజయం సాదించే విషయంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు నాయకత్వంలో పార్టీ నాయకులు రాష్ట్ర మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చిక్కాల రామారావు, బొలిశెట్టి, గోవిందు మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, సీరం నరసింహమూర్తిల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, చంటిబాబు రాజు, కొణతాల శ్రీను, దగ్గుపల్లి సాయి, జగతా శ్రీను, ఎంపీపీలు జడ్పిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత వస్త్రాలను ప్రోత్సహించేందుకు అమెజాన్‌తో ఆప్కో హ్యాండ్లూమ్స్

ఆరిలోవ, ఆగస్టు 6, ప్రభాతవార్త

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారతదేశం యొక్క మహోన్నత చేనేత వారసత్వాన్ని కొనసాగించేందుకు అమెజాన్‌తో కలిసి ఆప్కో హ్యాండ్లూమ్స్ భాగస్వామ్యం చేసుకుంది. చేనేత వస్త్రాలను ప్రోత్సహించేందుకు అమెజాన్ స్థానిక కళాకారుల అభ్యున్నతికి అంకితమైన ఆప్కో హ్యాండ్లూమ్స్ వంటి వ్యాపారాలపై దృష్టి సారించింది. ఏపీలో చేనేతపై ప్రేమ, సమాజపు సాంస్కృతిక చరిత్రలో లోతుగా పాతుకుపోయిందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. ఆప్కో హ్యాండ్లూమ్స్‌గా ప్రసిద్ధి చెందిన ఏపీ స్టేట్ కో ఆపరేటివ్ సొసైటీ స్వచ్ఛమైన అంకితభావంతో ఈ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. 1976లో స్థాపించబడిన ఆప్కో హ్యాండ్లూమ్స్ అనేక మంది కళాకారులు చేనేత సంప్రదాయాన్ని పునరుద్ధరించాలనే లక్ష్యం నుండి పుట్టిందన్నారు. వెయ్యి మందికీ పైగా నేత కార్మికులకు వారి నైపుణ్యాన్ని ప్రపంచాన్ని ప్రదర్శించడానికి వేదికను అందించడం ద్వారా వారికి మద్దతునిస్తుంది. పర్యావకణ అనుకూల పద్దతులను చేర్చడం ద్వారా, ఆప్కో హ్యాండ్లూమ్స్ పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా న్యాయమైన వేతనాలు, నైపుణ్యాన్ని పెంచే వర్క్‌షాప్‌లతో స్థానిక సంఘాలను బలోపేతం చేస్తుందని తెలిపారు.

## తల్లిపాల నుంచి పిల్లలకు పోషకాలు పుష్కలంగా లభిస్తాయి

### ప్రముఖ నియోజనాలజిస్ట్ డా.సాయిసునీల్‌కిషోర్





జగదాంబ, ఆగస్టు 6, ప్రభాతవార్త

తల్లిపాలు అమృతం వంటివని, నవజాతి శిశువు ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రముఖ నియోజనాలజిస్ట్ డా.సాయిసునీల్ కిశోర్ పేర్కొన్నారు. తల్లిపాల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగదాంబ జంక్షన్లో గల మెడికవర్ ఉమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌లో మంగళవారం జరిగిన ఉమన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల అవగాహనలో భాగంగా తల్లిపాల (బ్రెస్ట్ ఫీడింగ్) విశిష్టతను తెలియచేస్తూ తల్లిపాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ సాయిసునీల్ కిశోర్ మాట్లాడుతూ తల్లిపాల నుంచి పిల్లలకు పోషకాలు పుష్కలంగా లభిస్తాయని, శిశువుకు సులభంగా జీర్ణమవుతుందన్నారు. కానీ మనదేశంలో బ్రెస్ట్‌ఫీడింగ్ రేట్ తక్కువగా ఉందన్నది మాత్రం వాస్తవం అన్నారు. కొంత మంది ఆరోగ్యపరిస్థితులను బట్టిబ్రెస్ట్ ఫీడింగ్ చేయలేకపోతున్నారని, బ్రెస్ట్‌ఫీడింగ్ వల్ల తల్లీ బిడ్ ్డలు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఈకార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు నియోజానాటాలజిస్ట్ డాక్టర్ కె.విజయకృష్ణ,డాక్టర్ జి.మౌనిక, డాక్టర్ ఎ.మౌని,డాక్టర్ శ్రీరంగ, డా.గీతవందన, డా.నళిని ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## రైల్వేస్టేషన్ వద్ద యువకుడికి విద్యుత్‌షాక్

గోపాలపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్తః

స్థానిక సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద ఒక యువకుడికి విద్యుత్ షాక్ తగిలి తీవ్రంగా గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే స్టేషన్‌లో పునఃపనులను చేపడుతున్న నేపధ్యంలో ఫుట్‌ఓవర్ బ్రిడ్జిని తొలగింపులు చేస్తున్నారు. ఈ క్రమంలో సర్వే చేపడుతున్న సిబ్బందిలోని రాజు అనే యువకుడు పట్టుకున్న సర్వే లెవెల్ స్కేల్ హైటెన్షన్ విద్యుత్ వైర్లకు తగిలి షాక్‌కు గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన రాజును అంబులెన్స్ సాయంతో ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థుల కొట్లాట

గోపాలపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్తః



స్థానిక బాజీకూడలి వద్ద మంగళవారం సాయంత్ర్యం ఇరు వర్గాల విద్యార్థులు తగాదా పడి కొట్టుకున్నారు. రెండు వర్గాలుగా విడిపోయిన వీరు ఒకరి మీద ఒకరు ముష్టిఘాతాలకు పాల్పడ్డారు. ప్రధాన కూడలి మీద జరిగిన ఈ వ్యవహారాన్ని చూసిన స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఇక్కడి ఒక పాఠశాలకు సమీపంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో విద్యార్థులు, యువకుల వెకిలి చేష్టలకు అంతు లేకుండా పోతుంది. ముఖ్యంగా పాఠశాల, కళాశాలలు వదిలే సమయంలో వీరి ప్రవర్తన మరీ మితిమీరిపోతుంది. విద్యార్థినుల ప్రవర్తనలు కూడా అభ్యంతరకరంగా వుంటున్నాయని, వారిని చూసే వీరు రెచ్చిపోతున్నారని స్థానికులు ఆరోపిస్తుండడం గమనార్హం. ఈ కొట్లాట కారణంగా ట్రాఫిక్ స్తంభించిపోయింది.

## ప్రత్యేకమైన ఈవీ అవగాహన

ఆరిలోవ, ఆగస్టు 6, ప్రభాతవార్త


జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటర్ ఇండియా డ్రైవ్. భారత్‌లో మార్గదర్శకత ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) ఆవిష్కరణల సీరీస్ ను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. వివిధ ఆటోమోటివ్, ఈవీ వ్యవస్థల డోమైన్స్ నుండి ప్రముఖ పరిశ్రమ భాగస్వాముల భాగస్వామ్యంలో న్యూఢిల్లీలో, భారత్ మండపంలో కంపెనీ ఈ కార్యక్రమం నిర్వహించిందని ఈ విలక్షణమైన కార్యక్రమం ఈవీ టెక్నాలజీని అభివృద్ధి చేయడానికి ఇబ్బంది లేని యజమాని అనుభవం కోసం దృడమైన ఈవీ మౌళిక సదుపాయం రూపొందించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాలను వేగంగా ఉపయోగించడానికి తయారీదారుల స్థిరమైన నిబద్ధతను ప్రదర్శిస్తోందన్నారు. ఎంజి ద్వారా విడుదల చేయబడిన ఈహబ్ కార్యక్రమంలో పరిశ్రమలో మొదటి, అతి పెద్ద ఛార్జింగ్ ప్లాట్ ఫాం ఓఈఎం ప్రారంభించబడిందని ప్రాజెక్ట్ రివైవ, ఏవీపీడియా యొక్క కార్లను మించిన ఈవీ బ్యాటరీస్ పున: లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించిందని ఇది ఎలక్ట్రిక్ కార్ల యూజర్స్ కోసం భారతదేశపు మొదటి ప్రత్యేకమైన అవగాహన, విజ్ఞాన వేదిక ఎంజి-జియా ఇన్నోవేటివ్ కనక్టివిటి ఫ్లాట్ ఫాం రాబోయే ఎంజీ వాహనాలలో స్టాండర్డ్‌గా నిలుస్తుందన్నారు.

## 11వరకు ఆమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టీవల్

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

6నుంచి 11 వరకు 2024 ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్‌లో ఆమెజాన్ డాట్ ఇన్ ప్రకటించింది. ఈసంవత్సరం స్మార్ట్ ఫోన్‌లు కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ కిరాణా ఫ్యాషన్ బ్యూటీ ఎసెన్షియల్స్ హోమ్ అండ్ కిచెన్ పెద్ద ఉపకరణాలు టెలివిజన్ మరెన్నో వర్గాలలోని అమ్మకందారులు మహిళా పారిశ్రామిక వేత్తలు స్టార్టప్‌లు బ్రాండ్‌లు స్థానిక పరిసర స్టోర్ల ద్వారా వినియోగదారులు మిలియన్ల కొద్దీ ఉత్పత్తులపై ఉత్తేజకరమైన ఆఫర్లను పొందవచ్చు. పోకో, శామ్‌సంగ్, వన్‌ప్లస్ హెచ్ పి, బోట్, సోని ఎల్‌జి, ఫైర్ టివిస్టిక్, ప్లే స్టేషన్, హావెల్స్ విప్రో లెవిస్ లక్మే, క్యాడ్‌బరీ, టాప్ బ్రాండ్‌ల నుంచి కస్టమర్లు విలువైన ఆఫర్లను పొందవచ్చు అదనంగా ఎస్‌బిఐ క్రెడిట్ కార్ట్ ఈఎంఐ లావాదేవాలతో అదనంగా 10శాతం తక్షణ తగ్గింపును పొందండి అమెజాన్ పే తన ఐసీఐసీఐ క్రెడిట్ కార్డుపై ఖర్చు రహిత ఈఎంఐ ఎంపికలతో సహా అనేక రకాల ప్రయోజనాలను కూడా అందిస్తుంది.

## సమాజ హితానికి అంతరిక్ష ప్రయోగాలు



### గీతంలో వివిఎస్‌టి ఛాన్సలర్ డాక్టర్ సురేష్

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

గడిచిన ఆరు దశాబ్దాలలో భారతదేశ అంతరిక్షా పరిజ్ఞానం గణనీయంగా వృద్ ్ధి చెందిందని, ఖర్చు చేసిన ప్రతి పైసాకు మూడింతలుగా ప్రయోజనం లభించిందిని ప్రఖ్యాత అంతరిక్ష శాస్త్రవేత్త, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డుగ్రహీత, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్‌ఎస్‌టి) ఛాన్సలర్ డాక్టర్ విఎన్.సురేష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మంగళవారంనిర్వహించిన కార్యక్రమంలో ఆయన 'సామాన్యుడి ప్రయోజనాల కోసం అంతరిక్ష పరిజ్ఞానం అనే అంశంపై ప్రసంగించారు. ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగాలకు ఇతర దేశాలపై ఆధారపడిన భారతదేశం నేడు 34 దేశాలకు చెందిన 432 ఉపగ్రహాలను భారత అంతరిక్ష ప్రయోగకేంద్రం నుంచి ఆయా దేశ అవసరాలకు అంతరిక్షంలోకి ప్రయోగంచే స్థాయికిచేరుకుందన్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికంగా 56 ఆపరేషనల్ శాటిలైట్స్ భారత అంతరిక్ష ప్రయోగశాల నుంచి ప్రయోగించడం విశేషమన్నారు. మరికొద్ది నెలలలో జరగనున్న గగనయాన్ ప్రయోగం సహితం విజయవంతమవుతున్న నమ్మకాన్ని వ్యక్తం చేసారు. అంతరిక్ష ప్రయోగాల ద్వారా వ్యవసాయ రంగం, మత్స్యసంపద సమాచారం, అడవుల వృద్ధి, రవాణ రంగం, గ్రామీణ, పట్న ప్రణాళిక, టెలీమెడిసిన్ తదితర రంగాలలో లక్షలకోట్ల రూపాయల ప్రయోజనం లభిస్తుందన్నారు. ఉపగ్రహ ప్రయోగాల ద్వారా బ్యాంకింగ్, షేర్‌మార్కెట్ వంటి ఆర్థిక సంస్థ ్లు సమర్థంగా పనిచేయగలుగుతున్నాయని పేర్కొన్నారు. అలాగే ఉపగ్రహాలు అందించే ప్రయోజనాలు, నమూనాలు సామాన్యులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతరిక్ష రంగంలో కండిషన్ మానిటరింగ్ అవసరాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో గీతం ఇన్‌చార్జి వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిజ్ఞానం స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేస్తుందన్నారు. అంతరిక్ష పరిశోధనలు సమాజ హితానికి మరింతగా ఉపయోగపడగలదన్నారు. సిఎంఎస్‌ఐ అధ్యక్షుడు డాక్టర్ పివిఎస్ గణేస్‌కుమార్, గీతంమెకానికల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్, ఎన్ఎస్‌టిఎల్ డైరెక్టర్ అబ్రహం వర్గీస్, కార్యక్రమ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎంఆర్‌ఎస్ సత్యనారాయణ, డాక్టర్ కెవియస్.శేషేంద్రకుమార్, ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.


## బ్రీత్ ఫ్రీ మాన్‌సూన్ యాత్ర : డాక్టర్ సుధీర్ టేల

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

వర్షాకాలం మండుతున్న వేడి నుంచి చాలా కలిగిస్తుంది అయితే ఇది శ్వాసకోశ ఆరోగ్యానికి ముఖ్యమైన సవాళ్లను కూడా కలిగిస్తుందని కన్సల్టెంట్ ఫ్లోరిస్ట్ డాక్టర్ సుధీర్ టేల్ పేర్కొన్నారు. అవసరమైన ఉపశమనాన్ని ఆరోగ్యవంతమైన ఊపరితిత్తుల కోసం దేశవ్యాప్త ప్రయాణం సిప్లా యొక్క సమగ్ర పేషెంట్ సపోర్ట్ ఇనిషియేటివ్ బ్రీత్‌ఫ్రీ తన మాన్‌సూన్ యాత్రను ప్రారంబించింది. ఆస్తమా, సిఓపిడి, దీర్ఘకాలిక ఉపిరితిత్తుల వ్యాధులకు సంబంబందించిన స్క్రీనింగ్‌లకు యాత్ర ప్రాప్తిని అందిస్తుంది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ గణనీయమైన పెరుగుదలతో పెరుగుతున్న ఆరోగ్య సంక్షోభాన్ని(ఎన్సిడీలు) ఎదుర్కొంటొందన్నారు. శ్వాసకోశ వ్యాధులు దేశంలోని మొత్తం మరణాలలో 60శాతంకి కారణమైన మొదటి మూడు ఎన్సిడిలలో ఒకటిగా ఉన్నాయి.ఆన్‌గ్రౌండ్ స్క్రీనింగ్ క్యాంపుల నుంచి ఇప్పుడు ఏఐ ప్రారంభించడిన బ్రీత్‌ఫ్రీ డిజిటల్ ఎడ్యుకేటర్ ఫ్లాట్‌ఫారమ్, అవగాహన చర్య సహకారా విధానంబ్రీత్‌ఫ్రీ నడిపిస్తుంది. అవగాహన ప్రచారాలతో కలిసి ఆస్తమాను గుర్తించలేకపోవడం సమర్ధవంతమైన చికిత్సలను ప్రోత్సహించడం ఈ ప్రయత్నాలు రోగులకు బలమైన మద్దతు సృష్టిస్తాయి.

## రైతాంగ సమస్యలు పరిష్కరించాలి నాణ్యమైన విత్తనాలు అందజేయాలి

చింతూరు ఆగష్టు6 ప్రభాతవార్త



ముంపు మండలాల్లో రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, నాణ్యమైన విత్తనాలు అందజేయాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు ఆధ్వర్యంలో చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు.బ్యాంకు రుణాలు రైతాంగానికి అందించాలని,పోలవరం నిర్వాశితులను ఆదుకోవాలని,మార్కెట్ ధరలు అందించాలని,గిడ్డగింగులు నిర్మాంచాలని,లిఫ్ట్ స్కీములు పునరుద్దరించాలని, డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమములో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోర్ల ప్రసాద్,బిజెపి జిల్లా కార్యదర్శి పాయం వెంకయ్య,చింతూరు బిజెపి అధ్యక్షులు చిట్టిబాబు,పాల్గొన్నారు.

## 'సింధూర ప్రియునికి' ప్రత్యేక పూజలు

జగదాంబ, ఆగస్టు 6, ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యనగర్లో వేంచేసిఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి శ్రీపాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీరామ అష్టోత్తరం, ప్రత్యేక పూజలు, సింధూర అర్చన నిర్వహించారు. సన్నిధిలో భక్తులచే సామూహికంగా సుందరకాండ పారాయణం జరిగింది. స్వామి వారి దర్శనానికి విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు అందచేసారు. ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాఉజు ఆలయకమిటి సభ్యులు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Putsha Nanaji S/O Putsa Guruvulu, R/O Kothapeta, Rambilli, Anakapalli, changing my name from Putsha Nanaji to Putsa Nanaji S/O Putsa Guruvulu henceforth being called as **Putsa Nanaji** for all purposes.
(Ro.No.18483)

★ I, **BANU BEN EZZI** W/O MOIZ SAIFUDDIN EZZI, R/O FNO. 402, SAI KAILASH APARTMENTS, MUBARAK COLONY, VIZAG,changing my name from BANU BEN EZZI to BANU MOIZ EZZI W/O MOIZ SAIFUDDIN EZZI henceforth being called as **BANU MOIZ EZZI** for all purposes.
(Ro.No.18494)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం, 7 ఆగస్టు, 2024




# సీఎం చంద్రబాబుకు నామినేటెడ్ పదవుల జాబితా అందజేసిన గండి బాబ్జి

**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

నామినెట్ పదవుల ఆశావాహుల జాబితాను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి అందజేశారు. జిల్లా నుంచి నామినేటెడ్ పదవులు ఆశిస్తూ చేసుకున్న దరఖాస్తులను మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రికి అందజేశారు.

## జనసేనలో చేరిన

# వైసీపీ కార్పొరేటర్లు




- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్
- జనసేన విశాఖ నగర అధ్యక్షులు సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేరికలు
- నాకు ఇష్టమైన విశాఖతో చేరికలు మొదలయ్యాయి..
- అందరం కలిసికట్టుగా పనిచేయాలి..
- త్వరలో విశాఖలో పర్యావరణ ఆడిట్ ఉంటుంది..
- విశాఖ రియల్ ఎస్టేట్ సమస్యలపై కలిసికట్టుగా పోరాటం చేద్దాం..
- మరిన్ని చేరికలతో విశాఖ నగరంలో వైసీపీ ఖాళీ అవడం ఖాయం..



**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ విశాఖపట్నం నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధినేత రాష్ట్రత ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ సమక్షం లో విశాఖ వైసీపీ నుంచి భారీగా జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గౌరవ పెద్దలు పవన్ కళ్యాణ్ కండువాలు వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ విశాఖ నగరం పట్ల పలు అంశాలను ప్రస్తావించారు. విశాఖలో రియల్ ఎస్టేట్ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిస్కరించుటలో అందరం కలిసి పోరాడుదాం అని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పార్టీలో చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. వైసీపీ విశాఖ నగరంలో తుడిచిపెట్టి పోయిందని నిజాయితీగల నాలాంటి వారిని ఎన్నొ ఇబ్బందులుకు గురి చేశారని ఈసందర్భంగా వంశీ గుర్తుచేశారు. కార్యక్రమంలో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, 59వ వార్డు కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, 47వవార్డు కంటిపాము కామేశ్వరి దంపతులు మాజీ కార్పొరేటర్లు కోవగాపు సుశీల, మాజీ ఎస్ కే ఎమ్ ఎల్ చైర్మన్ జెర్రిపోతుల ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బోదులపాటి ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు, పెద్దలు మహేశ్వరరెడ్డి, సత్యనారాయణ డాక్టర్ పావని పార్టీలో చేరారు.




## విశాఖలో ఐదు సంవత్సరాల్లో..

# కేవలం ఒక్కటే పరిశ్రమ

**విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త**

లోకసభలో విశాఖ ఎంపీ శ్రీభరత్ అడిగిన ప్రశ్నకు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ సమాధానమిస్తూ గడిచిన ఐదు సంవత్సరాల్లో విశాఖలో కేవలం ఒక పెద్ద పరిశ్రమ మాత్రమే ప్రారంభమైదని వెల్లడించారు. దివీస లాబొరేటరీస్ లిమిటెడ్ యొక్క ఈఓయు విభాగం 2021-22 సంవత్సరంలో బల్క్ డ్రగ్స్ ఫార్మాస్యూటికల్స్ రంగంలో తన ఉత్పత్తిని ప్రారంభించిం దని అది మినహాకొత్త పరిశ్రమలు ఏవీ లేవని మంత్రి వెల్లడించారు. ఈ యూనిట్ కోసం దివీస్ లాబొరేటరీస్ దాదాపు 740కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి 820ప్రత్యక్ష ఉద్యోగాలు 624పరోక్ష ఉద్యోగాలు కల్పించిందని వివరించారు. గత ఐదు సంవత్సరాల్లో విశాఖలోపెద్ద పరిశ్రమలు ఏవీ యూసి వేయలేదని పరిశ్రమలు ప్రధానంగా రాష్ట్ర పరిధిలోని అంశమని కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మరిన్ని పరిశ్రమలను ఏరా ్పటు చేయడానికి కృషి చేస్తుందని తెలిపారు. కాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు మిగతా 6లో

## సమస్యలపై బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు అయ్యన్నకు వినతి



6లో

## వేడెక్కుతున్న

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక

పల్లా భుజస్కంధాలపై గెలుపు బాధ్యతలు
-అధిష్టానంకు నాలుగు పేర్లు
-వైసీపీకి కోవర్టల భయం



6లో

## మాకు బలం ఉంది గెలుస్తాం..

# ప్రయత్నాలు మానుకోండి

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



6లో

# కూటమి కుట్రలన్నీ తిప్పికొడతాం..

వైసీపీ విలువలతో కూడిన రాజకీయాలు చేస్తుంది : వైసీపీ నాయకులు వైవీ సుబ్బారెడ్డి



6లో

# నేడే స్టాండింగ్ కమిటీ ఎన్నిక




విధివిధానాలు తప్పవు
-మీరితే సహించేది లేదు
-ఎవ్వరినీ ఉపేక్షించేది లేదు
: జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్

9లో

# కైలాసగిరిపై ఆక్రమణదారులకు నోటీసులు

వార్త ప్రభావం




ఆక్రమించిన దుకాణాల అదనపు స్థలానికి వీఎంఆర్‌డిఎ అధికారులు అదనపు అద్దె విధింపు

9లో



తుని నియోజకవర్గంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, వారి సతీమణి పద్మావతి సాధారణ ప్రయాణీకుల్లా రైలు ప్రయాణం చేస్తూ అలా ప్లాట్‌ఫాం మీద కూర్చున్న దృశ్యం

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల



9లో

## మాధవధార ప్రధాన రహదారిపై మూసి ఉన్న బట్టల దుకాణంలో చోరీ



మాధవధార, ఆగస్టు, 6, ప్రభాతవార్త

నగరంలో గల ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మాధవధార ప్రధాన రహదారిపై గల రేషన్ డిపోనకు ఆనుకోని ఉన్న ఫాన్సీ షాప్ బట్టల దుకాణంలో ఆదివారం రాత్రి దొంగతనం జరిగింది.బట్టల దుకాణం యజమాని తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం నాడు రాత్రి ప్రతి రోజు లాగానే బట్టలు దుకాణం తాళం వేసుకొని ఇంటికి వెళ్లడం జరిగిందని మరుసటి రోజు తెల్లవారు జామున దుకాణం తెరిచే సరికి షాప్ లో దొంగతనం జరిగినట్లు గమనించడం జరిగిందని అయితే ముందు రోజు మూసియున్న తాళాలు వేసినట్లే ఉన్నాయని కానీ దుకాణంలో సుమారు 80వేల రూపాయల విలువ గల 50 ఖరీదైన చీరలు,ఒక గ్రాము బంగారు ఆభరణాలు,సుమారు 20వేల రూపాయలు నగదును గుర్తు తెలియని దుండగులు షాప్ లోకి ప్రవేశించి ఎత్తుకెళ్ళినట్లు ఉండటాన్ని గమనించడం జరిగిందని సుమారు 80 వేల రూపాయలు వరకు ఖరీదైన చీరలు ,20వేల రూపాయలు నగదు అపహరణకు గురైనట్లు దుకాణ యాజమాని పోలీసులకు తెలిపారు. ఈ విషయమై ఎయిర్ పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని షాప్ యజమానికి అశ్విని తెలిపారు.ప్రశాంత వాతావరణం కలిగినటువంటి మాధవధార ప్రాంతంలో నివాస ప్రాంతల మధ్యలో ఒక్కసారిగా ఇటువంటి దొంగతనం పట్ల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతూ రాత్రి పూట పోలీస్ వారి గస్తి ముమ్మరం చేయాలనీ కోరుతున్నారు.

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం..

**బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం....... వైద్యాధికారిని కె. గీతాంజలి, స్థానిక ఎస్పై రవీంద్ర.......**

**సిడిపిఓ ఎం వరాలమ్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం**



ముంచంగిపుట్టు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

తల్లిపాల తోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని స్థానిక సిహెచ్ సీ వైద్యాధికారిని కె. గీతాంజలి అన్నారు. . మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సిడిపిఓ ఏం. వరహాలమ్మ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఆధ్వర్యంలోని తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వైద్యాధికారిని గీతాంజలి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే అరగంట వ్యవధిలో తల్లి తన ముర్రిపాలను బిడ్డకు అందించాలని ఆమె సూచించారు. అనంతరం స్థానిక ఎస్పై కే రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు బాలింతలకు చిన్నారులకు క్రమం తప్పకుండా అందజేయాలని కోరారు. బాల్య వివాహాలు మేనరిక వివాహాల వలన కలిగే అనర్ధాలను హక్కులు చట్టాల గురించి సభలో వివరించారు అనంతరం సిడిపిఓ ఎం వరాలమ్మ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లను నిత్యం తెరిచే ఉంచాలని సెంటర్ కి వచ్చే బాలింతలు, గర్భిణీలకు ఆరోగ్యం పట్ల వారు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో కిరణ్ కుమార్, వెలుగు ఏపీఎం ఎన్ దేవమంగ, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌరీ పిఎసిఎస్ సభ్యులకు విజ్ఞప్తి



అనకాపల్లి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

శ్రీ గౌరీ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (రైతు సంఘం బ్యాంక్) ,లో సభ్యత్వం ఉన్న రైతులు అందరూ ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో పాటు మొబైల్ నెంబరు సంఘం కార్యాలయంలో అందించాలని సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి పి ఇ వి ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. డి సి సి బి ఉన్నతాధికారులు, సొసైటీ అఫీషియల్ పర్సన్ ఇన్ చార్జ్ డి ఏ వి రామారావు వారు ఆదేశం మేరకు సంఘ మెంబర్లు వివరాలు సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు, కావున ప్రతి సంఘ మెంబర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపాధి హామీ కూలి సొమ్ము బకాయిలు
## తక్షణమే రైతులకు అకౌంట్‌లో జమచేయాలి

**గిరిజన సంఘం మండల అధ్యక్షుడు.ఎం.ఎం.శ్రీను కార్యదర్శి కొర్ర నరాశయ్య.**



ముంచంగిపుట్టు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఉపాధి హామీ కూలీల బకాయి సొమ్ములను తక్షణమే రైతుల అకౌంట్లో జమ చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను కార్యదర్శి కుర్ర నరసయ్య ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ఈసందర్భంగా శ్రీను నారాశయ్య మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో 23 పంచాయతీలో 375 గ్రామాల్లో ఒకొక్క గ్రామ పంచాయతీలో 8 వారాలుగా పనిచేసిన ఉపాధి కూలిసొమ్ము సుమారు 7.కోట్లు వరకు.రావలసిన బకాయి సొమ్ము రాలేదన.కూలి పని చేసి నేటికి మూడు నెలలు గడిచిన కూలి సొమ్ము బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవటం వల్ల మండలంలో ఉన్న రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు.పంటలు నష్టపోయిన రైతులకు.పంట నష్టం లేదు మరోపక్క రైతుల నిత్యావసర సరుకుల కొనుగోలు చేసి తినాలన్న. ఒక్క పైసా కూడాలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,.ఆదివాసీ గిరిజనులు ఉపాధి కూలిలు, కార్మికులు.ఆవేదన చెందుతున్నారని వారు పేర్కొన్నారు..కావున తక్షణమే నూతన%శీ%గా ఏర్పడినా కూటమి ప్రభుత్వం ఉపాధి కూలి బకాయి సొమ్ము విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చెయ్యాలని.వారు డిమాండ్ చేశారు.లేని యెడల మండల%శీ% లో ఉన్న ఉపాధి కూలీలతో మండల కేంద్రంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## జీఓ నెంబర్ 3 స్పెషల్ డీఎస్సీపై స్పష్టతనివ్వాలి

**గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవం.**





డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఈనెల 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు జీఓ నెంబర్ 3పై చట్టబద్ధత కల్పించడంతోపాటు ,గిరిజన ప్రత్యేక డిఎస్సి పై స్పష్టతనిచ్చి ప్రకటించాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు టి సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎస్ బి పోతురాజు డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివాసి దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో గిరిజన విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. వెంటనే ప్రభుత్వం గిరిజన స్పెషల్ డిఎస్సి ని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని మారుమూల గ్రామాల్లో తాగునీరు, రోడ్డు ,విద్యా , వైద్యం వంటి కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు కూడా మౌలిక సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు సరిపడే విధంగా ఉపాధ్యాయులను, అధ్యాపక సిబ్బందిని కూడా నియమించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పి సురేష్ కుమార్, పి సత్యనారాయణ, పి మత్తు, పి కుమారి, గిరిజనులు, కళాశాల గిరి విద్యార్థులు,

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్

డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 6, ప్రభాతవార్త

:ప్రభుత్వం నిర్వహిస్తున్న సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ఓపెన్ స్కూల్ అడ్మిషన్స్ అరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నమని ఏరియా కోఆర్డినేటర్ జి గెన్ను తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ వన్ సిట్టింగ్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నా యన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఫోన్ నెంబర్ 944183 6580ను సంప్రదించాలని కోరారు.

## పాఠశాలను తనిఖీ చేసిన విద్యాశాఖ అధికారి



డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 6, ప్రభాతవార్త

మండలంలోని కించమండ పంచాయతీ కోసంగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను మంగళవారం విద్యాశాఖ అధికారి శెట్టి సుందర్రావు అకస్మాత్తుగా తనిఖీ చేశారు. పాఠశాల సందర్శించి కార్డు తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించారు. విద్యాబోధనపై ఆరా తీసి విద్యార్థులకు పరువు ప్రశ్నలు వేయడంతో విద్యార్థులు చక చక అనే విద్యా బోధనపై మెరుగైన సమాజం చెప్పడంతో చదువు పట్ల మంచి ఆసక్తి ఉందని సంస్కృతి వ్యక్తం చేస్తారు. ఆ పాఠశాల హెచ్ఎం విలియం కేరి పాల్గొన్నారు.

## బీజేపీ దివంగత నేత కురుస బొజ్జయ్యకు ఘన నివాళులు



పాడేరు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

బీజేపీ గిరిజన మోర్చా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కీ.శే.కురుస బొజ్జయ్య 5 వ వర్ధంతి సందర్భంగా కొత్త పాడేరు లోని అయన విగ్రహానికి మంగళవారం కుటుంబ సభ్యులు, బీజేపీ పార్టీ శ్రేణులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు అయన బీజేపీ పార్టీ కీ, గిరిజన ప్రాంతానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు, బీజేపీ పార్టీ నీ గిరిజన ప్రాంతం లో విస్తరణ చెయ్యటానికి, అలాగే కేంద్ర కాఫీ బోర్డు సభ్యులు గా అయన ఉన్న సమయంలో కాఫీ ప్లాంటేషన్ అభివృద్ధికి విశేషా కృషి చేసారని అన్నారు,అతని సారధ్యం లో పార్టీ లో చేరిన అనేకమంది కార్యకర్తలు నేడు క్రియా శీలంగా పార్టీలో పని చేస్తున్నారని వక్తలు అన్నారు, ఈ కార్యక్రమం లో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుస ఉమా మహేశ్వర రావు, వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కురుస పార్వతమ్మ, జనసేన పార్టీ అధికార ప్రతినీది బొంకుల దివ్య లత, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్ల రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ కన్వినర్ కూడ కృష్ణ రావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్, బీజేపీ నాయకులు వంతల రామ్ చందర్, గోపాల పాత్రుడు, నందోలి ఉమా మహేష్, కీల్లో ఆనంద్,కొట్నాపల్లి ఎంపిటీసి బాలకృష్ణ,పాంగి మత్స్య కొండ బాబు, కురుస రాజారావు, పాంగి రవి చంద్ర, పాపిటి రాజు, కుటుంబ సభ్యులు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా వన మహోత్సవం..



పాడేరు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

పాడేరుప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనం చిట్టి అబ్బాయి కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీనిలో భాగంగా మాట్లాడుతూ ప్రతి విభాగం ముందు మొక్కలు నాటాలని మరియు వాటిని సంరక్షించాలని సూచించారు. అలాగే ప్రతి గార్డెన్ కు స్వాతంత్ర సమరయోధులు మరియు శాస్త్రవేత్తల పేర్లతో నామకరణం చేసి అభివృద్ధి చేయాలని తెలియజేశారు. ఐక్య సి కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు మాట్లాడుతూ జాతీయ సేవా పథకం వాలంటీర్లు కంప్యూటర్ విభాగం ముందు వివిధ రకాలైన పూల మొక్కలను నాటడం జరిగింది. దీనికి ఏపీజే అబ్దుల్ కలాం గా నామకరణం చేశారు. ప్రతి వాలంటీరు ఒక మొక్క నాటాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. గౌరీ శంకర్రావు మాట్లాడుతూ వాలంటీర్లు తో కళాశాల మైదానంలో గ్రంథాలయము ముందు భాగములో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కళాశాల పాప బిల్డింగ్ ముందు భాగమున మహాత్మా గాంధీ జవహర్లాల్ నెహ్రూ గార్డెన్లుగా నామకరణం చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఎన్. రసూల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి. రమేష్ బాబు,జి. దామోదర్ డి.గణేష్ కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూక్ష్మ సేద్యానికి ప్రోత్సాహం : జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



పాడేరు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

జిల్లాలో సూక్ష్మ సేద్యానికి ప్రభుత్వం తరుపున అన్ని రకాల ప్రోత్సాహాన్ని అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన మరియు ఇతర పంటలు సాగు చేసే రైతులకు సూక్ష్మ సేద్య పరికరాలయిన డ్రిప్, స్ప్రింక్లర్ లు రాయతీ పై ఇవ్వడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా ఈ 2024-25 ఆర్థిక సంవత్సరములో జిల్లా కు 1500 హెక్టార్లలో సూక్ష్మ సేద్యం చేయడానికి భౌతిక లక్ష్యంగా నిర్ణయించడం జరిగి0దన్నారు. 5 ఎకరాలలోపు భూమి గల రైతులకు 90% రాయితీపై డ్రిప్ పరికరాలు, 55 % రాయితీపై స్ప్రింక్లర్ పరికరాలు, 5 ఎకరాల పైబడి భూమి గల రైతులకు 50% రాయితీపై డ్రిప్ పరికరాలు, 45 % రాయితీ పై స్ప్రింక్లర్ పరికరాలు సరఫరా చేయబడునని, ఈ అవకాశాన్ని ఆయా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. భోరు, బావి ఉన్న రైతులు తక్కువ ఖర్చుతో, అధిక దిగుబడి, నాణ్యమైన ఉత్పత్తులు, అధిక నికర ఆదాయం సాదించడానికి సూక్ష్మ సేద్యం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. బిందు, సూక్ష్మ సేద్యం చేయదలచిన జిల్లా రైతులు ఆధార్, సాగు భూమికి సంబంధించి 1%దీ%, బ్యాంకు పాసు బుక్ ప్రతులు, ఫోన్ నెంబర్ తదితర వివరాలతో సంబంధిత రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులను గానీ మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్ లేదా ఉద్యాన అధికారిని గానీ కలిసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. అదే విధంగా ఏడు సంవత్సరాల క్రితం సూక్ష్మ సేద్యం పరికరాలు రాయితీ పై తీసుకున్న రైతులు కూడా ఈ సంవత్సరము రాయితీ పొందడానికి అర్హులని తెలిపారు. ఈ పథకం పై మరిన్ని వివరాల కొరకు జిల్లా మైక్రో ఇరిగేషన్ ఆఫీసర్ శ్రీ. యం.ఎ. రహీంను 7995087036 నంబర్ ద్వారా సంప్రదించవచ్చని వివరించారు.

## ఆగస్టు 9న అంతర్జాతీయ ఆదివాసీ దినం రోజున సెలవు ప్రకటించాలి

**జిల్లా కలెక్టర్‌కు ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర విజ్ఞప్తి**



పాడేరు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

అంతర్జాతీయ ఆదివాసీ దినం వేడుకలకు ఆగస్టు 9 న అధికారిక సెలవు దినంగా పకటించాలని %ూా=% జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కలిసి విజ్ఞప్తి చేసినట్టు ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా కన్వీనర్ రామారావు దొర తెలిపారు. ఐక్యరాజ్యసమితి (UN) ప్రకటించిన నాటి నుంచి ప్రతి ఏటా ఆగస్టు 9న "అంతర్జాతీయ ఆదివాసీ దినం వేడుకలు" ప్రపంచవ్యాప్తంగా ఆదివాసులు జరుపుకోవడం ఆనవాయితి అని రామారావు దొర తెపారు. ఈ వేడుకలను ప్రభుత్వం కూడా అధికారికంగా నిర్వహిస్తున్నందని ఆగస్టు 9 ని అధికారిక సెలవు దినం కాకపోవడం వలన ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులు కలిసి సంబరాల్లో పాల్గొనే అవకాశం ఉండడం లేదన్నారు. ఆగస్టు 9 ని అధికారిక సెలవు దినంగా లేదా ఆప్షనల్ హాలిడే గా ప్రకటించి ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఈ వేడుకలు జరిపెవిదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమానికి గిరిజన విద్యార్థి సంఘం (జి.యస్.యు) నాయకుడు బోయిని అనిల్ కుమార్ పగోన్నారు.

## ప్రతీ ఇంటి నుండీ చెత్త సేకరణ పక్కాగా జరగాలి

**జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**



విశాఖపట్నం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ పక్కాగా జరగాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామనగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నివాసిత ప్రాంతాలలో ప్రతిరోజు క్లాప్ వాహనాల ద్వారా చెత్త సేకరణ జరపాలని, కాలువలలో వ్యర్థాలు లేకుండా పారిశుధ్య కార్మికులచే నిత్యం వ్యర్థాలను తొలగించి, మురుగునీరు సాఫీగా పోయే విధంగా చూడాలని జోనల్ కమీషనర్ ప్రసాద్ రావు ను ఆదేశించారు. వాణిజ్య సముదాయములు, దుకాణదారులు, కాలువల లో చెత్త వేయకుండా డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకొని జీవీఎంసీ చెత్త తరలించే వాహనానికి నేరుగా అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్లు, కాలువలలో, బహిరంగ ప్రదేశాలలో నివాసితులు వ్యర్థాలు వేయకుండా వారంలో ఒక్కసారి ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని, కాలువలలో వ్యర్థాలు పెరిగిపోయినందున దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, అందుకు కాలువలలో పూడికలతో పాటు ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయించాలని, నెహ్రూ నగర్ ధోబి ఖాణాను ఆనుకున్న ప్రధాన కాలువలలో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని వారంలో ఒకరోజు కాలువలో పూడికలు తొలగించాలని ఏ.ఎం.ఓ.హెచ్ డాక్టర్ రాజేష్ ను కమీషనరు ఆదేశించారు.నెహ్రూ నగర్ ప్రధాన కాలువను ఆనుకోని వున్న పుట్ ఓవర్ బ్రిడ్జ్ యొక్క పిల్లర్లకు మరమ్మతులు చేపట్టాలని, కాలువలపై ఉన్న పలకలను పూర్తిగా మూసివేయకుండా చెత్త తీసేందుకు వీలుగా పలకలను అమర్చాలని కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషిని ఆదేశించారు. పలుచోట్ల కాలువ గుండా తాగునీరు పైపులను గమనించి మంచినీరు పైపులు లోని నీరు కలుషితం కాకుండా నీటి పైపులు క్రమ పద్ధతిలో మార్పు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ, టిపిఓ వినయ్ ప్రసాద్, సహాయక ఇంజినీర్ జాన్సన్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి అనితమ్మ లక్ష్యం.. అందుకు సహకరించండి



**పార్టీ శ్రేణులకు" కొప్పిశెట్టి "పిలుపు..**

నక్కపల్లి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గాన్ని అనకాపల్లి జిల్లాలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకే రాష్ట్ర హోం మంత్రి అనితమ్మ ముందడుగులు వేస్తున్నారని ఆమె ఆలోచనకు ప్రతి ఒక్కరూ గ్రామాల వారీగా సహకరించాలని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ముకుంద రాజు పేట గ్రామంలో జిల్లా పార్టీ యూత్ నాయకులు దార్ల కృష్ణ ఆధ్వర్యంలో మేరక ప్రాంతంలో ఉన్న ముఖ్య నాయకులతో వెంకటేష్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోయే విద్యా కమిటీ ఎన్నికల్లో ఎటువంటి విభేదాలకు పోకుండా సామరస్య పూర్వకంగా పాఠశాల అభివృద్ధికి సహకరించే వ్యక్తులను ఎంపిక చేయాలని సూచించారు. పాఠశాలలో రాజకీయ వాతావరణం నెలకొల్పేయడానికి కాకుండా పాఠశాల అభివృద్ధికి అదే విధంగా ఎంపికైన వ్యక్తులు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు అయ్యేవిధంగా అభ్యర్థులు ఎంపిక జరగాలని హోం మంత్రి అనితమ్మ సూచించారని ఆ విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రానున్న కాలంలో గ్రామాల వారీగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధమవుతుందని ఆ విధంగా ముఖ్యమైన పనులు విషయమై గ్రామంలో ఉన్న ముఖ్య నాయకులు చర్చించి ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని అందుకు సంబంధించి మంత్రి అనితమ్మ సూచనలు చేశారని వెంకటేష్ చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో అడుగులు వేస్తున్నారని అందుకోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రధానంగా త్రాగు సాగు నీరుతో పాటు రహదారుల నిర్మాణం విషయంలో దృష్టి పెట్టారని భవిష్యత్తులో పారిశ్రామికంగా ఎదుగుతున్న నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి ఉపాధి అవకాశాలు కలిగేటట్లు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు నానేపల్లి రాఘవులు ,వైబోయిన వెంకటరమణ, దార్ల నాగరాజు, సాది రెడ్డి రమేష్ ,సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## సురక్షిత తాగునీరు అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యం



భీమునిపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

కలుషిత నీటి వలన ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండుటకు జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి, స్కూల్ మరియు అంగన్వాడీ లకు సురక్షతమైన తాగునీరు ఇవ్వటమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ తెలియజేసారు. బీమునిపట్నం మండలం లో గల తాళ్లవలస గ్రామములో నీటి నమూనాలు సేకరించి స్థానిక ప్రజలు హై స్కూల్ మరియు అంగన్వాడీ యాజమాన్యం సమక్షంలో పరీక్షలు చేసి సురక్షిత మైనాదని తెలియజేయుట జరిగినది. మరియు డవేరియను అరికట్టడము పైన, కరపత్రాలు పంపిణీ మరియు చేతులు శుభ్రం చేసుకోను 7 దశలపై స్థానిక హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, %ూచీవీ, ప్రముఖశ్రీప్ర జఅంఓవతీ, ఎవీ%, టీచర్స్ పాల్గొనుట జరిగినది

## పాఠశాల బాత్రూంలో ఫోటోలు ఉపాధ్యాయులు తీయడం
## నిలుపుదల చేసిన మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదములు



**మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్:**

పాడేరు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు బాత్రూం ఫోటోలు తీయటం నుండి విముక్తి కల్పించారాని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యలయం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ప్రతి పాఠశాల నందు బాత్రూంలకు ఉపాధ్యాయులు బాత్రూంలకు ప్రతి రోజు ఫోటోలు తీసి అప్లోడ్ చేసేవారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులు ప్రతి రోజు బాత్రూంలకు ఫోటోలు తీయడం ఆపేలా చర్యలు తీసుకున్నారని ఉపాధ్యాయులకు బాత్రూం ఫోటోలు తీయటం నుండి విముక్తి కల్పించారాని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు మాజీ సర్పంచ్ కొర్ర వాసుదేవరావు, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్ణ అచ్చిబాబు క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాధ్, టీడీపీ యువనాయకులు మురళి, బుక్కజగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైబోయిన
## పుట్టినరోజు వేడుకలు..



నక్కపల్లి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

. (నక్కపల్లి :ప్రభాతవార్త) టిడిపి మండల శాఖ ఉపాధ్యక్షులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ పుట్టినరోజు వేడుకలను పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ తో పాటు పలువురు పార్టీ శ్రేణులు హాజరయ్యారు.

## యోగా వల్ల ఎన్నో ప్రయోజనాలు : ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ బుజ్జి



నక్కపల్లి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

నక్కపల్లి, ఆగస్టు 6: యోగా వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని, మానసిక ప్రశాంతత, చక్కటి ఆరోగ్యం, దీర్ఘ కాలలిక వ్యాధుల నివారణకు యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. మంగళవారం ఉపమాకలో ఉచిత యోగా శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడారు. అనేక వ్యాధులు దరిచేరకుండా యోగా ఒక దివ్య ఔషధంగా పనిచేస్తుందని చెప్పారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి యోగా టీచర్ డి.రాంబాబు పలు ఆసనాలు. ప్రాణాయామం, ధ్యానం వంటి వాటిపై శిక్షణ ఇస్తున్నారు. కార్యక్రమంలోఉపమాక సర్పంచ్ ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి హరి, నరిశే దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి ప్రయాణికులను అబ్బురుపరిచిన పాత విమానం



నక్కపల్లి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

కలకత్తా నుంచి చెన్నైకు కంటినర్ వాహనంపై నక్కపల్లి మీదుగా వెళుతుండగా ఒకసారిగా చూసిన రహదారి ప్రయాణికులు ఆశ్చర్య గురయ్యారు. టోల్ ప్లాజా వద్ద కొద్దిసేపు ఆగగా వాహన డ్రైవర్ను కొంతమంది ఆరా తీయగా ఈ వాహనాన్ని ఎగ్జిబిషన్ రూపంలో హెూటల్ కోసం తీర్చిదిద్దేందుకు తీసుకు వెళ్తున్నట్లు సమాధానం ఇచ్చారు.

## స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



ఆనందపురం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ను మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ఎంపీడీవో నీలం అప్పలనాయుడు వేలాడ దీశారు. ఈ ఎన్నికలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. ఆనందపురం మండలంలో 17 మంది ఎంపీటీసీ సభ్యులు, ఒక జెడ్పీటీసీ సభ్యుడు ఉండగా వారందరూ ఓటు హక్కును కలిగి ఉన్నారు. కాగా 17 మంది ఎంపీటీసీ సభ్యులలో 14 మంది వైఎస్ఆర్ సీపి వారు కాగా, ముగ్గురు టిడిపి వారు. జెడ్పిటిసి సభ్యుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున గెలిసారు. ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పిటిసి సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకొనున్నారు. ఈ మేరకు ఓటరు జాబితాను కూడా అందుబాటులో ఉంచారు.

## అంధకారంలో రహదారి

**-బిక్కు బిక్కు మంటున్న ఎక్ససర్వీస్ మెన్ కాలనీ వాసులు**



గాజువాక, ఆగస్టు, 6, ప్రభాతవార్త

కోరోమాండల్ ప్రధాన రహదారి ఆటో స్టాండ్ నుంచి ఎక్ససర్వీస్ మెన్ కాలనీ మార్గంగా మీ సేవా కు, మార్కెట్ కు వెళ్లే రహదారి వీధి లైట్స్ వెలగక రహదారంతా అంధకారంగా మారింది. రహదారికి ఇరువైపులా ఉన్న విద్యుత్ దీపాలు గత నెల రోజులు నుంచి వెలగక అటుగా రాక పోకలు సాగించే కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. అరచేతులోప్రాణాలు పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ రాకపోకలుసాగిస్తున్నారు. సాయంత్రం అయితే చాలు గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రధాన రహదారి నుంచి కాలనీకి వెళ్లే దారి అంతా చీకటి మయంగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం,జరుగుతుందో,ఎప్పుడు ఎవరు దొంగతనానికి పాల్పడతారో నని ఆందోళన చెందుతున్నారు. ఆకతాయిలతో, గంజాయి బ్యాచ్ తో మరింత ముప్పు ఉందని గ్రామస్తులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ జోన్ -5, జీవీఎంసీ 60వ వార్డ్ పరిధి పారిశ్రామిక ప్రాంతం ఎక్ససర్వీస్ మెన్ కాలనీ,హనుమాన్ సంజీవ్ కాలనీ,నెహ్రూనగర్,వుడాకాలనీ,బర్మ కాలనీ నుంచి ప్రతీ రోజు వేల సంఖ్యలో విద్యార్థులు,మహిళలు,కూలీలు, కార్మికులు,ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు నగరానికి,గాజువాక కు వాహనాల ద్వారా,నడక ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. గత నెల రోజులుగా ప్రధాన రహదారి నుంచి ఎక్ససర్వీస్ మెన్ కాలనీ,లేబర్ సెంటర్ వరకు విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దింతో చీకటి పడితే చాలు ఇంటికి చెరెందుకు బిక్కు బిక్కు మంటూ ప్రయాణం చేయవలసివస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. సంబంధిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,సచివాలయం సిబ్బంది,విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ కమీషనర్, ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని,తక్షణమే రహదారి గుండా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 6, ప్రభాతవార్త

మండలంలోని కిల్లో కూడా ప్రధాని ఆరోగ్య వైద్యాధికారి షేక్ నజీబుల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సర్యాలీ మంగళవారం పీహెచ్సీ నుంచి కిలోగూడ గ్రామం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ జానకమ్మ, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక బస్సులో విజయవాడకు పయనమైన వైయస్సార్ సీపీ
## మండల ఎంపీపీ, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు



ముంచంగిపుట్టు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

కేంద్ర పార్టీ కార్యాలయం తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత గౌరవ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహించే ప్రత్యేక సమావేశానికి హాజరయ్యేందుకు మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు నియోజకవర్గం ముంచంగి పుట్టు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిపి, వైస్ ఎంపీపీ, మండల పార్టీ అధ్యక్షులు, మరియు ఎంపీటీసీలు కొంతమంది సీనియర్ నాయకులతో మండల కేంద్రం నుండి ప్రత్యేక వాహనంలో విజయవాడకు ప్రయాణమయ్యారు. ముందుగా మండల ఎంపీపీ శ్రీమతి అరిసెల సీతమ్మ మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు పాంగి. పద్మారావులు ఎంపీటీసీలు ప్రయాణిస్తున్న వాహనం (ట్రావెల్ బస్సు)కు కొబ్బరికాయ కొట్టి పార్టీ జెండా ఊపి జై జగన్ జై జై జగన్ అంటూ నినాదాలతో ప్రయాణం ప్రారంభించారు.విజయవాడకు ప్రయాణమైన మండల ప్రజాప్రతినిధులకు పార్టీ అధ్యక్షులు, నాయకులకు పార్టీ నాయకులు సర్పంచులు కార్యకర్తలు ఘనంగా సాగనంపారు.

## బ్రహ్మశ్రీ రామాచార్యులకు ఘన సత్కారం



కసింకోట ఆగస్టు, 6, ప్రభాతవార్త

బ్రహ్మశ్రీ రేజేటి రామాచార్యులను ఘనంగా సత్కరించారు. మంగళవారం విశాఖకు చెందిన బాలభాను మరియు అర్చక సంఘం అధ్యక్ష కార్యదర్శులు జోష్యుల కామేశ్వర శర్మ, మావుడూరు కిషోర్ కుమార్ శర్మ ఇతర సంఘం ప్రతినిధులు రామాచార్యులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపకను అందజేశారు.

## మాజీ మంత్రి బొత్సను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే జోగులు



నక్కపల్లి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నేత, ప్రస్తుత స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ను పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ,మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నేత వీసం రామకృష్ణ ఉన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా

**ఇంజనీరింగ్ విద్యార్థిని మింగేసిన గంభీరం కాలువ - మూడు రోజుల్లో ఇద్దరు మృతి**
**కన్నవారికి కడుపు కోత**



ఆనందపురం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

గంభీరం జలాశయం అందాలకు ముగ్ధులై వెళుతున్న విద్యార్థులు అందులోకి దిగి విగత జీవులవుతున్నారు. వారి తల్లి తండ్రులకు కడుపుకోత మిగుల్చుతున్నారు. అత్యంత ప్రమాదకరమైన ప్రాంతమైనా అక్కడ ఎలాంటి హెచ్చరిక సంకేతాలు లేక పోవడంతో ఈత కోసం దిగినవారు మృత్యు వడిలోకి జారుకుంటున్నారు. మండలంలోని గంభీరం జలాశయం కాలువ మంగళ వారం మరో ఇంజనీరింగ్ విద్యార్థిని కబళించింది. రెండు రోజుల కిందట ఇంజనీరింగ్ విద్యార్థి జలాశయంలో పడి మృతి చెందిన ఘటన మరువక ముందే మంగళవారం మరో సంఘటనలో చోటు చేసుకోవడం అందరినీ కలసి వేచింది. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి ప్రాంతానికి చెందిన నీరుకొండ అనురాధరావు, హిమబిందు దంపతులకు హితీష్ (19) తో పాటు కుమార్తె ఉంది. కాగా హితీష్ ను మధురవాడలోని గాయత్రి ఇంజినీరింగ్ కళా శాలలో చేర్పించి అతని చదువు కోసం కుటుంభం కారుషెడ్డుకు మకాం మార్చింది. తండ్రి అనురాధరావు పూణే లో ఉద్యోగం చేస్తుండగా తల్లి హిమబిందు హితేష్ కు తోడుగా ఉంటోంది. ఇదిలా ఉండగా హితేష్ (18)తో పాటు మరో ఐదుగురు స్నేహితులు గంభీరం జలాశయం వద్దకు వచ్చారు. హితేష్ రిజర్వాయర్ ముందు భాగంలో చెరువు మాదిరిగా ఉన్న లోతైన కాలువలోకి ఈత కోసం దిగాడు. అక్కడ ఉన్న ఉబిలో చిక్కుకు పోయిన హితేష్ ఊపిరాడక మృతి చెందాడు. ఈ సంఘటనను చూసిన స్నేహితులు బోరున విలపిస్తూ అతని తల్లి దండ్రులకు, పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు రెస్క్యూ టీంను రంగంలోకి దింపి మృతదేహాన్ని గాలించి వెలికి తీశారు. తల్లి హిమబిందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆనందపురం సిఐ టీవి తిరుపతి రావు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ఆనందపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాదాల నివారణకు పాడేరు ఘాట్ రోడ్డులో చెట్టు కొమ్మలు తొలగింపు



పాడేరు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

వర్షాకాలం కారణంగా పాడేరు ఘాట్ రోడ్ లో పాడేరు నుండి రాజాపురం వరకు పెరిగిన చెట్టు కొమ్మలు రోడ్డుపై వాలి వాహనాలు రాకపోకలకు ప్రతిబంధకంగా ఉండటం వలన పాడేరు అర్అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల సుందరబాబు వారి సౌజన్యంతో ఏపీఎస్ ఆర్టీసీ పాడేరు డిపో సిబ్బంది తో మంగళవారం ఘాట్ లో చెట్టు కొమ్మలను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కొమ్మలు తొలగించడానికి ఆర్టీసీ బస్సును వినియోగించి కట్టర్ తో కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో అర్ అండ్ బి జె.ఈ వి. నాగేంద్ర ,డిపో మేనేజర్ వి.శ్రీనివాసరావు,కంట్రోలర్ టి.రమణ పర్యవేక్షణలో జరిగింది. ఈ చెట్టు కొమ్మలు తొలగించడం వలన రోడ్డు చక్కగా వాహనదారులకు కనబడి, ప్రమాదరహిత డ్రైవింగ్ కు అనుకూలంగా ఉంటుందనీ అన్ని మలుపులలో ఈ చెట్టు కొమ్మలను తొలగించటంతో డ్రైవర్ కు డ్రైవింగ్ సులభతరంగా మారుతుందనీ కొమ్మలు తొలగించేవకర్య క్రమం ఐ టి డి ఎ పీ. ఓ ఆదేశాలు మేరకు నిర్వహించినట్టు డీ ఎం శ్రీనివాసరావు తెలిపారు.

**డిప్యూటీ సి టీ ఏం జోన్-1**
**బి.అప్పల నాయుడు పాడేరు ఆర్టీసీ డీపో సందర్శన:-**

ఆర్టీసీ విజయనగరం డిప్యూటీ సి టీ ఏం జోన్-1 బి.అప్పల నాయుడు పాడేరు ఆర్టీసీ డీపో ను మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.పాడేరు బస్ స్టేషన్ లో గల పార్సెల్ సిబ్బందికి, హమాలీలకు ఆదాయాన్ని అభివృద్ధి చేయడానికి పలు సూచనలు,సలహాలు అయన చేసారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ హనుమశ్రీ, డిపో మేనేజర్ వై.శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## దేవీపట్నం మండలంలో రేషన్ షాపులను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఎస్ ప్రశాంత్ కుమార్



రంపచోడవరం, దేవీపట్నం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

- ప్రతి నెల తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సకాలంలో రేషన్ సరఫరా చేసే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రంపచోడవరం లోని మండల స్థాయి స్టాక్ పాయింట్లను అదేవిధంగా దేవీ పట్నం మండలంలోని ఇందుకూరు గ్రామంలోని రేషన్ షాపును సబ్ కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రభుత్వ నిబంధన ప్రకారం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు ఎక్కడికక్కడ రేషన్ సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ సరఫరా లో ఎవరైనా నిర్లక్ష్యం వహించిన ఎడల తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. సబ్ కలెక్టర్ వెంట తాహసిల్దార్ చలపతిరావు, డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణ జిసిసి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నీటిలో ఉన్న గండి పోచమ్మ ఆలయం

**పరిశీలించిన సీఏ వెంకటేశ్వరరావు దేవీపట్నం ఎస్ఐ నాగార్జున**



రంపచోడవరం, దేవీపట్నం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా దేవీపట్నం మండలంలో గోదావరి వరద పరిస్థితి ప్రమాదకరంగానే ఉంది ఇప్పటికి ప్రస్తుతం గండి పోచమ్మ తల్లి ఆలయం గోదావరి వరద నీటిలోనే ఉంది గోదావరి పరివాహక ప్రాంతాలను రంపచోడవరం సీఏ వెంకటేశ్వరరావు దేవీపట్నం ఎస్ఐ నాగార్జున పరిశీలించారు గండి పోచమ్మ ఆలయం ఇంకా వరద నీటిలో ఉండటం వల్ల దర్శనాలు నిలిపివేయడం జరిగిందని దేవస్థానం అధికారులు తెలిపారు

## అడవుల పరిరక్షణకు సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి..
## పిసిసిఎఫ్ శ్రీకాంత్ నాథ్ రెడ్డి



గొలుగొండ ఆగస్టు, 6, ప్రభాతవార్త

అడవులు పరిరక్షణకు అటవీ శాఖ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలి అని విశాఖ రేంజ్ పిసిసిఎఫ్ శ్రీకాంత్ నాథ్ రెడ్డి అన్నారు. అనకాపల్లి జిల్లా డివిజన్ పరిధిలో కృష్ణ దేవి పేట రేంజ్ అటవీ ప్రాంతాన్ని పిసిసిఎఫ్ మంగళవారం సందర్శించారు. రేంజ్ పరిధిలో ఉన్న గొలుగొండ బీట్ లో చంద్రపాలెం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టేక్ ప్లాంటేషన్ను పిసిసిఎఫ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అడవుల పరిరక్షణ పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది రీ ప్లాంటేషన్ పనులు జరుగుతున్నాయని అన్నారు. 10 హెక్టార్లలో టేక్ స్తంభాలు నాటడం జరిగిందని పర్యవేక్షణలో వీటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అనంతరం గొలుగొండలో కలప డిపో ను సందర్శించారు. ప్రతి నెల నిర్వహించే కలప ఆక్షన్ లో పాల్గొని పాట నిర్వహణ తీరు పరిశీలించారు. ఆయన వెంట ఎలమంచిలి సబ్ డి ఎఫ్ ఓ సునీల్ కుమార్, ట్రైనీ ఐఎఫ్ ఎస్ అబ్దుల్ రౌఫ్, కేడీపేట రేంజర్ వెంకటరావు, గొలుగొండ సెక్షన్ అధికారి లక్ష్మణ్, డీఆర్ఓ వి సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

ఆనందపురం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి భీమిలి కోర్టు మంగళవారం జరిమాన విధించిందని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల చేసిన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 8 మందిని పట్టుబడ్డారు. ఈ మేరకు వారిని కోర్టులు హాజరు పరచగా భీమిలి 15 వ అదనపు మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి. సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## తల్లిపాలు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం



గొలుగొండ ఆగస్టు, 6, ప్రభాతవార్త

తల్లిపాలు ప్రాముఖ్యతను తెలియజేస్తూ కృష్ణదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా రోగ నిరోధక శక్తి పెంపొందుతుందని, ఎదుగుదల, మానసిక స్థితి మెరుగుపడుతుందని, చురుకైన నాడీ వ్యవస్థ ఏర్పడుతుందని వివరించారు. అనంతరం పాత కృష్ణా దేవి పేటలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గర్భిణీలు బాలింతలు తల్లిపాలు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి మూడేళ్ల వయసు వరకు తమ బిడ్డలకు తల్లిపాలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు సత్య, శ్రీ, సత్యవతి, రాము, పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి, ఎం ఎల్ హెచ్ పి అనూష, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు మంగ అచ్చి యమ్మ, సత్యవతి, వరలక్ష్మి,దుర్గ, మహిళా పోలీసులు మాధవి, నీలిమ, సిబ్బంది పాల్గొన్నారు.

## వీసీ దృష్టికి రహదారి సమస్య తీసుకు వెళ్లిన విద్యార్థి

- సత్వరం పరిష్కరించిన విసి
- కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాసిన విద్యార్థి



విశాఖపట్నం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం: ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాయ కళాశాల విద్యార్థి కె.సోమ శేఖర్ ఏ.యూ ఇన్చార్జి వీసి ఆచార్య జి.శశిభూషణరావుకు ఈమెయిల్ ద్వారా ఒక సమస్యను తీసుకువెళ్లారు. న్యాయవిద్యార్థుల నివాసముండే హాస్టల్ పక్కనే భూగర్భ పారిశుధ్య వ్యవస్థ కోసం రహదారిని తవ్వారునీ, పనులు పూర్తయిన తర్వాత అక్కడ రహదారి నిర్మాణం పూర్తి చేయలేదని తెలిపారు. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆ లేఖలో విద్యార్థి వివరించారు. విద్యార్థి చెప్పిన సమస్యపై వెంటనే స్పందించిన వీసీ ఆచార్య జి. శశిభూషణ్ రావు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వెంటనే రహదారికి ఏర్పడిన గుంతను పూడ్చారు. స్పందించి రహదారిని బాగు చేయడం పట్ల న్యాయ విద్యార్థి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగుల, విద్యార్థుల భద్రతకు ప్రాధాన్య తీస్తూ ఈ పనిని సత్వరం పూర్తి చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థి మరొక లేఖను రాశారు.

# వైద్యం కోసం 20 కిలోమీటర్లు ప్రయాణం...

- బూసిపుట్టు పంచాయితీ గ్రామంలో పీహెచ్ సీని నిర్మించాలి
- ప్రభుత్వానికి బూసి పుట్టు పంచాయితీ గిరిజనుల వేడుకోలు



ముంచంగిపుట్టు, ఆగస్టు, 6, ప్రభాతవార్త

బూసిపుట్టు పంచాయితీ గ్రామాల్లో ఎవరికైనా అనారోగ్య సమస్యలు వచ్చిన, ఎటువంటి వైద్య సేవలు పొందాలన్నా బూసిపుట్టు నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న రూడకోట, ముంచంగిపుట్టు ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తుందని కావున బూసిపుట్టు పంచాయతీ గ్రామంలో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయా పంచాయతీల గిరిజనులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా మండలంలో గల అత్యంత మారుమూల బూసిపుట్టు పంచాయితీ గిరిజనులు ఆందోళన చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేసి వైద్యాన్ని తమ పంచాయతీ గిరిజనులకు చేరువ చేయాలని పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బోసి పుట్టు పంచాయతీ గ్రామస్తులైన సురేష్ కుమార్, తిరుపతి, గణపతి, ధనుర్జయ్ లు మాట్లాడుతూ వైద్య సదుపాయాల కోసం అవస్థలు పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బూసిపుట్టు, జామి గూడ, గిన్నెలకోట, కుమడ పంచాయతీలకు చెందిన మారుమూల ప్రాంత గిరిజనులు వైద్య సేవలు పొందాలంటే 20 కిలోమీటర్ల ప్రయాణం చేసి రూడకోట గాని, ముంచంగిపుట్టు ఆసుపత్రులకు పరుగులు తీయాల్సి వస్తుందని అత్యవసర పరిస్థితుల్లో చాలామంది మార్గమధ్యలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని వారన్నారు. నాలుగు పంచాయతీలకు చెందిన 80 గిరిజన గ్రామాలకు చెందిన ఆదివాసీలకు వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా బోసిపుట్టు పంచాయతీ కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించాలని ఆయా పంచాయతీల గిరిజనులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మిన్నారావు, మోహనరావు, త్రినాధ్, సుబ్బారావు, అనిల్ కుమార్, సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధం



భీమునిపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

భీమిలి మండలం మజ్జివలస గ్రామ పంచాయితీ కి చెందిన బోనిల త్రినాధ్ రావు,రాజేశ్వరి దంపతులు పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు మొత్తం దగ్ధం అయింది, స్థానిక యువకులు పొట్నూరు గోపి, పోతల యశోద,కృష్ణ,బి.నాని,సతీష్,ప్రతాప్,అనిల్,రవికుమార్,లు వెంటనే స్పందించి సహాయపడటం వలన ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు కానీ వారి వస్తువులన్నీ అగ్నికి ఆహుతి అయిపోయాయి స్థానిక నాయకులు వెళ్లి సహాయపడతామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## ఒక్కరోజు ఇన్స్పైర్ మనక్ ఓరియంటేషన్ క్లాసెస్



కసింకోట ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఇన్స్పైర్ మనక్ దరఖాస్తు నమోదు కొరకు జిల్లాలో గల సైన్స్ ఉపాధ్యాయులకు DEO M. వెంకటలక్ష్మమ్మ ఆదేశాలమేరకు కసింకోట D.p.n.z.p .హై స్కూల్ మరియు నర్సీపట్నం జడ్పీ హైస్కూల్ మెయిన్ లో ఒక్కరోజు ఓరియంటేషన్ క్లాసెస్ నిర్వహించారు. ప్రయోగాత్మక సైన్స్ నమూనా ప్రతి ఏటా అందించే ఇన్స్పైర్ అవార్డుకు ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు శ్రీమతి ఎం వెంకటలక్ష్మి తెలిపారు. ఇన్స్పైర్ మనక్ ఓరియంటేషన్ క్లాసెస్ కార్యక్రమంలో కశింకోట లో ఆర్పీగా డిఎస్ఓ కాళిదాసు, M.రాజకుమార్ V.సుజాత మరియు నర్సీపట్నం సెంటర్ లో శ్రీ రాజగోపాల్ గారు మరియు గిరి గారు శిక్షణలో వివిధ ప్రాజెక్టుల ఆన్లైన్లో నమోదు ప్రక్రియను వివరించారు అదేవిధంగా నర్సీపట్నం సెంటర్లో జిల్లా విద్యా ఉప విద్యాశాఖ అధికారి అప్పారావు ప్రతి పాఠశాలల్లో టీచర్స్ అధిక సంఖ్యలో నమోదు చేసి మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ అవార్డు ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు అర్హులు ఒక్కొక్క ప్రాథమికోన్నత పాఠశాల నుంచి మూడు ఉన్నత పాఠశాల నుంచి ఐదు నమూనాను దరఖాస్తు చేయాలి సెప్టెంబర్ 15 వతేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించినట్లు పేర్కొన్నారు అని జిల్లా D.s.o తెలిపారు

## 26వ వార్డులో లోఓల్టేజీ సమస్య పరిష్కారం



నర్సీపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో లో ఓల్టేజ్ సమస్యను మంగళవారం పరిష్కారమైంది. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సొంత నిధులతో విద్యుత్ శాఖ అధికారులు నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. దీంతో ఎంతో కాలంగా ఉన్న లోఓల్టేజి సమస్య పరిష్కారంకు నోచుకుంది. దీంతో వార్డు ప్రజలు కొరుప్రోలు శ్రీనుతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.


## ఏళ్ల నాటి విద్యుత్ లోఓల్టేజి సమస్యకు పరిష్కారం



నర్సీపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

నర్సపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలో గల సబ్ కలెక్టర్ కార్యాలయం వెనుక గల వీధిలో గత కొన్ని సంవత్సరాలుగా నెలకొన్న లోఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం ఎట్టకేలకు విద్యుతాశాఖ అధికారులు స్పందించారు. ఇక్కడ అనేక సంవత్సరాల నుండి లోఓల్టేజీ సమస్యతో ఈ ప్రాంతీయులు అనేక ఇబ్బందులు పడేవారు. దీంతో స్థానికులైన అల్లుపెద్దింటి రవికుమార్ ఈ సమస్య పరిష్కారం చేయాలని ఏపీఈపీడీసీఎల్ డీఈకి, ఏడీఏకి ఎన్నో వినతులు అందించారు. దీంతో ఎట్టకేలకు ఈ సమస్య పరిష్కారం కోసం విద్యుత్ శాఖ అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన రవికుమార్కు ఈ ప్రాంతీయులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి వస్తున్న ఈ సమస్య ఎట్టకేలకు పరిష్కారం కావడం హర్షణీయమన్నారు. దీన్ని పరిష్కరించిన విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.


## సమస్యలపై బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు వినతి



నర్సీపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బీఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, గర్ల్స్ హాస్టల్లో పనిచేస్తున్న పురుష ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించి అక్కడ మహిళా సిబ్బందిని నియమించాలని, అదేవిధంగా బాయ్స్ హాస్టల్లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని తొలగించి అక్కడ పురుషులను నియమించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న కొంతమంది కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

## ఉద్యమాలకు ఊపిరి పోసే సీసీఐ బలోపేతంపై దృష్టిసారించా.



**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేపీ.**
**సత్యనారాయణమూర్తి.**

నర్సీపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఉద్యమాలకు ఊపిరి పోసే సిపిఐ పార్టీ బలోపేతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని పార్టీ క్యాడర్ ను పెంచాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేపీ, సత్యనారాయణమూర్తి అన్నారు. ముగళవారం స్థానిక కృష్ణా ప్యాలెస్ లో సీపీఐ జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బారేపల్లి వెంకటరమణ ఆధ్య జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చ చర్యులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పదకాలను తక్షణమే అనులు చేయాలన్నారు. గాను స్థాయి నుంచి ఐలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. డిసెంబర్ 25 నాటితి ఏమీఐ పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తవుతున్న వేళ శత వసంతాల వేడులకు సిద్ధమవుతున్వంద ప్రజల భాగస్వామ్యంతో పార్టీ 3లో పై దృష్టి సారించాలన్నారు. సీపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ జిల్లాలో రోడ్ల సమసట్టం వైన, రైతు సమస్యల పైన, ఇళ్ల ప్రణాల సమస్యలు, టిక్తో ఇళ్ళు పైన వివరించారు. పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజా దొరబాబు, రామునాయుడు, య. వరకట పార్టీ సిపిఐ జిల్లా "నాయకులు మార్ రెడ్డి రామునాయుడు, పట్టణ కార్యదర్శి జి. గురుణాలు.వసాయ కార్మిక సంఘం నాయకులు రావు జగ్గారావు విఐఎస్ఎఫ్ నుంచి రాధాకృష్ణ నర్సీపట్నం డివిజన్ లోని పలు ప్రాంతాల నుంచి సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్త కథనానికి స్పందన

## కైలాసగిరిపైన ఆక్రమణపై నోటీసులు

విశాఖపట్నం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ ఆధీనంలో ఉన్న కైలాసగిరి కొందరికి అక్రమ ఆర్జనకు అడ్డాగా మారిందని ప్రభాత వార్త వీఎంఆర్డీఏ ఆదాయానికి గండి పేరిట కథనం ప్రచురించింది..ఈ మేరకు వీఎంఆర్డీఏ అధికారులు స్పందించారు..కైలాసగిరి పై అడ్డదారిలో పొందిన దుకాణాలకు సంబంధించి అద్దె పెంచుతున్నట్టు నోటీసులు ఇచ్చారు.. ఇటీవల కైలాసగిరి పై దుకాణాలకు సంబంధించి ఏర్పాటు చేసిన టెండర్లలో దక్కించుకున్న దుకాణదారులు పొందిన స్థలాని కంటే అధికంగా మరికొంత స్థలాన్ని అక్రమంగా ఆక్రమించుకోవడాన్ని గుర్తించిన అధికారులు మంగళవారం అద్దె విధిస్తున్నట్టు ముందస్తుగా నోటీసులు జారీ చేయడం జరిగింది ఇదేవిధంగా ఒక దుకాణం పేరుతో మరొక దుకాణం నిర్వహిస్తున్న అక్రమ దుకాణదారులు కూడా గుర్తించి ఒక విధంగా చర్యలు తీసుకుంటారని పలువురు కోరుతున్నారు కొండమీద అనుమతి లేని దుకాణాలు కూడా స్వేచ్ఛగా నిర్వహిస్తున్నారు వీటిపై కూడా దృష్టి పెట్టి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని నిజాయితీగా దుకాణం నిర్వహిస్తున్న వారు కోరుతున్నారు.. ఫోటో స్టూడియోలకు సంబంధించి కూడా కొన్ని దుకాణాలకు రూ.15000 అద్దె చెల్లిస్తుంటే అదే పరిణామంలో మరో దుకాణానికి వెయ్యి రూపాయల నుండి రూ. 1500 లు అద్దె విధించడం ఎంతవరకు సబమంటూ రూ.15000 లు కడుతున్న దుకాణదారులు లబోదిబోమంటున్నారు .అద్దెను మాకైనా తగ్గించండి లేదా వాళ్లకైనా మా అద్దెకి తీసుకురండి అంటూ సమన్యాయం చేయాలని మిగతా దుకాణదారులు గగ్గోలు పెడుతున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పోటీ చేయడం అవివేకం



**వైసీపీ విశాఖ ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ.**

నర్సీపట్నం ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పోటీ చేయడం అవివేకమే అవుతుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీ, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 ఓట్లు మెజార్టీ స్పష్టంగా కనిపిస్తుంటే కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టాలనుకోవడం ధర్మమా అని ప్రశ్నించారు. గడిచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్నా కేవలం 50 ఓట్లు అధికంగా ఉన్నాయనే కారణంతో అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ పోటీ చేయలేదనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీని గెలిపించడం ద్వారా మన గౌరవాన్ని మనం కాపాడుకున్నట్లు అవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, రుత్తల ఎర్రాపాత్రుడు(బాబులు) చింతకాయల సన్యాసిపాత్రుడు, బోళెం నర్సింహమూర్తి, పాల్గొన్నారు.

## హైస్కూల్ను సందర్శించిన డీఈవో చంద్రకళ



ఆనందపురం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఆనందపురం ఉన్నత పాఠశాలను మంగళవారం డీఈవో చంద్రకళ సందర్శించారు. అక్కడ తరగతి గదులను పరిశీలించారు. ఆరో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలు బోధన, విద్యార్థుల అభ్యసన శక్తిని పరీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి ఇంతవరకు అయినా పాఠ్యాంశాలపై పలు విషయాలపై విద్యార్థులను అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా బోధన జరగాలని చెప్పారు. పాఠ్యాంశాలు బోధనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

## పాము కాటుకు గురైన వ్యక్తిని పరామర్శించిన మలసాల



కసింకోట ఆగస్టు, 6, ప్రభాతవార్త

కశింకోట మండలం చింతలపాలెం గ్రామానికి చెందిన వైయస్ఆర్సీపీ నాయకుడు సియాద్రి రాజు ఇటీవలే పాము కాటుకు గురైన సంగతి తెలుసుకున్న అనకాపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శ్రీ మలసాల భరత్ కుమార్ స్వయంగా వారి ఇంటికి వెళ్లి సియాద్రి రాజుని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.. మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు,చింతలపాలెం గ్రామ సర్పంచ్ కొట్టె రాము,మలసాల కుమార్ రాజా,కోన నాగేశ్వరావు,షేక్ శ్రీను,కోన సోమినాయుడు,బుదిరెడ్డి బాబురావు,అద్దంకి సతీష్, హనుమంతు వెంకట్ పాల్గొన్నారు....

## మా సమస్యలు పరిష్కరించండి : చీప్ ఇంజనీర్కు కార్మికులు విన్నపం



మోతూగూడెం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

ఏపీ జెన్ కో సీలేరు కాంప్లెక్స్ నందు గత 20 సంవత్సరాలుగా సుమారు 220 మంది విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు గా పనిచేస్తున్నారు కాంట్రాక్టు కార్మికుల పలు సమస్యలు పై సీలేరు కాంప్లెక్స్ ల చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు కు కాంట్రాక్టు కార్మికులు మంగళవారం సాయంత్రం పలు సమస్యలపై అయనకు వినతి పత్రాన్ని అందించారు పనిచేసే కార్మికుడు పని స్వభావం మరియు చదువును బట్టి స్కిల్డ్ మరియు సెమిస్కెల్డ్ గా గుర్తించాలని గ్రేడ్ ని బట్టి జీతాలు చెల్లించాలి అని కోరారు. ఏపీ జెన్ కో హాస్పిటల్ నందు కాంటాక్ట్ కార్మికుల కుటుంబాలకు కూడా వైద్య సదుపాయం కలిపించాలని కోరారు. కాంటాక్ట్ కార్మికుల కు ఇచ్చిన జిఒ నెంబరగ డిజియం (లిగల్ మరియు హెచ్ అర్) పిఓ నెంబర్ ఎఫ్ 53/2021/తెది 5-3-2021 ప్రకారం కాలిగా ఉన్న జెన్ కో క్వాటర్స్ ను ఇప్పించ వలిందిగా కోరారు. ఎంప్లాయిస్ తో సమానంగా పని చేసి 60 సంవత్సరాలకు రిటైర్ మెంట్ అవుతున్న కాంట్రాక్టు కార్మికులు కనీసం పది లక్షల రూపాయలు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి అని కోరటమైనదని కాంట్రాక్టు కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమం లో పేపకాయల శ్రీను కుమార్. మల్లేష్. రాజా తదితరులు పాల్గొన్నారు.

# నేడే స్టాండింగ్ కమిటీ ఎన్నిక

విశాఖపట్నం, ఆగస్టు, 6, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, విశాఖపట్నం స్టాండింగ్ కమిటీ ఎన్నికలు - 2024 నేపథ్యంలో ప్రతి ఒక్కరూ విధివిధానాలను పాటించి తీరాలని జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఏమాత్రం ఎవ్వరు మీరినా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు హాజరయ్యే ఓటర్లకు కమిషనర్ చేసిన సూచనలు ప్రకారం అందరూ అనుసరించాల్సిన విధి విధానాలు ఇలా ఉన్నాయి. 7వ తేదీ బుధవారం పోలింగ్ స్టేషన్ అయిన మీటింగ్ హాల్ (ఓల్డ్ కౌన్సిల్ హాల్), జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటలవరకు పోలింగ్ జరుగుతుంది. ఓటింగ్ కు వచ్చే వారు ఫోటో ఐడెంటిటీ కార్డు తీసుకుని రావాల్సి ఉంటుంది. పోలింగ్ స్టేషన్ లోకి పెన్నులు, డిజిటల్ వాచీలు, సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఏవీ అనుమతించబడవు. పోలింగ్ స్టేషన్ లోకి వెళ్ళే ముందు, పోలింగ్ స్టేషన్ బయట వున్న ఓటర్ ఐడెంటిఫికేషన్ ఆఫీసర్ దగ్గర, ఐడి కార్డ్ చూపించి, వాటర్ స్లిప్ తీసుకొని, పోలింగ్ స్టేషన్ లోకి ప్రవేశించాల్సి ఉంటుంది. బ్యాలట్ పేపర్లో అభ్యర్థికి ఎదురుగా నున్న గడిలో మాత్రమే X ఓటర్ మార్క్ ను వేయాలి. స్టాండింగ్ కమిటీ కి 10 మంది సభ్యులనే ఎన్నుకోవాలి కనుక, ఒక ఓటర్ 10 ఓట్లు వేయాల్సి ఉంటుంది. అంత కన్నా ఎక్కువ ఓట్లు వేసినట్లైతే అలా వేసిన ఓట్లు ఏవి చెల్లవు. ఓటింగ్ ప్రారంభానికి ముందుగా పోటీ చేసే అభ్యర్థులు ఉదయం గం. 9.45 నిమిషాలకు ఖాళీ బ్యాలట్ బాక్స్ సీల్ వేసే కార్యక్రమమునకు హాజరు కావాల్సి ఉంటుంది. పోలింగ్ ముగిసిన తతరువాత అంటే మధ్యాహ్నం గం. 2.05 నిమిషాలకు, బ్యాలట్ బాక్స్ సీలు వేస్తారు. ఈ సమయంలో, పోటీ చేయు అభ్యర్థులు కూడా హాజరు కావాల్సి ఉంటుంది. తరువాత బ్యాలట్ బాక్స్ సీలు తీసి, పోటీ చేస్తున్న అభ్యర్థుల సమక్షంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఓట్ల లెక్కింపు తర్వాత ఫలితాలు ప్రకటించిన తర్వాత, ఎలక్షన్ సిబ్బంది ఎలక్షన్ మెటీరియల్ ను ఒక ట్రంక్ పెట్టెలో వేసి, దానికి తాళం వేసి, పోటీ చేయు అభ్యర్థుల సమక్షంలో సీలు వేస్తారు. అలా సీల్ చేసిన పెట్టెను, పోలీస్ ఎస్కార్ట్ తో జిల్లా ఖజానాలో భద్రపరుస్తారు. ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరూ విధిగా పాటించాల్సి ఉంటుందని జీవీఎంసీ కమిషనర్ ప్రకటించారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదల

అమరావతి, ఆగస్టు, 6, ప్రభాతవార్త

విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నెల 13 వరకు నామి నేషన్ల స్వీకరణ, 30న పోలింగ్, సెప్టెంబర్ 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది. జీవీఎంసీ కార్పొరేటర్లు, యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల కౌన్సిలర్లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు ఓటు హక్కు వినియోగించు కుంటారు. మొత్తం 838 ఓట్లు ఉండగా, వైసీపీకి 615, కూటమికి 215 ఓట్లు ఉన్నాయి. వైసీపీ అభ్యర్థిగా బొత్సను ఎంపిక చేయగా, కూటమి ఇంకా పేరు ఖరారు చేయలేదు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా షార్ట్టర్మ్, మీడియం టర్మ్ ఫిక్సెడ్ డిపాజిట్లపై రేట్ల పెంపు

విశాఖపట్నం, ఆగస్టు 6, ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన బ్యాంక్ ఆఫ్ ఇండియా 180రోజుల నుంచి 1సంవత్సరం కంటే తక్కువ కాల వ్యవధి గల దాని స్వల్పకాలిక మధ్యకాలిక స్థిర డిపాజిట్లపై వడ్డీ రేట్లను పైకి సవరించింది. అత్యధిక రేటు 8.10శాతం సూపర్ సీనియర్ సిటిజన్ కోసం నాన్ కాల్ చేయదగిన డిపాజిట్ కింద దాని 666రోజుల ఫిక్స్డ్ డిపాజిట్పై బ్యాంక్ రూ.3.00కోట్ల కంటే తక్కువ ఉన్న ఫిక్స్డ్ డిపాజిట్ల రేటును పెంచింది. ఇప్పుడు 180రోజుల నుంచి 1సంవత్సరం కంటే తక్కువ కాలానికి 6శాతం ఆఫర్ చేస్తోంది. ఇంకా బ్యాంకు రూ.3.00కోట్ల నుంచి రూ.10.00కోట్ల కంటే తక్కువ ఉన్న ఫిక్స్డ్ డిపాజిట్ల రేటును కూడా పెంచింది. ఇప్పుడు 180రోజుల నుంచి 210రోజుల వరకు 6.50శాతం, 211రోజుల నుంచి సంవత్సరం కంటే తక్కువ కాలానికి 6.75శాతం ఆఫర్ చేస్తోంది. సూపర్ సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై 0.50శాతం 6నెలల అంతకంటే ఎక్కువ మెచ్యూరిటీ వ్యవధితో ఫిక్స్డ్ డిపాజిట్ల కోసం 3కోట్ల రూపయాలు అందించబడతాయి బ్యాంక్ తన 666 డేస్ ఫిక్స్డ్ డిపాజిట్ కొనసాగించింది. కస్టమర్ల లు సాధారణ ప్రజలకు 7.30శాతం ఉత్తమ వడ్డీ రేటును అందిస్తోంది. సూపర్ సీనియర్ సిటిజన్ 7.95 శాతం సీనియర్ సిటిజన్ 7.80శాతం మా 666రోజుల ఫిక్స్డ్ డిపాజిట్ కింద ఫిక్సడ్ డిపాజిట్పై లోన్ అకాల విత్డ్రా సౌకర్యం కూడా అందుబాటులో ఉంది బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఫిక్స్డ్ డిపాజిట్లను తెరవడానికి కస్టమర్ల లు ఏదైనా బ్యాంక్ ఆఫ్ఇండియా శాఖను సందర్శించవచ్చు లేదా ఓమ్ని నియో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ని ఉపయోగించవచ్చు, సవరించిన రేట్లు ఆగస్టు 1,2024నుంచి అమలులో ఉన్నాయి.

## సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి :

జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్ లతో అమరావతి సచివాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, జిల్లా పోలీస్ సూపరింటెం డెంట్ వకుల్ జిందాల్ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇరువురు అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసి జిల్లా అభివృద్ధికి సంబందించిన ముఖ్య విషయాలపై వారితో చర్చించారు. జిల్లాకు సంబంధించి శాంతి భద్రతల పరిస్థితి తదితర అంశాలపై వారికి జిల్లా కలెక్టర్, ఎస్పీలు వివరించారు.

## క్రీడా మైదానం అభివృద్ధికి కృషి : గద్దె బాబూరావు



చీపురుపల్లి, ఆగస్టు 6 ప్రభాతవార్త :

చీపురుపల్లి జివిఆర్ ప్రభుత్వ కళాశాలలో క్రీడా మైదానం అభివృద్ధికి తనవంతు కృషి జరుపుతానని మాజీ విప్ గద్దేబాబూరావు హామీ ఇచ్చారు. గత 15 సంవత్సరాలుగా క్రీడా మైదానంలో జరుగుతున్న ఇండియన్ ఆర్మీ నేవి పోలీసు తదితర శిక్షణ తరగతులను మంగళవారం నాడు గద్దె పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానంలో శిక్షణ పొందుతున్న యువతీయువకులకు తమవంతుగా టీ షర్టులను బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటన్న యువతీ యువకులకు అవసరమైన మౌళిక వసతులతో పాటు క్రీడా మైదానం అభివృద్ధి తనవంతు కృషి జరుపుతానని హామీ ఇచ్చారు. ఇండియన్ ఎయిర్ పోర్స్ ఉద్యోగి కంది హేమంత్ మాట్లాడుతూ రన్ మిషన్ పేరు నిరుద్యోగులకు కేంద్ర రాష్ట్ర పోలీసు బలగాలకు సంబందించిన ఫిజికల్ పిట్నెస్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. చీపురుపల్లి నుంచి కేంద్ర బలగాలలో దేశం కోసం ఇంతవరకు 136 మంది ఎంపిక అయ్యారన్నారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలో గల అర్హులైన అభ్యర్థులందరికీ ఎస్.ఎస్‌సి అగ్ని పథ, రాష్ట్ర కానిస్టేబుల్ ఎంపికైన నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతంఉదన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ బి.నవీన్, వై.లక్ష్మణరావు, ప్రసాద్ సురేష్, నాగరాజు, ఆశయ రమణ చిలకయ్య, నిరుద్యోగ యువత విద్యార్థి వెంకటేష్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వద్దు



బొబ్బిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త :

పౌష్టికాహారాన్ని అందించడంలో నిర్ల్యక్షం వద్దని బొబ్బిలి రెవిన్యూ డిజనల్ అధికారి సాయిశ్రీ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా బొబ్బిలి ఐసిడిఎస్ కార్యాలంలో ప్రోజెక్టు అధికారిని విజయలక్ష్మి అద్యక్షతన తల్లిపాలవారోత్స వాలు నిర్వహించారు. దీనికి రెవిన్యూడివిజనల్ అధికారిని సాయిశ్రీ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శివుపుట్టగానే తల్లి ముర్రుపాలు అందజేయాలని అన్నారు. ముర్రుపాలలో అనేక పోషకాలు ఉన్నాయని అన్నారు. ప్రతీ అంగన్వఆడీ కార్యకర్త విదిగా పల్లలకు పౌష్టికాహారం అందజేయడం క్రమం తప్పకుండా చేయాలని అన్నారు. కౌమారధశనుంచే పౌస్తికా హారం అందజేయయం ముఖ్యంగా చేయాలని అన్నారు. ప్రతీ విద్యార్ది పై ప్రత్యే శ్రద్ద వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీనర్ రామలక్ష్మి మాట్లాడుతూ పట్టణంలోని గ్రామీణ ప్రాంతంలో అంగన్వడా సెంటర్లు చక్కగా నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఎంపిడి రవికుమార్ పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం



నెల్లిమర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త :

కుష్టు వ్యాదిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని చెల్లూరు లెప్రసీ మిషన్ హీల్ ప్రోజెక్టు ప్రతినిధి డాక్టర తాలాడ దీప్తి సూచించారు. నెల్లిమర్ల నగర పంచాయితీలో గల ఆదిత్య విద్యాలయం పాఠ శాలలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు.శరీరంపై స్పర్శలేని మచ్చలు, కాళ్లు, లేదా చేతులు కండరాలు బలహీనత, కళ్లు పూర్తిగా మూసుకుపోవడం వంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు నిర్వహంచుకోవాలన్నారు. వీటికి పూర్తి స్థాయిలో ఆసుపత్రిలో మందులు ఉచితంగా అందజేస్తారని ఆమె తెలిపారు. కుష్టు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరం కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు అవగాహన కొరకు వైకుంఠపాళి అనే చిత్ర పటంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వసాది సూరి బాబు, హెచ్‌ఎం వి.అమృత, సిడిఓ వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## పుణ్యగిరిలో స్ప్రేయింగ్



శృంగవరపుకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండలంలోని కొట్టాం పిహెచ్‌సి పరిధిలోని పుణ్యగిరిలో జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ డి.వి.రమణ ఆధ్వర్యంలో మంగళవారం రెండో విడత స్ప్రేయింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల మందు పిచికారి చేయించుకోవడం వల్ల రానున్న ప్రస్తుత కాలంలో ఉన్నటువంటి దోమలను నివారించడానికి ఈ మందు ఎంతగానో దోహదపడుతుందని దానివల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా వంటి దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులను జ్వరాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శంకర్, ఎ.ఎన్.ఎం, ఎంఎల్‌హెచ్‌పి, ఎంటిసిఎస్ రాజశేఖర్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేద్దాం



కురుపాం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

ఎస్.సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ హక్కులు, అవకాశాలపై చర్చా వేదిక నిర్వ హించారు. మంగళవారం మండలంలో దర్బిలి గ్రామంలో ఎస్‌సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఆదివాసీ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలు, కోల్పోయిన అటవీ ఉత్పత్తుల గిట్టుబాటు ధరలు, గిరి యువత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, అటవీ హక్కుల చట్టం, ఉపాధిహామీ, పిసా చట్టం అమలుపై పలు అంశాలను వేదిక దృష్టికి ఎస్.కార్యదర్శి షేక్ గౌస్ తీసుకుని వెళ్ళారు. ఆదివాసీ జెఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సంఘాలు సమిష్టిగా కృషి చేద్దామని ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లేశ్వరరావు, ఆదివాసీ నాయకులు ఆదివాసీయులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ నిర్మూలన అంశంపై అవగాహన



విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి :

ఎంవిజిఆర్‌ఎస్‌ఎస్ యూనిట, జిల్లా పోలీస అధారిటీ, విజయనగరం కళాశాల ఆవరణలో ఇంజనీరింగ్ విద్యార్థులపై ర్యాగింగ్ నిర్మూలన, ర్యాగింగ్ ప్రభావంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భోగాపురం సి.ఐ జి.రామకృష్ణ, ఎస్.ఐ ఎస్.కృష్ణమూర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఐ రామకృష్ణ మాట్లాడుతూ ఎంవిజిఆర్ క్యాంపెస్‌లో ర్యాగింగ్ పాల్పడకుండా ఎంవిజిఆర్ క్యాంపస్‌ను ర్యాగింగ్ ప్రీగా తీర్చిదిద్దినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. ర్యాగింగ్‌లో అవమానించడం, ఆటపట్టించడం, వేదింపులకు గురి చేయడం వంటివి ఉంటాయన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు ఇంజనీరింగ్‌లో చేరడమే లక్ష్యంగా పని చేయాలని, ఎలాంటి ర్యాగింగ్‌లకు పాల్పడవద్దని సూచించారు. క్యాంపెస్‌లో ఎలాంటి ర్యాగింగ్ కార్యకపాలు జరిగిన ఫిర్యాదు చేసేందుకు 100,112 టోల్‌ప్రీ నంబర్లను వినియోగించుకోవాలని విద్యార్థులందరికీ తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ పి.సీతారామరాజు, సి.ఐ రామకృష్ణ ఎంవిజిఆర్ సిబ్బంది యాంటీ ర్యాగింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంవిజిఆర్ యాంటీ ర్యాగింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.అనిల్‌ప్రకాస్, ఎస్.ఎస్.ఎస్.పి.ఒ ఎన్.షణ్ముఖరావు, ఎంవిజిఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాడర్‌కి దిశానిర్దేశం చేసిన కొండపల్లి



విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి :

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికల నేపథ్యంలో గంట్యాడ మండల టీడీపీ నాయకు లకు పార్టీ సీనియర్ నాయకుడు కొండపల్లి కొండలరావు దిశా నిర్దేశం చేశారు. మంగళవారం గంట్యాడ మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర నాయుడి అధ్యక్షతన జరిగిన మండల పార్టీ నాయకుల సమావేశంలో కొండలరావు మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాల గురించి క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు.

## ఎంఇఓ ఆకస్మిక తనిఖీలు



గజపతినగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండలంలోని శివారు గ్రామాలలో గల పలు పాఠశాలను మంగవారం ఎంఈఒ ఎస్.విమలమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ఎం.కొత్తవలస, వేమలి, కెంగువ గ్రామాల్లో గల పాఠశాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. పాఠశాలలకు సంబందించిన రికార్డులు రిజిస్టర్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల స్థాయిలను ప్రశ్నలు సంబందించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. స్కూల్ మేనేజ్‌మెంటు కమిటీ ఎన్నికలకు సంబందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించి తగు సూచనలు సలహాలు ఉపాధ్యాయులకు అందజేశారు. నిబంధనల మేరకు ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి.అమర్నాద్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



మెంటాడ, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండలంలోని పిట్టాడ ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు కాపారపు సత్యనారా యణపై మంగళవారం స్థానిక సచివాలయంలో ఏపిడి శారద విచారణ చేపట్టారు. ఉపాధి పనికి వెళ్ళని వారి పేరును మస్తర్లువేసి సొమ్ము స్వాహా చేశారని ఉద్యోగులు, మైనర్లకు పని కల్పించారని, పని కల్పించడంలో వివక్ష చూసించారనే ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఉపాధి వేతనదారులు స్థానికుల నుంచి ఫిర్యాదు రికార్డు చేశారు. నివేదికను పిడికు నివేదిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో జెఈ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## వరుస క్రమంలో నాట్లు వేస్తే దిగుబడి అధికం : ఏఓ



బాడంగి, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండలంలోని పినపెంకి గ్రామంలో వరినాట్లు తాడు సహాయంతో వరుస క్రమంలో వేశారని వ్యవసాయశాఖ ఏఒ వాడాడ సాయి కుమార్ తెలిపారు. వరుసల్లో వరినాట్లు వేసు కోవడం గాలి వెలుతురు చేనుకి బాగా తగిలి సాదారణం ఉడుపు కన్నా ఎక్కువగా పిలకలు పెట్టి దుబ్బు బాగా వేస్తుందని తద్వారా దిగుబడి బాగుంటుంది తెలిపారు. వరుసల్లో ఉండటం చీడపీడలు ఉనికి గమనించి సస్యరక్షణ చర్యలు సకాలంలో నివారించేదుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

## పిహెచ్‌సికి రక్త పరీక్షల పరికరాన్ని అందించిన మజ్జి



గరివిడి, ఆగస్టు 6 ప్రభాతవార్త :

గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 12 వేల రూపాయల విలువైన రక్త పరీక్షల పరికరాన్ని గరివిడికి చెందిన మజ్జి ఉమామహేశ్వరి అందించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఈ పరికరం ఉపయుక్తంగా నిలుస్తుందని హ్యూమన్ రైట్స్ పౌండేషన్ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోగాపురం శ్రీదేవి పరికరం బహూకరణ కార్యక్రమంలో అన్నారు. ఉమామహేశ్వరి తన దాతృత్వాన్ని చాటుకోవడం పట్ల శ్రీదేవి, వైద్య అధికారులు, సిబ్బంది ఆమెను అభినందించారు. గరివిడి పిహెచ్‌సిలో రక్త పరీక్షలు పరికరం ఉన్నప్పటికీ నిర్వహణకు మరో పరికరం అవసరం ఉందని ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ప్రసాద్ ఇతర సిబ్బంది పలువురు దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై గరివిడికి చెందిన పారిశ్రామిక ప్రతినిధి మజ్జి నాగేశ్వరరావు, ఉమామహేశ్వరి దంపతులు స్పందించి 12 వేల రూపాయలు విలువైన పరికరాన్ని సమకూర్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి ల్యాబ్ అసిస్టెంట్ ప్రసాద్, హ్యూమన్ రైట్స్ పౌండేషన్ ఉపాధ్యక్షుడురాలు బోగాపురపు శ్రీదేవి, రీజియన్ అధ్యక్షుడు ఎం.హరీష్‌కుమార్, తదితరులు అభినందించారు.

## ఎరువులు ఎక్కువ ధరకు అమ్మితే కేసులు : ఏఓ



సాలూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :

పట్టణంలో ఉన్న ఎరువుల విత్తనాలు, పురుగు మందులు దకాణాలను వ్యవసాయ అధికారి అనురాధ పండా తనిఖీలు నిర్వహిం చారు. మంగళవారం ఉదయం ఆమె మూడు షాపుల గొడౌన్‌లలో ఎరువులు అలాగే పురుగు మందులు రైతులకు అధిక ధరలకు అమ్మితే కేసులో నమోదు చేసి లైసెన్స్‌లు రద్దు చేస్తామని డీలర్లకు హెచ్చరించారు. మండలంలో ఉన్న రైతులకు మాత్రమే ఎరువులు విక్రయించాలని అలాగే రైతు సేవ కేంద్రంలో ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచామని స్పష్టం చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు చేసిన వాగ్దానాలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం



రామభద్రపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండలంలోని టీడీపీ కార్యాలయంలో చింతల రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందు ప్రజలు చేసిన వాగ్దానం నెరవేర్చుకుంటుందని ఆయన అన్నారు. అన్నా క్యాంటీన్ ప్రారంభం కానుంది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, విమాన ఆశ్రయం ఏర్పాటు పేద ప్రజలకు ఇళ్ల నిర్మాణం కొన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలు త్వరగా జరుగు తలపెట్టిన ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బిలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బేబినాయన అన్ని గ్రామాలోల సమస్యలను ముఖ్యమంత్రికి తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కరణం విజయబాస్కరరావు, మండల కార్యదర్శి చింతల చిన్నమ్మతల్లి, ఎంపిటిసి బి.చిన్నారావు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కండువా ప్రకాష్ మృతి



విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి :

తెలుగుదేశం పార్టీ వీర విదేయుడు, టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాల మహానాడు ప్రతినిధి గొండెల ప్రకాష్ అలియాస్ కండువా ప్రకాష్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. విజయనగరం నియోజకవ్గర్గం తోటపాలెంకు చెందిన కండువా ప్రకాష్ మెడలో ఎల్లప్పుడూ టీడీపీ కండువా వేసుకుంటూ పార్టీ పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నాడు. కొద్ది రోజుల క్రితం అనారోగ్యం పాలైన ప్రకాష్ విశాఖలో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల టీడీపీ శ్రేణులు, దళిత సంఘాలు తీవ్ర దిగ్ర్భాంతిని వ్యక్తం చేశాయి.

## ముక్కాం తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మాధవి



భోగాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండలంలో ముక్కాం తీర ప్రాంతాన్ని ఎమ్మెల్యే లోకం మాదవి పరిశీలించారు. ముక్కాం గ్రామంలో సముద్ర అలల వల్ల కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీస్తూ తీర ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని సముద్రాల వల్ల కోతకు గురైన ప్రాంతం వద్ద ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అదేవిధంగా గ్రామంలో మరుగునీటి కాలువల అంతర్గత రహదారి నిర్మాణానికి పరిశీలించడం జరిగింది. ఈమె నియోజకవర్గ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త

## వీల్‌చైర్లు, పుస్తకాలు పంపిణీ చేసిన అదితి గజపతిరాజు





విజయనగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త ప్రతినిధి :

ఇంటర్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు ఇవ్వాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈమేరకు ఆ యా విద్యార్థినీ విద్యార్థులకు విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి గజపతి రాజు మంగళవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీ ప్రాంతంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలోని క్లాస్ రూమ్‌లో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. అనంతరం ఆమె మహారాజా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలోని జనరల్ వార్డులను సందర్శించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. సమస్యల గురించి అక్కడి వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదితి పలువురికి వీల్ చైర్లను పంపిణీ చేశారు. అనంతరం ఆమె రైల్వేస్టేషనల్ ఎదురుగా ఉన్న వనం గుడికి వెళ్ళారు. అమ్మవారి కోవెలలో నిర్వహించనున్న నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, పూసపాటి రాజేష్ బాబు, కంది మురళి, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, పిళ్ళా విజయ్ కుమార్, అవనాపు విజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## ఎస్‌ఎంసి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి



నెల్లిమర్ల, ఆగస్టు 6 ప్రభాతవార్త :

అన్ని పాఠశాలల్లోనూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా స్కూల్ మేనేజ్ మెంటు కమిటి ల ఎన్నికలు పగడ్బందీగా నిర్వ హించాలని ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ బి.సుదర్శనరావు సూచించారు. స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఇందుకు సంబంధించి ఎంఇఓలు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, ఈపు విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ రామారావు, తహసీల్దార్ సుదర్శనరావు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో విద్యార్దుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేందుకే ఈ నెల 8వ తేదీన అన్ని పాఠశాలల్లో స్కూల్ మేనేజ్‌మెంటు కమిటి (ఎస్‌ఎంసి) ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఆ రోజు ఉదయం 7 గంటల నుంచి మద్యాహ్నం 1 గంట వరకు ఈ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యాహ్నం 2 గంటలకు కమిటి చైర్మన ఎన్నిక పూర్తవుతుందని అన్నారు. ఇప్పటికే ఈ ఎన్నిక నిర్వహణకు సంబంధించి నియమ నిబంధనలు తెలియజేయడం జరిగిందని వారు వివరించారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియను పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా పోలీసు వారికి తెలియజేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఎంఆర్‌సి సిబ్బంది, సిఎంఆర్‌టిలు పాల్గొన్నారు.

## తాటిపూడిలో బోటు షికారు ఎప్పుడు?



శృంగవరపుకోట, ఆగస్టు 6 ప్రభాతవార్త :

తాటిపూడి గోస్తనీ నదిలో మళ్ళీ బోటు షికారు ఎప్పుడు ప్రారంభిస్తారోనని పర్యాటకులు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఇక్కడ బోటు షికారును నిలిపివేశారు. గత ఏడు సంవత్సరాల క్రితం విజయవాడలోని కృష్ణా నదిలో బోటు మునిగిపోయిన సంఘటనలో చాలా మంది పర్యాటకులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో అప్పుడు నుంచి రాష్ట్రం మొత్తం మీద బోటు షికారును నిలిపివేశారు. ఇక అప్పటి నుంచి తాటిపూడిలో కూడా బోటు షికారుపై నిషేదం ఉంది. దీంతో అప్పటి నుంచి తాటిపూడి పర్యాటక కేంద్రానికి పర్యాటకులు తగ్గుముఖం పట్టింది. గత ఏడేళ్ళ క్రితం తాటిపూడిలో బోటు షికారు కోసం పిక్నిక్, వేసవి సమయాల్లో వేలాది మంది పర్యాటకులు వస్తుండేవారు. ఎప్పుడైతే బోటు షికారును నిలిపివేశారో అప్పటి నుంచి పర్యాటకులు తాటిపూడి పర్యాటక కేంద్రానికి వెళ్ళేందుకు ఆసక్తి చూపించడం లేదని తెలుస్తోంది. అయితే మళ్ళీ తాటిపూడిలో బోటుషికారు ఏర్పాటు చేయాలని ఇటీవల జిల్లా మంత్రి శ్రీనివాస్ దృష్టికి పలువురు తీసుకెళ్ళినట్లు సమాచారం. మళ్ళీ తాటిపూడి పర్యాటక కేంద్రానికి పర్యాటకుల తాకిడి పెరగాలంటే బోటుషికారు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## హౌసింగ్ కాలనీని సందర్శించిన డిఇ




మక్కువ, ఆగస్టు 6 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని హౌసింగ్ లేఅవుట్ వన్‌లో సాలూరు హౌసింగ్ సబ్ డివిజనల్ డిఈ జి.సోమేశ్వరరావు సందర్శించారు. ఇల్లు కటుకోవడానికి అన్ని విభాలుగా సహకారాలు అందిస్తామని లబ్దిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని లబ్దిదారులకు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల హౌసింగ్ ఏఈ ఎ.సింహచలం, వర్క్ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

### ఓ విభిన్న ప్రతిభావంతుని ఔదార్యం

## స్వంత సొమ్ముతో 19 మందికి యూనిఫారం వితరణ



గజపతినగరం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

వైకల్యం శరీరానికి మాత్రమేనని, మనసుకు కాదని నిరూపించాడు మండలంలోని రంగుపురం గ్రామానికి చెందిన విభిన్న ప్రతిభావంతుడు కొంద్రోతు లక్ష్మణరావు. అలాగని లక్ష్మణరావు ధనవంతుడు కూడా కాదు. ఓ సామాన్య మద్యతరగతి కుటుంబానికి చెందిన వాడు. అతని మంచి మనసుకు ఇవి ఏవీ అడ్డురాలేదు.వివరాల్లోనికి వెళ్తే...ఎం.కొత్తవలస ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 19మంది విద్యార్థిని విద్యార్థులకు అందరికీ మంగళవారం తెలుపుయూనిఫారంలు అందజేసి లక్ష్మణరావు తన ఔద్యార్యాన్ని చాటుకున్నాడు. ఈ యూనిఫారం కోసం లక్ష్మణరావు ఏడు వేల రూపాయిల స్వంత సొమ్మును ఖర్చు చేశాడు. ఈ యూనిఫారం దుస్తులను మండల విద్యాశాఖ అధికారిణి ఎస్.విమలమ్మ చేతుల మీదుగా పాఠశాల ప్రాంగణంలో మంగళవారం అందజేశారు. లక్ష్మణరావు ఎంతో మందికి స్పూర్తి దాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డపు రామకృష్ణారావు, మాజీ సర్పంచ్ పొట్నూరు కృష్ణారావు,ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి విధుల నుంచి విఆర్‌ఎలను తప్పించాలి

కురుపాం, ఆగస్టు 6 ప్రభాతవార్త :

రాత్రి విధుల నుంచి తొలగించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని కోరుతూ వినతిపత్రం ఇచ్చినట్లు జిల్లా విఆర్‌ఎల జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెవెన్యూ డివిజన్ అధికారి కె.హేమలతను కలిసి విఆర్‌ఎ రాత్రి విధులు పలు డిమాండ్స్ వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళతామని చెప్పినట్లు ఆయన చెప్పారు. ఆయనతోపాటు జిల్లాలో గల పలువురు విఆర్‌ఎలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై నియంత్రణ చర్యలు తీసుకోవాలి



- డాక్టర్ గొలివి మోహన్ పిలుపు

నరసన్నపేట, ఆగస్టు 6 ప్రభాతవార్త : జిల్లాలో జరుగుతున్న మాదకద్రవ్యాల వ్యాపారంపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ గొలివి మోహన్ అన్నారు. మంగళవారం నరసన్నపేట జ్ఞానజ్యోతి కళాశాలలో అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై చర్యలు-నియంత్రణ అనే అంశంపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ గొలివి మోహన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం ద్వారా విద్యార్థుల జీవితాలు చిన్నా భిన్నం అవుతున్నాయని అన్నారు. గంజాయి సేవించడం ద్వారా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు, శరీరంలో ఉన్న అవయవాలన్నీ దెబ్బ తింటాయని అన్నారు. వీటిపై పూర్తిగా విద్యార్థులే బాధ్యత తీసుకుని గంజాయి, మత్తు పదార్థాల నుంచి ప్రజలను చైతన్యవంతం చేయడంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని ఆయన అన్నారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ సతీష్‌కుమార్, ఎస్సై అసిరినాయుడులు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు చాక్లెట్లు, తినుబండారాలు రూపంలో మత్తు పదార్థాలను కళాశాలల కేంద్రంగా ఇస్తున్నారని, అలాంటి వారు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఇలాంటి ప్రమాదకరమైన మత్తుపదార్థాలపై అవగాహన కలిగి వాటికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు రాజు, రాము, జ్ఞానజ్యోతి కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శారదకు కృత్రిమ కాలు అందజేత



కంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త : మండలం ఒరియా నారాయణపురంనకు చెందిన శారద కాలు గురించి ఎమ్మెల్యే అశోక్, ఎంపీ రామ్మోహన్‌నాయుడుకు తెలియజేయగా మంగళవారం కేంద్రమంత్రి, ఎమ్మెల్యేల విన్నపం మేరకు ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (ఆలింకో) సహకారంతో కృత్రిమ కాలు కంచిలి మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా శారదకు అందజేశారు.

## డిఎస్సీ విద్యార్థులకు శుభవార్త



పాతపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఈ నెల 9వ తేదీన డీఎస్సీ విద్యార్థు లకు ఉచిత శిక్షణ తరగతులు నిర్వహింప బడునని ఎల్ఎన్‌పేట మండలానికి చెందిన జనసేన నియోజకవర్గం నాయకులు కొరికాన రవికుమార్ మంగళవారం కోచింగ్ సెంటర్ భవనంలో విలేకర్లకు తెలిపారు. సామాజిక సేవలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు డిఎస్సీ కాకుండా రాబోవు కాలంలో ఏ ఒక్క ఇతర పోటీ పరీక్షలకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యేందుకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యేందుకు శిక్షణ తరగతులు తన ట్రస్ట్ ద్వారా నాణ్యమైన అధ్యాపకులను తెప్పించి శిక్షణ ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. జిల్లాలో మారుమూల వెనుకబడిన ప్రాంతమైన ఒరిస్సా, ఆంధ్ర సరిహద్దులో ఉన్న పాతపట్నం నియోజకవర్గం అన్ని వర్గాల విద్యార్థిని విద్యార్థులకు ఉన్నత శిక్షరాలు అధిరోహించేందుకు గాను తన వంతు ప్రయత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని జనసేన నాయకులు కొరికాన రవికుమార్, ఆయన సతీమణి భవానీ అనేక సాంఘిక సామాజిక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ ప్రాంత నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని పిలుపునిచ్చారు. పాతపట్నం మండల కేంద్రంలో అంతరాబ రోడ్డు జంక్షన్ వద్ద హోండా షోరూం పై అంతస్తులో శిక్షణ తరగతులు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఆయనతో పాటు నక్కా క్రాంతికుమార్, తలగాపు నవీన్‌కుమార్, గేదెల గోవింద్, గుడ్ల సర్వేశ్వరరావు, కె.పవన్ పలువురు పాల్గొన్నారు.

## చురుగ్గా సాగుతున్న కాలినడక వంతెన పనులు




కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త : హరిశ్చంద్రపురం రైలు నిలయంలో కాలి నడక వంతెన (వాలు బ్రిడ్జి) నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఎన్నికలు ముందు ప్రస్తుత విమానయాన శాఖామంత్రి అప్పటి ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు రైల్వే ఉన్నత అధికారులకు తీసుకు వచ్చి ఈ రైలు నిలయంలో ప్రయాణీకుల సమస్యలు వివరించి టిక్కెట్ కోసం రైలు లైన్ దాటే విధానం, ముఖ్యంగా మహిళలు పడే ఇబ్బందులు స్థానికుల నుంచి అడిగి తెలుసుకుని డిఆర్ఎం, ఇతర అధికారులను వివరించారు. అప్పటిలోనే వంతెన నిర్మాణం, ప్రయాణీకులకు మౌళిక సదుపాయాలు, అదనంగా మరో రెండు రైళ్ల నిలుపుదలకు వారు హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల అనంతరం రైలు నిలయం అభివృద్ధి పనులను ప్రారంభించారు. పనులు ఇప్పుడు చురుకుగా సాగుతుండడంతో ప్రయాణీకులలో ఉత్సాహం వెల్లువెత్తుతుంది. వీటితో పాటు జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఉన్న ఈ రైలు నిలయంలో గుణుపూర్ పాసింజర్ రైలు, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేసి చుట్టుప్రక్కల ప్రజలకు మరింత సౌకర్యం కల్పించాలని సర్వత్రా కోరుతున్నారు.

## ఐటిఐలో మూడో విడత కౌన్సెలింగ్‌కు దరఖాస్తులు స్వీకరణ

రాజాం, ఆగస్టు 6 ప్రభాతవార్త : రాజాం ప్రభుత్వ ఐటిఐలో వివిధ ట్రేడ్‌ల్లో మిగిలిన సీట్లకు మూడో విడత కౌన్సిలింగ్‌కు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ బండారు భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల స్త్రీ, పురుష అభ్యర్థులు తమ పదో తరగతి, స్టడీ సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రాలు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్, ఆధార్ కార్డుతో లింక్ అయిన ఫోన్ నెంబర్, తదితర అసలు ధృవపత్రాలతో ఈ నెల 26వ తేదీలోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ అనంతరం మీ దగ్గరలో గల ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 27తేదీన ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరై వెరిఫికేషన్ చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఈ నెల 29వ తేదీన స్థానిక ప్రభుత్వ ఐటిఐలో జరుగు మూడో విడత కౌన్సెలింగ్‌కు అన్ని అసలు ధృవపత్రాలతో పాటు ఆధార్‌కార్డుతో హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాల కొరకు 9000096048, 8309438446, 9052085679 నెంబర్లుకు సంప్రదించాలని తెలిపారు.

## నేటి నుంచి శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు



వీరఘట్టం, ఆగస్టు 6 ప్రభాతవార్త : మండల కేంద్రం వీరఘట్టంలోని తెలగ వీధిలో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి దేవ స్థానంలో ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్. శర్మయాజీ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుంచి ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ నిర్వాహకులు మంగళవారం విలేకర్లకు తెలిపారు. ఈ నెల 7వ తేదీ ఉదయం 8 నుంచి 9 గంటల వరకు స్వామి వారి పవళింపు సేవా కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. అలాగే ఈ నెల 8వ తేదీ నుంచి ప్రతిరోజు తెల్లవారి జాము నుంచి ఉదయం 11 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిజపాద దర్శనం ఉంటుందని వారు తెలిపారు. అలాగే ఈ నెల 14వ తేదీ ఉదయం 6 నుంచి 11 గంటల వరకు భక్తులచే నారికేల జలాభిషేకములు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు భక్తులచే నారికేల జలాభిషేకాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. అదే విధంగా 23వ తేదీన ఉదయం 4 నుంచి 11 గంటల లోపు క్షీరాభిషేకంతో పాటు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి శనివారం భక్తులు తమ తలనీలాలను స్వామి వారికి సమర్పించుకోవచ్చని అన్నారు. అలయితే పైన నిర్వహించే కార్యక్రమాలకు ఎటువంటి రుసుం చెల్లించవల్సిన అవసరం లేదని నిర్వాహకులు స్పష్టం చేశారు.

**శ్రావణ శుక్రవారం రోజున మహిళలచే కుంకుమార్చనలు:**

ఈనెల 9వ తేదీ నుంచి శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక పైడితల్లి అమ్మవారు శ్రీకోట దుర్గమ్మ తల్లి దేవాలయాల్లో మహిళలచే ప్రత్యేకంగా కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. ఈ నెల 9, 16, 23, 30 తేదీల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహించి ప్రత్యేక దర్శనాలు చేయించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీటిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కిడ్నీ పరిశోధన కేంద్రంపై ఎమ్మెల్యే గౌతు శిరీష ఆరా



కాశీబుగ్గ, ఆగస్టు 6 ప్రభాతవార్త : పలాస నియోజకవర్గ కేంద్రంలోని కిడ్నీ పరిశోధన కేంద్రం ఏర్పాటైన నిర్మాణం డయాలసిస్ సెంటర్‌గా పని చేస్తుందా? లేక పరిశోధన కేంద్రంగా పని చేస్తుందా అని అధికారుల నుంచి ఎమ్మెల్యే గౌతు శిరీష ఆరా తీశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ఆమెను ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఏపీఎంఎస్ఐడిసి) అధికారులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ నిర్మాణానికి రూ.53 కోట్లు మంజూరయ్యాయని, రూ.25 కోట్లు విలువైన అధునాతన సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేయాల్సి ఉండగా, కేవలం రూ.14 కోట్లు ఎక్విప్‌మెంట్ మాత్రమే గత ప్రభుత్వం అందించిందని వివరించారు. పూర్తిస్థాయిలో కిడ్నీ పరిశోధన కేంద్రానికి కావల్సిన పరికరాలు అక్కడ లేదని వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఈ నిర్మాణం మాత్రమే చేపట్టి అభివృద్ధి చేశామని కలరింగ్ ఇచ్చిందే తప్పా అవసరమైన మేరకు పరికరాలు లేకుండానే అప్పటి సీఎం జగన్మోహన్‌రెడ్డితో ఆదరాబాదరగా ప్రారంభోత్సవాలు చేపట్టారని విస్మయం వ్యక్తం చేశారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను కలిసిన వారిలో ఏపీఎంఎస్ఐడిసి ఈఈ సత్యప్రభాకర్, డీఈఈ త్రిమూర్తులు, జేఈలు నరేంద్ర, ధనుంజయ, సాయి సురేంద్ర, భీఎంఈ దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

## వితంతు పింఛన్ పథకంపై అవగాహన కలిగి ఉండాలి



టెక్కలి, ఆగస్టు 6 ప్రభాతవార్త : వితంతువులు వారి కోసం రూపొందించ బడిన వితంతు పింఛను పథకంపై అవగాహన కలిగి ఉండాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల తెలిపారు. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన వితంతు పింఛనుదారులు మరియు వితంతు పింఛనుకు అర్హులైన వారితో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ వితంతు పింఛను పొందడానికి గల అర్హతలు, ఏ రకంగా ధరఖాస్తు చేసుకోవాలి, ఎటువంటి పత్రాలు సమర్పించాలి తదితర విషయాలపై వితంతువులకు అవగాహన కల్పించారు. అలాగే వితంతు పింఛనుకి అర్హత ఉండి పింఛను అందకపోతే కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ సదస్సులో టెక్కలి మండల పరిషత్ అధికారిణి కె.విజయలక్ష్మి, ఎఓ హెచ్.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి



మెళియాపుట్టి, ఆగస్టు 6 ప్రభాతవార్త : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులు మరియు గ్రామ వ్యవ సాయ సహాయకులకు ఈ పంట నమోదు ప్రక్రియపైన అవగాహన సదస్సును మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ 2024 సంవత్సరంలో వివిధ పంటలు పండించే ప్రతి రైతుకు ఈ పంట నమోదు చేయాలని ఆదేశించారు. ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. రైతు సోదరులందరూ కూడా గ్రామస్థాయిలో గ్రామ వ్యవసాయ సహాయకులకు మరియు గ్రామరెవెన్యూ అధికారులకు సహకరించి ఈ పంట ప్రక్రియ సెప్టెంబర్ 15వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మెళియాపుట్టి మండల గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ముర్రుపాలు అమృతంతో సమానం



ఇచ్ఛాపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త : తల్లి ముర్రుపాలు అమృతంతో సమానమని జిల్లా తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కస్పా జాలరీవీధి, మహంతివీధి, తురకవీధి, గొరుసువీధి, చిన్నమేదరవీధి, కొండివీధుల్లో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ రాజేశ్వరి, సూపర్‌వైజర్ సుజాత, అంగన్వాడీ కార్యకర్తలు జయలక్ష్మి పట్నాయక్, స్మితదాస్, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈదుపురం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నర్తు వరప్రసాద్, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, ఎంపీటీసీ ప్రతినిధి నర్తు ప్రేమ్‌కుమార్, ఉప్పాడ నాగమ్మ,దివ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కొఠారి, పి.శాసనాం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలు పీఓ నాగరాణి పర్యవేక్షణలో సూపర్‌వైజర్ నీలవేణి తదితరులు పాల్గొన్నారు. భిర్లంగిలో సామూహిక సీమంతాలు నిర్వహించారు.

## సోలార్ రూఫ్ టాప్‌తో విద్యుత్ బిల్లును ఆదా చేసుకోవచ్చు



ఆముదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త : సోలార్ రూఫ్ టాప్‌తో విద్యుత్ బిల్లును ఆదా చేసుకోవచ్చని ఎలక్ట్రికల్ రూరల్ ఏఈ బి.రవికుమార్ తెలిపారు. మండలంలో రామచంద్రాపురం, అక్కులపేట, పొన్నంపేట, చిట్టివలస తదితర గ్రామాల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి మంగళవారం అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీతో సోలార్ రూఫ్ టాప్‌ను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ పథకం వలన గృహ వినియోగదారులకు అతి తక్కువ విద్యుత్ బిల్లు వస్తుందని తెలిపారు. ఇంటిపై కప్పుపై కనీసం 1 కిలో వాట్‌కి 100 చదరపు అడుగులు స్థలంలో 1 కెడబ్ల్యుపి సామర్థ్యం కలిగిన సోలార్ టాప్‌ను ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. ఈ పథకానికి తక్కువ వడ్డీకి బ్యాంకు రుణాలు లభిస్తాయని వెల్లడించారు. ఈ పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం : సిడిపిఓ సిమ్మాలమ్మ



వీరఘట్టం, ఆగస్టు 6 ప్రభాతవార్త : తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యమని, దీన్ని అందరూ గమనించాలని పాలకొండ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ బి.సిమ్మాలమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు బొడ్లపాడు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు ప్రాముఖ్యతను ఆమె గర్భిణీలకు, బాలింతలకు వివరిస్తూ తల్లులకు కలిగే లాభాలను, బిడ్డలకు కలిగే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించారు. తల్లి ప్రసవం అయిన వెంటనే గంటలోపే బిడ్డకు పాలు అందించాలన్నారు. దీనివల్ల బిడ్డ ఎదుగుతూ ఆరోగ్యంగా ఉంటాడన్నారు. బిడ్డ పుట్టిన రోజు నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టాలన్నారు. తల్లిపాలు తాగిన బిడ్డలు తెలివిగా, చురుకుగా ఉంటారని, వ్యాధులు బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు. డయేరియా, శ్వాసకోవ సంబంధ వ్యాధులు, చెవి, కన్ను వ్యాధుల వంటివి రాకుండా ఉండడంతో పాటు చర్మవ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.రాజేశ్వరి, మహిళా పోలీస్ విజయలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలతో జీవితం నాశనం



ఆముదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త : యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా వాటి నియంత్రణే లక్ష్యంగా సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఐ దివాకర్ యాదవ్ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్ప్రభావాలు, ర్యాగింగ్, మైనర్లు వాహనాలు నడపడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేష్ పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## అంబరాన్నంటిన శ్రావణమాసపు పూజలు



శ్రీకాకుళం, ఆగస్టు 6 ప్రభాతవార్త : శ్రీకాకుళం అరసవిల్లి కామేశ్వరీ నగర్ కాలనీలో ప్రతి ఇంటా శ్రావణమాసం గౌరీ నోము పూజలు అంబరాన్నంటాయి. మహిళ లకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణ మాసం ప్రారంభం కావడంతో మొదటి మంగళవారం కావడంతో ఉదయాన్నే లేచి భక్తిశ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగానే మహిళలు గౌరీ నోము పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాత్విక, సాహితి, శ్రావణి తదితర మహిళలు ప్రభాతవార్తతో మాట్లాడుతూ మహిళలకు అత్యంత ప్రీతికర మైన మాసం శ్రావణమాసం అని హిందూ సాంప్రదాయ పద్ధతిలో దుస్తులతో కనువిందుగా కనిపి స్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ముందుగా విఘ్నేశ్వరునికి పూజలు ఆచరించి అనంతరం మంగళగౌరీ దేవికి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో మొదటి మంగళవారం ఈ విధంగా గౌరీనోము పూజ కార్యక్రమం నిర్వహించు కోవడం, కుంకుమపూజ నిర్వహించుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని పలువురు భక్తులు, మహిళలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మన భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని ఈ గొప్ప భారతీయ సంస్కృతిని ప్రతి ఒక్కరు గౌరవించి పాటించాలని కోరారు. ఈ మంగళ గౌరీదేవి పూజా కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నవదుర్గ దేవాలయ తాత్కాలిక ఈఓగా పి.వి.లక్ష్మి



రాజాం, ఆగస్టు 6 ప్రభాతవార్త : రాజాం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ దగ్గరలో ఉన్న శ్రీనవదుర్గ అమ్మవారి దేవాలయ తాత్కాలి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పీవీ లక్ష్మికు బాధ్యతలను అప్పగిస్తున్నట్లు దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె ప్రస్తుతం దేవాదాయ ధర్మాదాయ శాఖలో తనిఖీ అధికారిగా పని చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఆలయంలో ఈఓగా పని చేసిన శివ కేశవరావు వంగర మండలం సంగంలో ఉన్న సంగమేశ్వ రాలయంలో పని చేస్తున్న అర్చకులకు జీతాలు విషయంలో అలసత్వం వహించడంతో పాటు రికార్డు సక్రమంగా నిర్వహణ లేవని, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారులు ఇటీవల చేసిన తనిఖీల్లో తేలడంతో ఆయనను సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ దేవాలయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అమ్మవారి దర్శనం కల్పిస్తామని తెలిపారు. ఆమెతో పాటు ఆలయ పురోహితులు శ్రీనివాస్‌వర్మ, ఆలయ ధర్మకర్త వానపల్లి నర్సింగరావు ఉన్నారు.

## మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలుగా సుశీల



కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త : స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళారం జరిగిన మండల మహిళా సమాఖ్య ఎన్నికల్లో నిమ్మాడకు చెందిన ఎం.సుశీల అధ్యక్షురాలుగా, కిష్టుపురంనకు చెందిన పి.వరలక్ష్మి ఉపాధ్యక్షులుగా, అలాగే ప్రకాష్‌నగర్ కాలనీకి చెందిన ఎం.రమణమ్మ కోశాధికారిగా, జగన్నాథపురం గ్రామానికి చెందిన బి.అన్నపూర్ణ కార్యదర్శిగా, కన్నేవలసకు చెందిన ఎం.సీతమ్మ సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల అధికారిగా హనుమంతు శార్వణి వ్యవహరించారు. ఎన్నికైన వారికి పలువురు వెలుగు సిబ్బంది అభినందించారు.

## శ్రీహరిపురంలో ఘనంగా ఆవేటి వారాలు



ఆముదాలవలస, ఆగస్టు 6 ప్రభాతవార్త : ఆముదాలవలస మండలం శ్రీహరిపురం గ్రామంలో చెవిటమ్మ తల్లి ఆవేటి వారాలను మంగళవారం గ్రామస్తులంతా కలిసి నిర్వహించుకున్నారు. గ్రామదేవతగా కొలుచుకునే చెవిటమ్మ తల్లికి ఘటాలతో ఊరేగింపులు నిర్వహించి ముర్రాటలు సమర్పించి పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా ప్రతి ఏడాది ఐకమత్యంతో నిర్వహించే వారాలను ఈ ఏడాది మేళతాళాల మధ్య నిర్వహించుకున్నారు. ప్రతి ఇంటికి అమ్మవారి ఘటాలను ఊరేగింపుగా తీసుకు వెళ్లి పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామదేవత ఆలయం వద్ద భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

## రైతులకు ఊరటనిచ్చిన వర్షం



పాతపట్నం, ఆగస్టు 6 ప్రభాతవార్త : పాతపట్నం మండలంలో రైతులకు ఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలే ఆధారమయ్యాయి. రుతు పవనాలు ప్రభావం ఈ మండలంలో లేకపోయినప్పటికీ ఇటీవల కాలంలో తుఫాను పుణ్యమా అని అడపా దడపా వర్షాలకు రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించుకున్నారు. ఇటీవల మేఘాలు చినుకులతో వరి నారు మడులు ఎండిపోయే స్థితిలో ఉన్న తరుణంలో మంగళవారం భారీ వర్షం కురవడంతో రైతులకు ఊపిరి ఇచ్చినట్టయ్యింది.

## బ్రహ్మాస్త్రం తయారీ



కంచిలి, ఆగస్టు 6 ప్రభాతవార్త : కంచిలి మండలం అంపురం యూనిట్‌లో గల బలియాపుట్టుగ గ్రామంలో కల్లా డొంబురు దొండ మరియు బీర పంటకు వచ్చిన పెద్దపురుగులకు నివారణ కోసం బ్రహ్మాస్త్రం తయారు చేయడమైంది. దీన్ని పంటపై సాయంత్రం పూట ఒక ట్యాంకు నీటికి అరలీటర్ బ్రహ్మాస్త్రం వేసి స్ప్రే చేయాలని మండల యాంకర్ టి.శివానందం రైతులకు చెప్పారు. దీని తయారీ విధానం ఒక ఎకరానికి మూడు కేజీలు వేపాకు, రెండు కేజీల వావిలాకు, రెండు కేజీల జిల్లేడు ఆకు ఈ ఐదు రకాలు బాగా వేర్వేరుగా మిక్సీ వేసి ఆ పేస్టును ఒక 20 లీటర్ల పాత్రలో 10 నుంచి 15 లీటర్ల ఆవు మూత్రం వేసి దానిలో ముందుగా వేపాకు ముద్దను వేయాలి. ఆ తర్వాత మిగిలన నాలుగు రకాల ఆకుల ముద్దను వేసి ఐదు పొంగులు వచ్చే వరకు మరగబెట్టవలెను. దాన్ని 48 గంటల వరకు చల్లారపెట్టాలి. ఆ తర్వాత దీన్ని శుభ్రంగా వడగట్టి తర్వాత ఒక్క ఎకరంకు మూడు లీటర్ల నుంచి నాలుగు లీటర్ల వరకు పంటలు పురుగు ఉద్రిక్తత బట్టి పిచికారి చేయవలెను. ఐసిఆర్‌పి బి.పుష్ప, రోహిణి, లీడ్ ఫార్మర్స్ కృష్ణారావు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివి



కోటబొమ్మాళి, ఆగస్టు 6 ప్రభాతవార్త : సమాజంలో తల్లిపాలు బిడ్డకు అమృతం అని, ముర్రుపాలు బిడ్డలకు ఔషదం అని బిడ్డలు ఆరోగ్యంగా ఎదుగుతారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మనోహరి అన్నారు. ఆమె మంగళవారం మండలంలో గల విశ్వనాథపురం గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు ఘనంగా నిర్వహించారు. పుట్టిన ప్రతిబిడ్డకు అమ్మ పాలే మొదటి ఆయుదమని, తల్లిపాలు తాగించాలని అన్నారు. అనంతరం గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది శ్రీదేవి, భవాని, తదితరులు పాల్గొన్నారు.

7-8pg10exT.qxd:7-8pg10exT.qxd 1/1/02 5:57 AM Page 1



# పతకాల వేటలో భారత్ అథ్లెట్ల మిశ్రమ ఫలితాలు




## స్టీపుల్ ఛేజర్స్ ఫైనల్స్‌కు అవినాశ్

## మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగట్ సంచలన విజయం

## పసిడి పతక రేసులో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా

## భారత్ స్టార్ రెజ్లర్ నిషా దహియా ఓటమి

## టేబుల్ టెన్నిస్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ మహిళా టీమ్

**న్యూ ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో పాతకాల వేటలో భారత్ అథ్లెట్లలో మిశ్రమ ఫలితాలు వెల్లడవుతున్నాయి. మంగళవారం నాటి ఒలిపింక్స్ క్రీడల్లో వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ అథ్లెట్లు కొందరు నిరాశ పరచగా, మరి కొందరు పతకాలపై ఆశలు రేకెత్తించారు. తాజాగా ఇండియా స్టీపుల్ ఛేజర్ అవినాశ్ సాబ్లే మెన్స్ ఫైనల్స్‌కు చేరడంతో పాటు, ఓ అరుదైన రికార్డును అందుకున్నాడు. 3 వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో ఫైనల్స్‌కు చేరి ఈ ఫీట్ సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా రికార్డుకెక్కాడు. 15.43 సెకండ్ల రికార్డుతో 5వ స్థానాన్ని కైవసం చేసుకుని ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. అయితే గత నెలలో పారిస్ డైమండ్ లీగ్‌లోనూ సాబ్లే నమోదు చేసిన రికార్డు 8:09.91 నిముషాల కంటే చాలా తక్కువగా ఉంది. మరోవైపు మొరాకోకు చెందిన మహ్మద్ టిండౌస్ట్ 8:10.62 నిముషాలతో గెలుపొందగా, ఇథియోపియాకు చెందిన సామ్యూల్ ఫైర్వు 8:11.61 నిముషాలు, కెన్యా అథ్లెట్ అబ్రహం కిబివోట్ 8:12.02 నిముషాలు, జపాన్ ప్లేయర్ ర్యూజీ మియురా కూడా 8:12.41 నిముషాల్లో ఈ ఫీట్‌లో అర్హత సాధించారు. కాగా మొత్తం 15 మంది ఫైనలిస్ట్‌ల టైమ్‌ను పరిగణలోకి తీసుకుంటే సాబ్లే తన రికార్డుతో 5వ స్థానంలో ఉన్నాయి. కానీ రెండో హీట్ క్వాలిఫైయర్‌లో సాబ్లే నమోదు చేసిన బెస్ట్ టైమింగ్ అతడిని ఫైన్సల్‌కు చేరింది.

**వరల్డ్ నెంబర్ 1ను ఓడించిన రెజ్లర్ వినేశ్ ఫొగట్**

ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ మహిళా రెజర్ల వినేశ్ ఫొగట్ సంచలన విజయం సాధించింది. అనూహ్య పరిణామాల నేపథ్యంలో ప్రపంచ దిగ్గజాన్ని మట్టికరింపించింది. మహిళల 50 కేజీల ఫ్రీస్టయిల్ విభాగం ప్రి క్వార్టర్స్‌లో భారత్ మహిళా రెజ్లర్ ఫొగట్ ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. వరల్డ్ నెంబర్ వన్, టోక్యో ఒలింపిక్స్ పసిడి పతక విజేత యూ సుసాకీని 3-2తో ఓటమిపాల్చేసింది. ఈ జపాన్ రెజ్లర్‌పై పైచేయి సాధించి చారిత్రాత్మక విజయంతో సగర్వంగా క్వార్టర్ ఫైనల్స్‌లోకి వినేశ్ ఫొగట్ అడుగు పెట్టింది. తదుపరి క్వార్టర్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన ప్రపంచ ఎనిమిదో సీడ్ ఒక్సానా లివాచ్‌తో వినేశ్ తలపడనుంది.

**ఫైనల్స్‌లోకి నీరజ్ చోప్రా**

ఒలింపిక్స్‌లో భారత్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా శుభారంభం చేశాడు. జావెలిన్ త్రో క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటి ఫైనల్లోకి అడుగు పెట్టాడు. సీజన్‌లోనే అత్యుత్తమంగా 89.34 మీటర్ల దూరం బల్లెం విసిరి మరోసారి పడిసి పతక రేసులో నిలిచాడు. ఈ గోల్డెన్ బాయ్ గ్రూప్ బి నుండి తొలి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రదర్శనతో పైనల్‌కు అర్హత సాధించాడు. కాగా టోక్యో ఒలింపిక్స్-2020లో నీరజ్ చోప్రా స్వర్ణ పతకం గెలిచిన విషయం తెలిసిందే. మరోవైపు నీరజ్ చోప్రా గటి పోటీగా భావిస్తున్న పాకిస్థాన్ స్టార్ అర్షద్ నదీమ్ కూడా ఫైనల్‌కు చేరుకున్నాడు. అతడు 86.59 మీటర్ల దూరం బల్లెం విసిరాడు. ఇదిలా ఉండగా భారత్ నుండి ప్యారిస్ బరిలో దిగిన మరో జావెలిన్ త్రోయర్ కిషోర్ కుమార్ జెనా నిరాశపరిచాడు. గ్రూప్ ఎలో ఉన్న ఈ ప్లేయర్ నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించలేక వెనుదిరిగాడు.

**ఉత్తర కొరియా చేతిలో రెజ్లర్ నిషా ఓటమి**

ప్యారిస్ ఒలింపిక్స్ 68 కిలోల విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత్ స్టార్ రెజ్లర్ నిషా దహియా పరాజయం చవిచూసింది. ఉత్తర కొరియా రెజ్లర్ పాక్ సోల్ గుమ్‌తో నిషా దహియా తలపడగా, చివరి వరకూ పోరాడినా ఓటమి తప్ప లేదు. గేమ్ ఆరంభం నుంచే ప్రత్యర్థిపై నిషా దహియా ఆధిపత్యం చెలాయించింది. ఆట మరో 90 సెకన్లలో ముగియనుండగా, అప్పటికే 8-1తో స్పష్టమైన ఆధిక్యంలో ఉన్న నిషా విజయం ఖాయ మనుకుని అందరూ భావించారు. అయితే సరిగా అదే సమయంలో ఆమెను దురదృష్టం వెంటాడింది. అనూహ్యంగా దమియా కుడి చేతి వేలికి గాయమై నొప్పితో విలవిల్లాడింది. తక్షణమే స్పందించిన వైద్యులు నిషాకు చికిత్స అందించారు. ఓ వైపు గాయంతో బాధపడుతున్నప్పటికీ పతకం సాధించాలనే పట్టుదలతో కసిగా దహియా పోరాడింది. కానీ గాయం తర్వాత ప్రత్యర్థికి అనుకున్నంత గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పుంజుకుని వరుసగా 9పాయింట్లు సాధించి 10-8 తేడాతో నిషాను ఓడించింది.

**టేబుల్ టెన్నిస్‌లో భారత్ మహిళల టీమ్ శుభారంభం**

ఒలింపిక్స్ టేబుల్ టెన్నిస్‌లో మహిళల టీమ్ ఈవెంట్‌లో భారత్ జట్టు శుభారంభం చేసింది. తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ 3-2తో రొమేనియా జట్టును బోల్తా కొట్టించింది. ఈ గెలుపుతో టీమిండియా క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. ప్రధానంగా భారత్ స్టార్ ప్లేయర్ మనిక బత్రా రెండు మ్యాచ్లల్లో గెలిచి భారత్ విజయంలో కీలకంగా వ్యవహరించింది. తొలి మ్యాచ్‌లో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ-అర్చనా కామత్ జోడీ 11-9, 12-10, 11-7తో రొమేనియాకు చెందిన అదీనా దియాకోను ఎలిజబెటా సమారా జంటను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. రెండో మ్యాచ్‌లో మనిక 11-5, 11-7, 11-7తో బెర్నాడెట్టె జాక్స్ పైగెలిచింది. దాంతో భారత ఆధిక్యం 2-0కుపెరిగింది. మూడోమ్యాచ్‌లో భారత్ నవంబర్ వన్ శ్రీజ 11-8, 4-11, 11-7, 6-11, 8-11తో ఎలిజబెటా సమారా చేతిలో ఓడిపోయింది. నాలుగో మ్యాచ్‌లో అర్చన 5-11, 11-8, 7-11, 9-11తో బెర్నాడెట్టే జాక్స్ చేతిలో పరాజయం చెందింది. దాంతో స్కోరు 2-2తో సమమైంది. నిర్ణయాక ఐదో మ్యాచ్‌లో మనిక 11-5, 11-9, 11-8తో అదీనా దియకోనుపై గెలిచి భారత్‌కు 3-2తో విజయాన్ని అందించింది.




# గౌతం గంభీర్ స్ట్రాటజీ వైఫల్యం

## శ్రీలంక చేతిలో వరుస ఓటమి

### దెబ్బతీసిన టీమ్ మేనేజ్‌మెంట్ మార్పులు

**న్యూ ఢిల్లీ:** టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్ట్రాటజీ ఘోరంగా విఫలమవుతోంది. గంభీర్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు, తమ వారు అనుకున్న ప్లేయర్లకే పెద్ద పీట వేయడం వంటి పరిణామాల నేపథ్యంలో టీమిండియా సమస్యల్లో మునుగుతోంది. 27 ఏళ్లుగా శ్రీలంకతో వన్డే సిరీస్‌ను కోల్పోని రికార్డు భారత్‌కు ఉంది. కానీ శ్రీలంకతో ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమిండియా ఘోర వైఫల్యం చవిచూస్తోంది. మొదటి వన్డే టై కాగా, రెండో వన్డేలో భారత్ 32 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ నెల 7వ తేదీన జరిగే మూడో మ్యాచ్‌లోనూ ఇలాగే ఆడినట్లయితే 27 ఏళ్ల క్రితం జరిగిన ఘటనలు మళ్లీ రిపీటయ్యే ప్రమాదం ఉందనే ఆందోళన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డును సైతం వెంటాడుతోంది. గంభీర్ రాకతో టీమ్ మేనేజ్‌మెంట్‌లో మార్పు వచ్చింది. కొత్త హెడ్ కోచ్‌గా నియమితులైన గంభీర్ అతడి కొత్త ఐడియాలు, స్ట్రాటజీలను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో నిరంతరం మారుతున్న భారత్ బ్యాటింగ్ ఆర్డర్ ప్రధాన ఆందోళనగా కనిపిస్తోంది. 2023 ప్రపంచ కప్ సమయంలో బ్యాటింగ్ ఆర్డర్ స్థిరంగా ఉంది. కేఎల్ రాహుల్ 4, 5వ స్థానాల్లో కీలక పాత్ర పోషించారు. గంభీర్ కొత్త ఆలోచనలో బ్యాటింగ్ ఆర్డర్‌లో తరచూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బ్యాటింగ్ ఆర్డర్ మారడం ఆటగాళ్ల ప్రదర్శనలను ప్రభావితం చేస్తోంది. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే ఆటగాళ్లు మెరుగ్గా రాణించేలా ఎక్కువ కాలం పాటు స్థిరమైన బ్యాటింగ్ ఆర్డర్‌ను కొనసాగించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ ఇదే విధానం అమలయ్యేది. అయితే గంభీర్ రాకతో తన ఐడియాలతో ఈ పద్ధతికి గుడ్ బై చెప్పారు. అలాగే స్పిన్ ఎదుర్కోవడంలో ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. శ్రీలంక స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో భారత్ బ్యాటర్లు ఇబ్బంది పడాల్సి వస్తోంది. లంక యంగ్ ఆల్ రౌండర్ దునిత్ వెల్లలాగే, లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్సే స్పిన్‌ని ఎదుర్కోలేక భారత్ ప్లేయర్లు వికెట్లు సమర్పించుకుంటున్నారు. దీనిని అధిగమించేందుకు స్పిన్ ఆడటంలో టెక్నికల్‌గా మానసికంగా ప్లేయర్స్‌ను సిద్ధంచేయడంపై బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ దృష్టి సారించాల్సి ఉంది. రిషబ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకురావడం మంచి ఫలితాని ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక బుమ్రా లేని లోటు స్పష్టంగా కన్పిస్తోంది. రోహిత్ శర్మ బ్యాటింగ్‌పై జట్టు ఎక్కువగా ఆధారపడటం గురించి చర్చ జరుగుతున్నప్పటికీ, అసలు సమస్య బౌలర్లు అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్‌ల అస్థిరత కారణం కన్పిస్తున్నాయి. ఇద్దరూ సత్తా చూపినా కానీ నిలకడగా రాణించలేకపోయారు. డెత్ ఓవర్లలో కీలక భాగస్వాములను విడగొట్టడం, పరుగులు కట్టడి చేయడంలో ఇబ్బందులు పడుతున్నారు.

# బంగ్లాదేశ్ ఘర్షణలతో..




# మహిళల టీ20 వరల్డ్ కప్‌పై నీలి నీడలు

**న్యూ ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సంక్షోభం త్వరలో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్‌పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశంపై జరిగిన ఘర్షణలు హింసాత్మకంగా మారడంతో బంగ్లాదేశ్‌లో పరిస్థితి చేజారింది. దీంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి లండన్ చేరుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది అక్టోబరు 3నుండి అదేనెల 20వ తేదీవరకూ బంగ్లాదేశ్ వేదికగా జరగనున్న మహిళల ఐసిసి టీ20 వర్డ్ కప్ టోర్నీ నిర్వహణపై ప్రభావం పడే అవకాశం స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఈ మెగా టోర్నీలో పాల్గొనే ఆటగాళ్ల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ టోర్నీవేదికపై పునరాలోచన చేస్తోంది. టోర్నమెంట్ ఆరంభానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉండడంతో బాంగ్లాదేశ్లలోని పరిస్థితులను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పర్యవేక్షిస్తోంది. ఇప్పటికే బాంగాదేశ్ క్రికెట్ బోర్డుతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అధికారులు అక్కడి పరిస్థితులపై ఆరాతీశారు. అయితే బాంగ్లాలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ మెగాటోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే ఆలోచనచేస్తున్నారు. ఇందుకు గాను ప్రత్యమ్నాయ వేదికలపై దృష్టిసారించినట్లు తెలియవచ్చింది. ఈ టోర్నీని భారత్‌లో కాని, లేక శ్రీలంక, అమెరికాలో నిర్వహించే దిశగా పరిశీలన చేస్తున్నారు.

**భారత్‌లో నిర్వహించే ఆలోచనలో ఐసిసి**

# హాకీ ఇండియా అప్పీల్ కొట్టివేత

**న్యూ ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ సెమీ ఫైనల్‌కు ముందు భారత్‌కు తగిలిన భారీ షాక్‌పై అప్పీల్‌కు వెళ్లిన హాకీ ఇండియాకు ఎదురు దెబ్బ తగిలింది. స్టార్ డిఫెండర్ అమిత్ రోహిదాస్‌పై నిషేధాన్ని సవాల్ చేస్తూ హాకీ ఇండియా చేసిన అప్పీల్‌ను అంతర్జాతీయ హాకీ సమాఖ్య కొట్టేసింది. ఈ నెల 4వ తేదీన బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో రోహిదాస్ ఇంటర్నేషనల్ హాకీ సమాఖ్య నియమ నిబంధనలను ఉల్లంఘించాడు. ఆ మ్యాచ్‌లో రోహిదాస్ తీరును గమనించాక హాకీ ఇండియా అప్పీల్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. అతడు సెమీ ఫైనల్స్‌లో ఆడే అవకాశం లేదని స్పష్టం చేసింది. కాగా విశ్వ క్రీడల్లో దుమ్ము రేపుతున్న భారత్ హాకీజట్టున వరుసగా రెండోసారి సెమీస్‌కుచేరి గోల్డ్ మెడల్‌పై కన్నేసింది. 44 ఏండ్లుగా ఊరిస్తున్న స్వర్ణపతకాన్ని ముద్దాడేందుకు హర్మన్‌ప్రీత్ సేన పట్టుదలతోఉంది. కానీ అనుభవజ్ఞుడైన డిఫెండర్ అమిత్ సెమీస్‌లో ఆడకపోవడం పెద్ద లోటుగా భారత్ హాకీ సమాఖ్య భావిస్తోంది.

# భారత వాణిజ్యంపై బంగ్లా సంక్షోభం

## ఎస్అండ్‌పి రేటింగ్ కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బంగ్లాదేశ్‌లో ఏర్పడినటువంటి సంక్షోభం భారత వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్న తరుణంలో ప్రముఖ గ్లోబల్ రేటింగ్స్ ఏజెన్సీ ఎస్అండ్‌పి తాజాగా స్పందించింది. దక్షిణాసియాలో భారత్‌కు బంగ్లాదేశ్ ప్రధాన ఎగుమతిదారు అయినప్పటికీ, కూడా ఈ సంక్షోభం కారణంగా భారతదేశ మొత్తం వాణిజ్యంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం లేదని ఎస్అండ్‌పి మంగళవారం తెలిపింది. ఇప్పుడు ఏర్పడిన అనిశ్చితి కారణంగా రెండు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు కొంత వరకు ప్రభావితం అవుతాయి. అంతేకానీ భారత్‌కు వచ్చిన ప్రమాదం ఏం లేదని ఏజెన్సీ పేర్కొంది. బంగ్లాదేశ్‌కు భారతదేశం నుంచి ఎగుమతులు 2022-23లో 12.21 బిలియన్ డాలర్ల నుంచి 2023-24లో 11 బిలియన్ డాలర్లకు తగ్గాయి. దిగుమతులు కూడా 2022-23లో రెండు బిలియన్ డాలర్ల నుంచి గత ఆర్థిక సంవత్సరంలో 1.84 బిలియన్ డాలర్లకు తగ్గాయి. భారత్ నుంచి ఆ దేశానికి ప్రధానంగా కూరగాయలు, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, చక్కెర, మిఠాయిలు, శుద్ధి చేసిన పెట్రోలియం నూనె, రసాయనాలు, పత్తి, ఇనుము, ఉక్కు, వాహనాలు ఎగుమతి అవుతాయి. అదే అక్కడి నుంచి భారత్‌కు చేపలు, ప్లాస్టిక్, తోలు, దుస్తులు మొదలైనవి దిగుమతి అవుతున్నాయి. ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్, సావరిన్ అండ్ ఇంటర్నేషనల్ పబ్లిక్ ఫైనాన్స్ రేటింగ్స్ డైరెక్టర్ ఆండ్రూ వుడ్ మాట్లాడుతూ, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో తీవ్ర రాజకీయ సంక్షోభం నేపథ్యంలో అక్కడ దేశీయ డిమాండ్ పరిస్థితులు బలహీనంగా ఉన్నాయి. అందుకే పరిస్థితులు సద్దుమణిగే వరకు ఇతర దేశాల నుంచి బంగ్లాదేశ్‌కు వచ్చే దిగుమతులకు తక్కువ మద్దతు ఉంటుందని అన్నారు. భారత్ మొత్తం ప్రపంచానికి వైవిధ్యభరితమైన



ఎగుమతిదారుగా ఉంది. ఇది బంగ్లాదేశ్ వంటి ఆర్థిక వ్యవస్థలతో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల కంటే ఎక్కువ వాణిజ్యాన్ని కలిగి ఉంది. కాబట్టి బంగ్లాదేశ్ సంక్షోభంతో వాణిజ్యపరంగా భారత్‌కు ఎలాంటి ఇబ్బందిలేదని ఆండ్రూ వుడ్ అన్నారు.

# విదేశీ విమాన సంస్థలకు పన్ను ఎగవేత నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న పలు విదేశీ విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) షోకాజ్ నోటీసులు జారీచేసింది. సుమారు రూ.10వేల కోట్ల పన్ను ఎగవేశారన్న ఆరోపణలపై పది విమానయాన సంస్థలకు నోటీసులు పంపించినట్లు తెలిసింది. ఇందులో బ్రిటిష్ ఎయిర్‌వేస్, లుఫ్తాన్సా, ఒమన్ ఎయిర్, ఎమిరేట్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ వంటి సంస్థలున్నాయి. 2017 నుంచి 2024 మార్చి మధ్య తమ భారతీయ శాఖల్లో పొందిన సేవలకు గానూ ట్యాక్సులు చెల్లించడంలో ఆయా కంపెనీలు విఫలమైన నేపథ్యంలో ఈ నోటీసులు పంపిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వివిధ దేశాల్లో ప్రధాన కేంద్రాలు ఏర్పాటు చేసుకుని విమాన సర్వీసులు నిర్వహించే సంస్థలు దేశీయంగా ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, సిబ్బంది వేతనాలు, అద్దెలు వంటివి చెల్లిస్తుంటాయి. చట్టపరంగా ఒక సంస్థ నుంచి మరో సంస్థకు చేసే చెల్లింపులు జీఎస్‌టికి లోబడి పేర్కొన్నాయి. అవి తమకు వర్తించవని విమానయాన సంస్థల వాదన. మరోవైపు దీనిపై ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ స్పందించింది. డిజిజిఐ షోకాజ్ నోటీసులు తమను తీవ్ర నిరాశకు గురిచేశాయని పేర్కొంది. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఈ విధానం లేదని తెలిపింది. అంతర్జాతీయంగా సేవలందిస్తున్న భారత విమానయాన సంస్థలు కూడా ఇలాంటి టాక్స్ డిమాండ్లు అందడం లేదని గుర్తుచేసింది. దీనిపై త్వరితగతిన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఐఎటిఎ ఓ ప్రకటనలో పేర్కొంది.



# చైనాకు అదానీ కంపెనీ సవాల్!

**చైనా, ఆగస్టు 6:** గడచిన దశాబ్దకాలంగా అదానీ గ్రూప్ దేశంలోని వివిధ కీలక రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో ఇండియాకు కీలకమైన రంగాలు, దేశాల్లో సైతం గౌతమ్ అదానీ తన వ్యూహాత్మక పెట్టుబడులను కొనసాగిస్తున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. గౌతమ్ అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ పోర్ట్స్ అడ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ తన వ్యాపారాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో అదానీ పోర్ట్స్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఆగ్నేయాసియాలో మరిన్ని ఓడవరేవులను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తోంది. అదానీ గ్రూప్ పోర్ట్స్ వ్యాపార విస్తరణ చర్య భారత్‌కు వ్యాపార కేంద్రంగా మార్చడంతో పాటు, చైనా ఆధిపత్యానికి సవాలు విసురుతుంది. పేలవమైన షిప్పింగ్ కనెక్టివిటీ కారణం గా భారతదేశ సముద్ర వాణిజ్యం సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సౌత్-మిడిల్ ఈస్ట్‌లలో అదానీ పోర్ట్స్ నిర్ణయించింది. అలాగే మార్కెట్ క్యాప్‌పరంగా




అదానీ పోర్ట్స్ ప్రపంచంలోనే అతిపెద్ద లాజిస్టిక్స్ ఆపరేటర్. కంటైనర్ ట్రాఫిక్ పరంగా ప్రపంచంలో చైనా తర్వాత రెండవ స్థానంలో కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో తూర్పు నుంచి పడమర వరకు మొత్తం సరఫరా గొలుసులో భారతదేశాన్ని కేంద్ర బిందువుగా మార్చడానికి తాము కృషి చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ స్పష్టం చేశారు.

# సత్లోఖర్ సినర్జీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లో సత్లోఖర్ సినర్జీస్ ఐపిఒ మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు 85.70 శాతం ప్రీమియం ధర రూ.260 వద్ద ఒక్కోటి బలమైన జాబితాను నమోదు చేసింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు గరిష్ట ధర బ్యాండ్ ధరను రూ.140 వద్ద ఉంచింది. కంపెనీ షేర్లు మంగళవారం ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడ్డాయి. ఇది ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చేసింది. వాస్తవానికి సత్లోఖర్ సినర్జీస్ కంపెనీ ఐపిఒ ఘనమైన లిస్టింగ్ తర్వాత ఒక్కసారిగా ఇన్వెస్టర్ల ద్వారా విక్రయించబడింది. ఒకోనక షేరు రూ.260 వద్ద లిస్ట్ అయిన తర్వాత ప్రాఫిట్ బుకింగ్ కోసం ఇన్వెస్టర్లు పరిగెత్తడంతో స్టాక్ 5 శాతం లోయర్ సర్క్యూట్‌కి చేరి రూ.2467 వద్దకి పడిపోయింది. కంపెనీ తన ఐపిఒను పెట్టుబడిదారుల సబ్‌స్క్రిప్షన్ కోసం జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.133 నుంచి రూ.140గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా ఉంచింది. దీంతో ఇన్వెస్టర్లు ఒక లాట్ కొనుగోలు చేసంది రూ.1,40,000 పందెం వేయాల్సి వచ్చింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.92.93 కోట్లు విజయవంతంగా సమీకరించింది.




# వాణిజ్యం

# గూగుల్‌పై యుఎస్ కోర్టు తీర్పు!

**వాషింగ్టన్, ఆగస్టు 6:** ఆన్‌లైన్ సెర్చ్ విషయంలో గుత్తాధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రముఖ టెక్ సంస్థ గూగుల్ చట్టవిరుద్ధంగా వ్యవహరించిందని అమెరికా ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు తీర్పునిచ్చారు. దీన్ని అక్కడి టెక్ నిపుణులు ఒక చరిత్రాత్మక తీర్పుగా అభివర్ణిస్తున్నారు. ఇప్పటి ఇంటర్నెట్ శకంలో గూగుల్ ఆధిపత్యానికి ఇది చెంపపెట్టులాంటిదని అక్కడి మీడియా సంస్థలు విశ్లేషించాయి. ఇకపై గూగుల్ వ్యాపార విధానంలో మార్పులు వచ్చే అవకాశం ఉందని తెలిపాయి. సెర్చ్ వ్యాపారంలో గూగుల్ తన గుత్తాధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు యత్నించిందని వచ్చిన ఆరోపణల్లో వాస్తవం ఉందని కొలంబియా డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తిఅమిత్ పి.మెహతా తేల్చారు. శాంసంగ్, ఆపిల్ సహాబడా కంపెనీలతో గూగుల్ ఒప్పందాలు చేసుకుందని, తద్వారా ఆయా డివైజ్ లలో గూగుల్ సెర్చ్ డిఫాల్ట్‌గా ఉండేలా వారికి చెల్లింపులు చేసిందని ఆరోపిస్తూ అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ సహా అక్కడి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టును ఆశ్రయించాయి. గూగుల్ విధానాలు చట్టవిరుద్ధమని వ్యాజ్యంలో పేర్కొన్నాయి. ఇంటర్నెట్ ఆధారిత టెక్ సంస్థలపై తాజా తీర్పు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపిల్, అమెజాన్, మెటా వంటి బడా టెక్ కంపెనీలపై ప్రభుత్వం వేసిన ఇతర దావాలపైనా దీని ప్రభావం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. 2020లో జస్టిస్ డిపార్ట్‌మెంట్ సహా ఆయా రాష్ట్రాలు గూగుల్‌పై దావా వేశాయి. వెబ్ సెర్చ్‌లలో 90శాతం వాటా గూగుల్ దేనని అందులోఆరోపించాయి. కంపెనీ మాత్రం ఇది వాస్తవం కాదని వాదించింది. ఆపిల్‌సఫారీ, మొబిల్లా ఫైర్‌ఫాక్స్‌తో సహా ఇతర బ్రౌజర్లలో డిఫాల్ట్ సెర్చింజన్‌గా ఉండేలా ఆయా సంస్థలతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. అందుకోసం యేటా బిలియన్లడాలర్లు ఖర్చు చేస్తోంది. 2021లో ఆపిల్‌కు 18 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు ఓ కథనంలో పేర్కొంది.




# ఆరంభ లాభాలు ఆవిరి..

**ముంబై, ఆగస్టు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిసాయి. సోమవారం భారీ అమ్మకాల తర్వాత మంగళవారం ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో కోలుకున్న మార్కెట్లు, ఆఖర్లో మళ్లీ నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి, భారతీఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై పడింది. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 900కిపాయింట్లకు పైగా లాభపడి, చివరికి నష్టాల్లో ముగియడం విశేషం. నిఫ్టీ 24వేల స్థాయిని కోల్పోయింది. ఉదయం సెన్సెక్స్ 78,981.97 పాయింట్ల లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,496.57-79,852.08 పాయింట్లమధ్య చలించిన సూచి, చివరికి 166.33 పాయింట్ల నష్టంతో 78,593.07పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 63 పాయింట్లు నష్టపోయి 23,992.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.80గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టపోయాయి. జెఎస్ డబ్ల్యూస్టీల్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ చమురు ధర 76.46 డాలర్లు, బంగారం ధర ఔన్సు 2,453.30 డాలర్ల వద్ద ట్రేడయింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.